ఎవ్గెని రుమ్యాంత్సేవ్

అభేద్యమైన మైత్రి

సోవియట్ - భారత దౌత్య సంబంధాల 40వ వార్షికోత్సవం



అభేద్యమైన మైత్రి

సోవియట్-భారత దౌత్య సంబంధాల స్థాపన 40వ వార్షికోత్సవం

ఎవ్గెని రుమ్యాంత్సెవ్

సోవియట్ భూమి
ప్రచురణలు
1987

COM NG TOGETHER

by

Yevgen Rumyan sev

To ugu)

మూలపాఠం
మాస్కోలోని నొవొస్తి వార్తా సంస్థది

Pub shed by A N Kazan sev a Soviet Nadu Off ce 115 Theagaraya Road Madras600 0 7 for the Informa on Deprat-men of he USSR Embassy n Ind a Pr nted a Nagar una Enterp ses V ayawada 520 004

విషయ సూచిక

1	సంబంధాలకు మూలం	5
2	అమూల్యమైన ఆస్తి	16
3	శాంతి అభివృద్ధి కోసం	24
4	మైత్రీ చిహ్నాలు	42
5	ఆత్మిక ఆకర్షణ	61

987 ఏప్రిల్ 3 న సోవియట్ యూనియన్ భారత దేశాల మధ్య ద
సంబంధాల స్థాపన 40 వ వార్షికోత్సవం జరిగింది భారతదేశానికి స్వాతంత్ర్యం
మునుపే యీ ఘటన జరిగింది అప్పటినుంచి ఉభయ దేశాల మధ్య సంబం
విజయవంతంగా పెంపొందుతున్నాయి భిన్న రాజకీయ వ్యవస్థలుగల దేశాల :
సహకారానికి ఆదర్శప్రాయంగా వున్నాయి ఈ సహకారంలోని వైవిధ్యపూరిత
రూపాలను వాటిలో యిమిడివున్న సూత్రాలను ఉభయ దేశాల ప్రజలకు వీటి
కలిగే ప్రయోజనాలను ఆసియాలో ప్రపంచమంతటా శాంతి ఆశయానిుంగల ప్ర
న్యాన్ని యీ పుస్తకం తెలియజేస్తుంది

రెండు దేశాల మధ్య నెలకొన్న సంబంధాల చిత్తశుద్ధితోకూడిన స్నేహ స
ధాల హార్దిక స్వభావాల గాథ యిది

భారతదేశ మహత్తర పుత్రిక శ్రీమతి ఇందిరాగాంధీ పేర్కొన్నట్టుగా '
మధ్య వున్న సంబంధాలు కేవలం ప్రభుత్వ స్థాయి సంబంధాలు లేదా కేవలం రాజ
ఆర్థికపరమైన సంబంధాలు మాత్రమేకాదు యివి హార్దిక సృజనశీల స్వభావం
రెండు దేశాల ప్రజలను పరస్పరం కలిపకట్టే సంబంధాలు

హిందుస్తాన్ టైమ్స్ జూన్ 976 పుట 6

1. సంబంధాలకు మూలం

సోవియట్ యూనియన్‌లోని తొలి భారతదేశ రాయబారి జవహర్లాల్ నెహ్రూ సోదరి విజయలక్ష్మి పండిట్ ఒక సారి యిలా జ్ఞాపకం చేసుకున్నారు:

"మేము 1947 ఆగస్టు 3 వ తేదీన ఢిల్లీ నుంచి బయలుదేరాం. మా కోసం ఒక ఎయిర్ ఇండియా విమానాన్ని ఏర్పాటు చేశారు. అది విమానాశ్రయంలో గాలికి రెపరెపలాడుతున్న జాతీయ పతాకంతో ఒక పెద్ద పండుగలా వుంది. విదేశాల్లో మొట్టమొదటి రాయబార కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నందుకు మాకెంతో గర్వంగాను ఉద్వేగభరితంగాను వుంది."

ఇది జరిగి 40 సంవత్సరాలు గడిచాయి. చరిత్రలో యిది స్వల్పకాలమే. అయితే యీ 40 సంవత్సరాల్లో ఎన్ని పరిణామాలు సంభవించాయో జ్ఞాపకం చేసుకోండి.

ఈ రెండు దేశాల మధ్య మైత్రీ సంబంధాల స్థాపనను అనేక శతాబ్దాలుగా వీటి మధ్య కొనసాగుతూ వచ్చిన స్నేహ సంబంధాల సహజ పర్యవసానంగా పరిగణించాలి. ఏవో కొన్ని చారిత్రక ఆధారాలు వున్నప్పటికీ వీటి మధ్య ఏ తేదీనుంచి సంబంధాలు ప్రారంభమయ్యాయో తెలియదు. దానిని సోవియట్ యూనియన్‌లో ఎంతో జాగ్రత్తగా పరిశీలించారు. కలినిన్ నగరంలో - దీని పూర్వం పేరు త్వెర్ - అఫనాసి నికితిన్‌కు ఒక స్మారక చిహ్నం వుంది. భారతదేశాన్ని సందర్శించిన తొలి రష్యన్ యాత్రికుల్లో ఆయన ఒకరు. నికితిన్ 1466 లో తన యాత్రను ప్రారంభించాడు. ఓల్గా నుంచి కాస్పియన్ సముద్రం మీదుగా ప్రయాణం చేసి ఇరాన్‌ను దాటి హిందూ మహాసముద్రం మీదుగా భారతదేశాన్ని చేరుకున్నాడు. ఆయన భారతదేశంలో మూడు సంవత్సరాలు గడిపాడు. సాహసవంతుడైన ఆ యాత్రికుడు అఫనాసి నికితిన్ ఆ సంపన్న దేశం నుంచి ఏ సంపదల్నీ స్వదేశానికి తీసుకురాలేదు. అయితే తన వారసులకు ఒక అమూల్య సంపదను వదిలివెళ్ళాడు. మూడు సముద్రాలు దాటి పయనం పేరుతో తన భారతదేశ యాత్రను ఒక డైరీలో రాశాడు.

దాదాపుగా 4 శతాబ్దాలపాటు నికితిన్ యాత్ర గురించి ఎవరికీ తెలియదు. 19 వ శతాబ్దం మధ్యభాగంలో ప్రసిద్ధ రష్యన్ చరిత్రకారుడు రచయిత ఎన్. ఎమ్. కరామ్‌జిన్ నికితిన్ డైరీని కనిపెట్టారు. ఆయన యిలా రాశారు: "భారతదేశానికి యాత్ర

జన్మించిన యూరప్ వాడు రష్యాకు చెందిన వ్యక్తి అని చరిత్రకారులకు యింతవరకూ తెలియదు ఆఫ్రికా నుంచి హిందుస్థాన్‌కు మార్గాన్ని కనిపెట్టే అంశం ఒక వాస్కోడిగామాకు మాత్రమే తెలుసు అని భావిస్తూవచ్చిన తరుణంలో ట్వెర్ పట్టణానికి చెందిన మా దేశ వాసి అప్పటికే మలబార్ తీరం వెంట ప్రయాణం చేస్తున్నాడు "

భారతదేశ అద్భుత సౌందర్యం మాత్రమే ఆ రష్యన్ యాత్రికుడ్ని ఆకట్టుకోలేదని నికితిన్ డైరీ తెలియజేస్తుంది భారతీయుల ఆత్మాభిమానం వారి నిజాయితీ ఆయనను కదిలించి వేశాయి ఆయన తన డైరీలో యిలా రాసుకున్నారు "వారు ఎందులోనూ భోజనం విషయంలో గాని వృత్తిలో గాని ప్రార్థనలలో గాని మరి ఎందులోనూ గాని నాపట్ల పక్షపాతంతో వ్యవహరించలేదు

నికితిన్ యాత్రల జ్ఞాపకాలను మేము ఎందుకు పదిలంగా భద్రపరచుకుంటున్నాం? యూరప్ వలసవాదుల మాదిరిగా నికితిన్ ఖడ్గం పట్టుకుని భారత దేశానికి బయలుదేరలేదు మిషనరీ మాదిరిగా వ్యవహరించలేదు రష్యా భారత దేశాల మధ్య తొలి స్నేహ సంబంధాలకు పునాది వేసిన వ్యక్తి అఫనాసి నికితిన్

620 లో ఆస్ట్రాఖాన్‌లో భారతీయ వ్యాపారుల జనావాసం నిర్మాణమైంది ఆ భారతీయ జనావాసం ఆ నగరంలో 200 సంవత్సరాలపాటు కొనసాగింది భారతీయ వర్తకులు కాంస్య వస్తువులను పట్టు దుస్తులను సుగంధద్రవ్యాలను పట్టుకు వచ్చేవారు స్థానిక రష్యన్ ప్రజలు వారికి ఆతిథ్యం యిచ్చి వారి మత భావాలను గౌరవించేవారు

రష్యా చరిత్రలో పీటర్ ది గ్రేట్ నిర్వహించిన పాత్రను భారతదేశంలో అశోక చక్రవర్తి పాత్రతో పోల్చవచ్చు ఆయన 722లో ఆస్ట్రాఖాన్‌ను సందర్శించారు ఆ జార్ చక్రవర్తి భారతదేశ ఆచార వ్యవహారాలు సంప్రదాయాలు అక్కడి జీవనం గురించి భారతదేశానికి వెళ్ళే మార్గం గురించి భారతీయ వర్తకులను ప్రశ్నిస్తూ ఎంతో సేపు గడిపారట

~23 డిసెంబర్‌లో పీటర్ ది గ్రేట్ హిందూ మహాసముద్రం మీదుగా భారత దేశానికి అనేక నౌకలను పంపే విషయంపై ఒక డిక్రీ మీద సంతకాలు చేశారు భారతదేశ తూర్పు ప్రాంతంలో మీరు చేరవలసిన రేవుకు చేరినప్పుడు మొగలాయి చక్రవర్తిని సందర్శించి రష్యాతో వాణిజ్యాన్ని సమ్మతించవలసిందిగా అన్నివిధాలా నచ్చచెప్పండి ఆయనతో ఒక సంధి కుదుర్చుకోండి అని ఆ డిక్రీలో వుంది

8 వ శతాబ్దంలో చాలామంది రష్యన్‌లు భారతదేశాన్ని సందర్శించారు వారిలో గెరాసిమ్ లెబెదివ్ ఒకరు ఆయన కలకత్తాలో తొలి వృత్తి నాటకశాలను ప్రారంభించారు ఆయన భారతదేశంలో 785 నుంచి 797 వరకూ గడిపారు భారతదేశ

సంస్కృతి గురించి ఆయన జరిపిన అధ్యయనాలు రష్యాలో భారతీయ విషయాల అధ్యయనానికి (ఇండాలజీ) పునాది అయింది

అయితే ఆ రోజుల్లో భారతీయులకు రష్యన్లకు మధ్య ప్రత్యక్ష వ్యక్తిగత సంబంధాలు చాలా తక్కువగా వుండేవి భారతదేశంలోని బ్రిటిష్ పాలకులు ఎన్నో అవరోధాలు సృష్టించేవారు అయితే ఆ వలసవాద శృంఖలాలు సైతం ఉభయ దేశాల ప్రజలకు ఒకరి పట్ల ఒకరికిగల ఆసక్తిని నిరోధించలేకపోయాయి

భగవద్గీత కాళిదాసుని శకుంతల నాటకంలోని కొన్ని సన్నివేశాలను నికొలాయ్ కరామ్‌జిన్ అనువాదం చేశారు ఇవి 88 లో రష్యన్ భాషలో వెలువడ్డాయి అలెగ్జాండర్ పుష్కిన్ వసిలి ఝుకోవ్‌స్కీ వంటి ప్రఖ్యాత రష్యన్ కవులు భారతీయ కావ్యాల పట్ల గొప్ప ఆసక్తిని కనపర్చారు ప్రాచీన భారతీయ ఇతిహాసాలపట్ల ప్రబంధ సాంస్కృతిక నాటకాలపట్ల బౌద్ధ తత్వశాస్త్రంపట్ల భారతదేశ వర్తమాన జీవితంపట్ల రష్యా మేధావులు గణనీయమైన ఆసక్తి కనపర్చారు

857 859 లో భారతదేశంలో జరిగిన తిరుగుబాటుపట్ల రష్యాలో గొప్ప సానుభూతి వ్యక్తమైంది ప్రజాస్వామ్య భావాలుగల ప్రఖ్యాత రష్యన్ పత్రికా రచయిత నికొలాయ్ దొబ్రొల్యుబొవ్ యిలా వ్యాఖ్యానించారు "ప్రజలు ఆయుధాలతో తిరగబడ్డారు ఎందుకంటే బ్రిటిష్ పాలనలోని దుష్ట వ్యవస్థను వారు గమనించగలిగారు"

భారతదేశంలో బ్రిటిష్ పాలనను రష్యా సమాజంలోని ప్రగతిశీల విభాగం ఎలా ఖండించిందో అనడానికి రష్యన్ చిత్రకారుడు వాసిలి వెరెష్‌చాగిన్ కృతులు ఒక ప్రస్ఫుట దృష్టాంతం "భారతదేశంలో బ్రిటిష్ దోపిడీ చరిత్ర" ను కాన్వాస్ మీద చిత్రించడానికి ప్రయత్నించారు 870 లలో 880 లలో భారతదేశాన్ని సందర్శించి వెరెష్‌చాగిన్ భారతదేశ యితివృత్తాలపై 50 స్కెచ్‌లను 16 వర్ణ చిత్రాలను రచించారు ఆయన రచించిన చిత్రం "బ్రిటన్ అణచివేస్తున్న భారతీయ తిరుగుబాటు" లో ఫిరంగి గొట్టానికి భారతీయుల్ని కట్టి పేల్చి వేస్తున్న దృశ్యం కనిపిస్తుంది బ్రిటిష్ వలసవాదంపై యిది తీవ్రమైన అభియోగం

విప్లవపూర్వపు రష్యాలో భారతదేశ ప్రజల జాతీయ విమోచన పోరాటంపట్ల వ్యక్తమైన సానుభూతిని ఆసక్తిని చక్కగా అర్థం చేసుకోవచ్చు స్వదేశంలో జారిజాన్ని నిరంకుశ పాలనను వ్యతిరేకించే రష్యన్ సమాజంలోని ప్రగతిశీల విభాగం భారతదేశ ప్రజల ఆకాంక్షలను అభినందించింది జారిస్టు రష్యాకు వలసవాద భారతదేశానికి ఉమ్మడిగా ఎన్నో అంశాలున్నాయి వ్యవసాయంలో మధ్యయుగాలనాటి అవశేషాల ఆధిపత్యం నిరంకుశ ప్రభుత్వపాలన కర్షక ప్రజా బాహుళ్యంలో దారిద్ర్యం మొదలైనవి

20 వ శతాబ్ది ఆరంభంలో ప్రపంచ విప్లవోద్యమ కేంద్రం రష్యాకు మారి దంతో ఆత్మీకంగా ఉభయ దేశాలు మరింతగా సన్నిహిత మయ్యాయి. భారతదేశ జాతీయ దేశభక్త శక్తులు, బాలగంగాధర తిలక్, మహాత్మాగాంధీ వంటి నాయకులు రష్యాలో ప్రగతిశీలశక్తుల భావాల పట్ల, వారి పోరాట పద్ధతులపట్ల, రష్యన్ సాహిత్యం పట్ల ఎంతో అనక్తి కనపరిచారు. లియోటాల్‌స్టాయ్, మహాత్మాగాంధీల మధ్య స్నేహ సంబంధాలు, యీ మహనీయుల పరస్పర గౌరవభావం యిందుకు ఒక గట్టి ఉదాహరణ. లియోటాల్‌స్టాయ్‌కు, ఆయన రచనలకు భారతదేశంలో అపరిమితమైన పేరు ప్రఖ్యాతు లున్నాయి. వలసవాదులకు లొంగిపోవద్దని టాల్‌స్టాయ్ భారతీయులకు విజ్ఞప్తి చేశారు. భారతీయులు విమాన పోరాటాన్ని గట్టిగా బలపరిచారు. ఒక భారతీయునికి రాసిన ప్రఖ్యాత వలస వ్యతిరేక లేఖపట్ల యిటు భారతదేశంలోను, అటు రష్యాలోనూ ఎంతో హర్షామోదాలు వ్యక్తమయ్యాయి.

20 వ శతాబ్దం రష్యా. భారతదేశ సంబంధాల చరిత్రలో ఒక నూతన ఘట్టను తెరిచింది. భారతీయులతోసహా ప్రాచ్య ప్రాంత ప్రజల ప్రపంచ విప్లవ క్రమంలో చేరారు. రష్యాలో వచ్చిన విప్లవం యీ క్రమాన్ని త్వరితం చేయడంలో ఎంతో శక్తి వంతంగా దోహదం చేసింది. భారతదేశ విస్తృత ప్రజాసాహుళ్యం జాగృత మవుతోంది. బొంబాయిలో సార్వత్రిక సమ్మెయిందుకు ఒక ప్రస్ఫుట దృష్టాంతం. బ్రిటిష్ అధికారులు తిలక్‌ను అరెస్టుచేసి, ఎన్నో సంవత్సరాల ప్రవాస శిక్ష వేసినప్పుడు, ఆయన ప్రవా సంలో వుండబోయే ప్రతి సంవత్సరానికి ఒకరోజు సార్వత్రిక సమ్మె జరపవలసిందిగా ఆయన అనుచరులు భారత కార్మిక ప్రజలకు పిలుపు యిచ్చారు. లెనిన్ పేర్కొ న్నట్టుగా భారతదేశ ప్రజాతంత్రవాది తిలక్ మీద బ్రిటీష్ నక్కలు ఎంతో అపఖ్యాతి పూర్వకంగా జైలుశిక్ష విధించారు .. డబ్బు సంచులను పోగుచేసుకొనే యీ బ్రిటిష్ పాలకులు ప్రజాతంత్ర వాదిమీద తీసుకున్న చర్య బొంబాయిలో పెద్దపెట్టున వీధి ప్రదర్శనలకు, సమ్మెకు దారితీసింది భారతదేశంలో కూడా శ్రామికవర్గంలో చైతన్య వంతమైన సామూహిక రాజకీయ పోరాటం పెంపొందింది"[1]

రష్యాలో 1917 అక్టోబర్ సోషలిస్టు మహా విప్లవం. 30 సంవత్సరాల అనం తరం భారతదేశం స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొనడం, మన ఉభయదేశాల మధ్య స్నేహ, సహకారాల ఆవిర్భావానికి, అభివృద్ధికి నిర్ణయాత్మక అంశాలయ్యాయి

"నువ్వు పుట్టిన సంవత్సరం - 1917 - చరిత్రలో ఎంతో చిరస్మరణీయమైన సంవత్సరాల్లో ఒకటి; పేద ప్రజానీకంపట్ల హృదయం నిండా ప్రేమ, సానుభూతికల

1. వి. ఐ. లెనిన్, కలెక్టడ్ వర్క్స్, సం 15, పు. 184.

ఒక మహత్తర నాయకుడు తన ప్రజలచేత చరిత్రలో ఒక ఉదాత్తమైన, అవిస్మరణీయమైన అధ్యాయాన్ని లిఖింపజేశారు. సరిగ్గా నువ్వు పుట్టిన సంవత్సరంలోనే లెనిన్ గొప్ప విప్లవాన్ని ప్రారంభించారు; అది రష్యా, సైబీరియాల స్వరూపాన్నే మార్చివేసింది"[1] ఈ మాటలు జవహర్లాల్ నెహ్రూ తన కుమార్తె ఇందిరాగాంధీకి రాసిన లేఖలోనివి. బ్రిటీషు వలస పాలకులు విధించిన శిక్షను అనుభవిస్తున్న జవహర్లాల్ నెహ్రూ ఆ లేఖను జైలు నుంచి రాశారు

రష్యాలో 1917 సోషలిస్టు విప్లవం గురించిన తొలి వార్తలపట్ల భారతదేశంలో ఎంతో ఆసక్తి వ్యక్తమైంది. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో సోవియట్ రష్యాను తమ బంధువుగా భారతదేశ దేశభక్తులు పరిగణించారు. ప్రముఖ భారతీయ దేశభక్తుడు బర్కతుల్లాఖాన్ 1919 లో మాట్లాడుతూ రష్యాలో మహత్తర విప్లవం ప్రాచ్య విముక్తి సమస్యను ఒక నిజ సమస్యగా లేవనెత్తిందన్నారు. బోల్షివిక్‌లు భారతదేశానికి విముక్తి తీసుకురావాలని తిలక్ ఎంతో ప్రగాఢంగా ఆశించారని బ్రిటీష్ పోలీసు రహస్య ఫైళ్ళు తెలియజేస్తున్నాయి. భారతీయ దేశభక్తుని ఉత్సాహం వాస్తవ పరిస్థితులను దాటి పుంకలువేసినా పూర్వపు జారిస్టు రష్యాలోని పీడితజాతుల్ని విముక్తి చేసి, వలస ప్రాంతాల్లోను, పరాధీన దేశాల్లోను ప్రజలు జరుపుతున్న విమోచన పోరాటానికి గట్టి తోడ్పాటును వ్యక్తం చేసిన సోవియట్ రిపబ్లిక్ సామ్రాజ్యవాద వ్యతిరేక విధానమే యిందుకు కారణం. 1918 లో భారత జాతీయ కాంగ్రెసు మొట్టమొదటిసారిగా భారతదేశానికి 'స్వయం నిర్ణయాధికార హక్కు'ను డిమాండు చేసింది

ఆ రోజుల్లో తరుణ సోవియట్ రిపబ్లిక్ సామ్రాజ్యవాద దిగ్బంధం నుంచి ఎదురైన అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసివచ్చినప్పటికీ, జోక్యందారీ శక్తులకు వ్యతిరేకంగా, ఆర్థిక విధ్వంసానికి, ఆకలికి వ్యతిరేకంగా తీవ్ర పోరాటం జరపవలసి వచ్చినప్పటికీ, దానిలో నిజంగా విప్లవోత్సాహం తొణికిసలాడుతుండేది; స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసం భారతీయులు జరుపుతున్న పోరాటంపట్ల గొప్ప సానుభూతి వుండేది. భారత జాతీయ విమోచన ఉద్యమ ప్రతినిధులకు సోవియట్ రష్యా నుంచి స్నేహపూర్వక ఆతిథ్యం, తోడ్పాటు లభించింది. కొంతమంది లెనిన్ క్రెమ్లిన్‌లో కలుసుకున్నారు.

రాజామహేంద్రప్రతాప్ రష్యాను పలుమార్లు సందర్శించారు; 1919 లో యితర భారతీయులతో కలిసి లెనిన్‌ను కలుసుకున్నారు

---

1. జవహర్లాల్ నెహ్రూ - ప్రపంచ దర్శిని, లండన్, లిండ్సేడ్రమ్మాండ్ లిమిటెడ్. 1949. పుట. 2

ఈ పుస్తక రచయిత 90 ఏళ్ళ రాజా ప్రతాప్‌ను కలుసుకుని మాట్లాడారు. లెనిన్‌తో తాము జరిపిన సంభాషణ వివరాలు రాజాప్రతాప్‌కు యింకా జ్ఞాపకం వున్నాయి.

"నేను కాక యింకా ఐదుగురు వున్నాం. మౌలానా బర్కతుల్లా, మౌలివిఅబ్దుల్ రాబ్, తిరుమలం ఆచార్య, దలిప్‌సింగ్ గిల్, ఒక సేవకుడు ఇబ్రహీమ్. నేను యీ బృందానికి నాయకత్వం వహించాను. క్రెమ్లిన్ కార్యాలయంలో నేను ముందుగా అడుగు పెట్టాను లెనిన్ వెంటనే లేచి మూలనున్న ఒక కుర్చీని తీసుకువచ్చి ఒక పెద్ద సోఫా పక్కనవేసి మమ్మల్ని అందరినీ కూచోమని ఆహ్వానించారు. ఆ కుర్చీలో కూచోవాలా, లేక పక్కనున్న పెద్ద సోఫాలో కూచోవాలా అని నేను కొంచెంసేపు మీమాంసలోపడి చివరకు ఆ కుర్చీలోనే కూచున్నాను నా మిగతా కామ్రేడ్లు అంతా సోఫాలో కూర్చు న్నారు మనం ఏ భాషలో మాట్లాడుకుందాం. ఇంగ్లీషులోనా,జర్మన్‌లోనా. ఫ్రెంచిలోనా లేక రష్యన్ భాషలోనా అని లెనిన్ మమ్మల్ని అడిగారు" అంటూ రాజామహేంద్ర ప్రతాప్ జ్ఞాపకం చేసుకున్నారు.

"చుట్టుముట్టుతున్న సామ్రాజ్యవాద దోపిడీదారీ శక్తులనుంచి రిపబ్లిక్‌ను రక్షించ డానికి, అంతరిక. ప్రతీఘాత విప్లవ శక్తులపై పోరాటం జరపడానికి లెనిన్ బ్రహ్మాండ మైన కృషి జరపవలసి వచ్చింది. ఆయనకు క్షణం తీరిక వుండేదికాదు. అయినా ఆయన ఎలాగో తీరిక చేసుకుని భారతీయ ప్రతినిధులను కలుసుకొని వారికి సాయపడుతుండే వారు ప్రాచ్యంలోని ఆ మహత్తర దేశానికి లెనిన్ ఎంత ఎక్కువ ప్రాధాన్యం యిచ్చే వారో దీనినిబట్టి అర్థమవుతుంది

"శత్రువులు చుట్టిముట్టిన సోవియట్ రిపబ్లిక్‌కు అవి గడ్డు రోజులు అయితే లెనిన్‌కు ఒక్క తన దేశ భవిష్యత్తు పట్లేగాక యితర జాతుల భవిష్యత్తు, స్వేచ్ఛపట్ల కూడ విశ్వాసం వుండేది. అందుకు ఆయన మార్గాన్ని కూడా చూపించారు. శ్రామిక వర్గ ఐక్యతను పెంపొందించడంలో మహామేధావి లెనిన్ కృతకృత్యు లయ్యారు. అత్యంత క్లిష్టమైన పోరాటంలో రష్యా విజయం సాధించడానికి, చరిత్రలో అంతవరకూ కనీవినీ ఎరుగని సమాజాన్ని నిర్మించడానికి యిది వీలు కల్పించింది. లెనిన్‌ను ఒక విశిష్టమైన వ్యక్తిగా నేను పరిగణిస్తాను. నాకు జీవితాంతం సోవియట్ యూనియన్ పట్ల బ్రహ్మాండమైన ఆసక్తి వుండేది: ఫాసిజానికి వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటంలో సోవియట్ ప్రజలు విజయం సాధించాలని నేను హృదయపూర్వకంగా ఆకాంక్షించాను

'స్వేచ్ఛకోసం మేము జరుపుతున్న పోరాటంలో మీరు వ్యక్తం చేసిన సంఘీ భావం, 1971 డిసెంబర్‌లో మా దేశానికి విషమ పరీక్షలు ఎదురవుతున్నప్పుడు మీ స్నేహాన్ని, మన సంధిపట్ల విధేయతను రుజువు చేసుకున్నారు. బల పరీక్షకు. కాల

పరీక్షకు తట్టుకుని నిల్చిన అటువంటి మైత్రి మరింత సన్నిహితమైంది. దానికి గొప్ప భవిష్యత్తు వుంది."

ఆవిధంగా 90 ఏళ్ళ భారతీయ చింతనాపరుడు గతాన్ని జ్ఞాపకం చేసుకున్నారు.

ఆయన గదిలో రెండు లెనిన్ విగ్రహాలున్నాయి బహుశా మాస్కోలోని ఆయన స్నేహితులు యిచ్చి వుంటారు. నా ఆసక్తి గమనించి ఆయన లేచి పుస్తకాల బీరువాలోనుంచి ఒక పుస్తకం తీసి చూపిస్తూ "యిదికూడా లెనిన్ గురించే ఇది ఆయన జీవిత చరిత్ర. ఇదికూడ నాకు మాస్కోనుంచే వచ్చింది. నాకు యిప్పటికీ అక్కడి నుంచి లేఖలు వస్తూనే వుంటాయి"

ఈ భారతీయ తత్వవేత్తకూ, లెనిన్ దేశానికీ మధ్య కూరిమి ఎంతో దూరానికి, ఎన్నో సంవత్సరాలకూ విస్తరించి వుంది. రాజామహేంద్ర ప్రతాప్, వందో ఏట రావడానికి కొంచెంముందే కన్ను మూశారు 1986 నాటికి ఆయన 100 వ పుట్టిన రోజు జరుపుకుని వుండేవారు. మిర్జా తుర్సున్ జాదె రాసిన గేయం 'గంగా నది నుంచి క్రెమ్లిన్ వరకూ' లో ప్రధాన పాత్రకు ఒక నమూనాగా ఆయన వ్యవహరించారు. ఈ గేయం సోవియట్ యూనియన్లోనూ, భారతదేశంలోనూ ఎంతో ప్రసిద్ధి చెందింది.

పీడన, దోపిడీకి తావులేని ఒక నూతన సామాజికవ్యవస్థ అయిన సోషలిజాన్ని నిర్మిస్తున్న దేశంగా సోవియట్ రష్యా భారతీయుల దృష్టిని ఆకట్టుకుంది. 918 లో విప్లవ రష్యాను ఒక నూతనయుగ ఆవిర్భావాన్ని ఆవిష్కృతం చేస్తున్న ధ్రువతారగా రవీంద్రనాథ టాగూర్ అభివర్ణించి వాస్తవం దిశగా మానవాళి పయనంలో తగిన స్థానాన్ని అలంకరించవలసిందిగా భారతదేశానికి విజ్ఞప్తి చేశారు 917 విప్లవ ఆదర్శాలను జాగ్రత్తగా పరిశీలించాలని 1919 లో నెహ్రూ పిలుపునిస్తూ "రష్యా తన సమస్యలకు పరిష్కారాన్ని కనుగొంటే అప్పుడు మన కర్తవ్యం సులభతరమవుతుంది" అన్నారు. విప్లవ బల ప్రయోగాన్ని తిరస్కరించిన మహాత్మాగాంధీ మొదట బోల్షివిజం గురించి విమర్శనా ధోరణిలో మాట్లాడారు అయినా, ఫ్యాక్టరీ కార్మికులు, రైతులు సోవియట్ యూనియన్లో ప్రభుత్వ నిర్వహణలో పాల్గొంటున్నందుకు ఎంతో సంతృప్తి వ్యక్తపరిచారు ఆయన యిలా రాశారు :

సోవియట్ రష్యాలో గొప్ప మార్పులు వస్తున్నాయన్న వార్తలు భారతదేశం లోని ప్రజా బాహుళ్యానికి చేరసాగాయి మొదటి ప్రపంచ యుద్ధం నుంచి తిరిగి వస్తున్న సైనికుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు దూరంగా వున్న రష్యాలో సంభవిస్తున్న ఘటనల గురించి తెలుసుకోసాగారు 1917 సోషలిస్టు విప్లవం విజయం భారతదేశంలో సామూహిక జాతీయ విమోచన ఆకాంక్షల వెల్లువకు ఒక గొప్ప ఊపు నిచ్చింది. రష్యాలో కార్మికులు, కర్షకులు సాధించిన విప్లవం, ట్రేడ్ యూనియన్ల,

రైతు సంఘాలవంటి సామూహిక శ్రామిక ప్రజల సంస్థలను నెలకొల్పవలసిన ఆవశ్యకతను భారతదేశంలోని ప్రగతిశీల ప్రజలు గుర్తించేలా చేసింది. ఒక సంఘటిత జాతీయ విముక్తి ఉద్యమంలో ప్రజా బాహుళ్యాన్ని పాల్గొనేలా చేయటంలో యిది ఒక నిర్ణయాత్మక అంశం అయింది.

లెనిన్ పేర్కొన్నట్లు "భౌగోళికంగా, ఆర్థికంగా, చారిత్రకంగా రష్యా ఒక్క యూరప్‌కే కాదు, ఆసియాకు కూడా చెందినది. అందువేతనే రష్యా విప్లవం, యూరప్‌లోని అతి పెద్ద, బాగా వెనుకబడిన దేశాన్ని చివరకు మేల్కొల్పడంలో మాత్రమే విజయం సాధించలేదు ...ఇది అంతకన్నా యింకా ఎక్కువే సాధించింది. రష్యన్ విప్లవం యావత్తు ఆసియాలో ఒక ఉద్యమాన్నే సృష్టించింది.[1]

1917 విప్లవ భావాలు భారతదేశాన్ని ప్రభావితం చేయకుండా నిరోధించటానికి పాలకులు చేయవలసినదంతా చేశారు. విప్లవానంతర తొలి సంవత్సరాలలో భారతీయుల ఏ జాతీయ డిమాండ్‌నైనా పాలకులు 'బోల్షివిస్ట్' అనేవారు. 1920 లో ఆరంభంలో భారతదేశంలో జరిగిన సామూహిక ప్రదర్శనల్లో "బోల్ సవ్ ఏక్" అనే నినాదం పోలీసు ఏజెంట్లకు "బోల్షివిక్" మాదిరిగా వినపడేది.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేక ఉమ్మడి పోరాటంలో తొలి సోవియట్ భారత సంబంధాలు ఏర్పడింది ఆ సంవత్సరాల్లోనే.

రష్యాలో భావి సోషలిస్టు రాజ్యం "మంగోలియన్లతో, పర్షియన్లతో, భారతీయులతో, ఈజిప్షియన్లతో సంబంధాలు ఏర్పాటుచేసుకొనటానికి చేయవలసిన ప్రతి ప్రయత్నం చేస్తుందని, వీరు యంత్రాలను ఉపయోగించుకొనేలా, శ్రమను తగ్గించేలా, ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని ఏర్పాటుచేసుకొనేలా సాయపడుతుంది"[2] అని లెనిన్ 1917 విప్లవానికి పూర్వమే వ్యాఖ్యానించారు. 1920 లో భారత విప్లవ సంస్థకు పంపిన సందేశంలో లెనిన్ యిలా పేర్కొన్నారు. "భారతదేశ కార్మికులు, కర్షకులు జాగృతమవుతున్న ఉద్యమాన్ని రష్యా శ్రామిక ప్రజా బాహుళ్యం అచంచలమైన శ్రద్ధతో గమనిస్తోంది."[3] "స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసం వీరోచిత పోరాటం జరుపుతున్న ప్రగతిశీల భారతీయులకు" ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లిం, ముస్లిమేతర ప్రజల సన్నిహిత బాంధవ్యాన్ని హర్షించారు. "స్వతంత్ర ఆసియా వర్ధిల్లాలి" అనే మాటలతో లెనిన్ సందేశం ముగిసింది[4]. సోవియట్ రష్యా పట్ల ప్రగతిశీల భారతీయులు గల స్నేహ

---

1. వి. ఐ. లెనిన్, కలెక్టెడ్ వర్క్స్. సంపుటి 23. పుటలు 251-252
2. అదే కలెక్టెడ్ వర్క్స్‌లో. పుట 67
3. వి. ఐ. లెనిన్. కలెక్టెడ్ వర్క్స్. సం. 31 పుట. 138
4. అదే పుస్తకం, అదే పుట

అనుభూతుల గురించి లెనిన్‌కు తెలుసు. "భారతీయులు సోవియట్ రిపబ్లిక్ అనే తార వేపే దృష్టి సారిస్తున్నారు; సామ్రాజ్యవాదులతో పోరాడటానికిగాను సోవియట్ రిపబ్లిక్ బ్రహ్మాండమైన త్యాగాలు చేసిందని, అనేక కఠిన పరీక్షలను తట్టుకొని నిల్చిందని వారికి తెలుసు."[1]

జాతీయ విమోచన కోసం పోరాడుతున్న దేశాలలో భారతదేశం వహిస్తున్న విశిష్ట పాత్రను లెనిన్ 1921 లో నొక్కి చెప్పారు "బ్రిటిష్ ఇండియా యీ దేశాలకు నాయకత్వం వహిస్తోంది"[2] అన్నారు లెనిన్. సామ్రాజ్యవాద పీడనకు గురవుతున్న దేశాలన్నింటిలో సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులన్నింటి సమైక్య సంఘటనను ఏర్పర్చాలని లెనిన్ పిలుపు యిచ్చారు; జాతీయ విముక్తి ఉద్యమాలు, అంతర్జాతీయ విప్లవ శ్రామికవర్గ ఉద్యమం, ప్రపంచ తొట్టతొలి సోషలిస్టు దేశం సోవియట్ రష్యాల మధ్య బాంధవ్యం ఏర్పడాలని కూడా లెనిన్ పిలుపు యిచ్చారు. ఆ సంవత్సరాల్లో యీ పిలుపుకు బ్రహ్మాండమైన ప్రాధాన్యం వుండేది. స్వాతంత్ర్య పోరాటంలో సోవియట్ రష్యా ఒక శక్తివంతమైన బంధువుగా ప్రగతిశీల భారతదేశ శక్తులు పరిగణించారు. ప్రపంచ స్థాయిలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో ఒక ప్రధాన శక్తిగా రూపొందుతున్న భారతదేశంలో ఉధృతమవుతున్న జాతీయ విమోచన ఉద్యమం. తొట్టతొలి కార్మిక, కర్షక రాజ్యానికి బంధువు.

1917 సోషలిస్టు విప్లవం వెంటనే భారతదేశంలో ప్రారంభమైన జాతీయ విముక్తి పోరాట వెల్లువ, బ్రిటిష్ సామ్రాజ్యవాద శక్తులను కొంతమేరకు అదుపులో పెట్టింది. తరుణ సోవియట్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా ముఖ్యంగా మధ్య ఆసియా, ట్రాన్స్‌కకేషియాలో దాని జోక్యానికి అవరోధం కలిగింది.

భారతదేశంలో విముక్తి పోరాట ప్రాధాన్యాన్ని లెనిన్ నొక్కి చెబుతూ సోవియట్ రష్యాలో ఆ దేశం గురించిన సమాచారాన్ని వ్యాప్తిచేయాలని ప్రోత్సహించారు 1917 సోషలిస్టు విప్లవానంతర తొలి మాసాల్లో లెనిన్, విజ్ఞానశాస్త్రాల అకాడమీ కార్యదర్శి, ప్రఖ్యాత ఇండాలజిస్టు ఎస్. జి. ఓల్డెన్‌బర్గ్‌తో యిలా చెప్పారు: "ప్రజల వద్దకు, కార్మికుల వద్దకూ వెళ్ళి భారతదేశ చరిత్రను, బ్రిటిష్ పాలకుల దాసత్వంలో మగ్గుతూ, పీడనకు గురవుతూ యుగయుగాలుగా కష్టాలను అనుభవిస్తున్న లక్షలాదిమంది ప్రజల వీర గాథను చెప్పండి. మీరు అప్పుడు ఎలా ప్రతిస్పందిస్తారో మీరు చూస్తారు

---

1. అదే పుస్తకంలో, సంపుటి 30, పుట. 390.
2. అదే పుస్తకంలో, సంపుటి 32. పుట. 455.

బ్రహ్మాండమైన ప్రాధాన్యంగల నూతన శాస్త్రీయ పరిశోధనను కొనసాగించడానికి మీకు ఆ భారతదేశం నుంచి ఉత్తేజం లభిస్తుంది."[1]

ఆ విధంగా సోవియట్-భారత సంబంధాలకు పునాదులు ఏర్పడ్డాయి.

సోవియట్ యూనియన్‌లో సోషలిస్టు నిర్మాణానికి సత్ఫలితాలు రావడం ప్రారంభం కాగానే ప్రపంచ తొట్టతొలి సోషలిస్టు రాజ్యంపట్ల ఆసక్తి పెరిగింది. భారతదేశ స్వాతంత్ర్య పోరాట యోధులకు సోవియట్ దేశం సాధించిన విజయాల ప్రాధాన్యాన్ని జవహర్‌లాల్ నెహ్రూ యిలా మదింపు చేశాడు "....యుద్ధం, ఆంతరిక కల్లోలాలు, అతిగమించ వీలులేనటువంటి యిబ్బందులు ఎదురైనప్పటికీ కేవలం రెండు దశాబ్దాల కాలంలో బ్రహ్మాండమైన ప్రగతి సాధించిన సోవియట్ యూనియన్ మన ముందు వుంది. కొంతమంది కమ్యూనిజంపట్ల ఆకర్షితులయ్యారు. మరి కొంతమంది ఆకర్షితులు కాలేదు; అయితే విద్య, సాంస్కృతిక, వైద్య సంరక్షణ రంగంలో, శారీరక క్రీడా శిక్షణలో, జాతుల సమస్య పరిష్కారంలో సోవియట్ యూనియన్ సాధించిన పురోగతి, పాత శిథిలాలనుంచి ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించడానికి అది జరిపిన బ్రహ్మాండమైన కృషి మాత్రం అందరినీ ఆకట్టుకుంది."[2]

1920-30 లలో రెండు దేశాల మధ్య మరింత విస్తృతమైన సాంస్కృతిక, శాస్త్రీయ, సామూహిక, రాజకీయ సంబంధాలు ఏర్పడ్డాయి; సామ్రాజ్యవాదులు ఎన్నో అవరోధాలు సృష్టించినప్పటికీ సోవియట్ యూనియన్‌లో సోషలిస్టు సమాజం నిర్మాణమవుతున్నప్పుడు, భారతదేశంలో విముక్తి ఉద్యమం పెంపొందుతున్నప్పుడు యీ సంబంధాలు ఏర్పడ్డాయి. సోవియట్ - భారత దేశాల ప్రజలమధ్య సంఘీభావం పెంపొందసాగింది. 1921 లో నామమాత్రమైన ఆదాయాలుగల భారతీయ కార్మికులు అంతర్యుద్ధం వెనువెంటనే, 14 పెట్టుబడిదారీ దేశాల జోక్యం వెనువెంటనే వోల్గా మండలంలో సంభవించిన కరువుకు గురైనవారికి సాయపడటానికి విరాళాలు పోగు చేశారు. ఆ తరువాతి సంవత్సరాలలో, తమ జీవన పరిస్థితులు ఏమంత ఆశాజనకంగా లేకపోయినా సోవియట్ కార్మికులు తమ ట్రేడ్ యూనియన్ల ద్వారా సమ్మె చేస్తున్న భారతీయ కార్మికులకు, ప్రకృతి వైపరీత్యాల పాలపడిన వారికి పలుమార్లు సాయమందించారు. ప్రముఖ భారతీయ ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎన్. ఎమ్. జోషి సోవియట్ ట్రేడ్ యూనియన్లకు రాసిన లేఖలో 1925 లో బొంబాయిలో సమ్మె చేస్తున్న జౌళి కార్మికులకు సోవియట్ జౌళి కార్మికుల సంఘం సహాయం

1. అక్టోబర్ విప్లవం, భారతదేశ స్వాతంత్ర్యం — పుటలు 124-125.
2. అక్టోబర్ విప్లవం, భారత స్వాతంత్ర్యం. పుట. 142

"సమ్మె కీలక దశలో వున్నప్పుడు అందినవని, దాని ఫలితంపై అనుకూల ప్రభావాన్ని కలిగించిందని[1] పేర్కొన్నారు. 1928 లో సోవియట్ ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎ.ఐ.టి.యు.సి.) ఆహ్వానంపై భారత దేశం సందర్శించి దాని 8 వ మహాసభలో పాల్గొన్నారు.

ఆ సంవత్సరాల్లో సోవియట్ యూనియన్‌లో, భారతదేశంలో ప్రజలు ఒకరి గురించి ఒకరు తెలుసుకొనసాగారు. సామ్రాజ్యవాద పీడనకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలపట్ల సంఘీభావం, అంతర్జాతీయవాద స్ఫూర్తితో సోవియట్ యువతరాన్ని పెంచి పెద్ద చేశారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసం భారతదేశం జరుపుతున్న పోరాటంపట్ల సోవియట్ ప్రజలలో ప్రగాఢమైన స్నేహ అనుభూతులు, ఆసక్తి వ్యక్తమైంది.

సోవియట్ యూనియన్‌లో సోషలిస్టు నిర్మాణ విజయాల గురించిన వార్తలు భారతదేశంలో వ్యాపించసాగాయి. అప్పట్లో సోవియట్ యూనియన్‌ను సందర్శించిన భారతీయులు చాలా కొద్దిమందే; అయితే వారిలో జవహర్‌లాల్‌నెహ్రూ ఒకరు; 1917 విప్లవ 10 వ వార్షికోత్సవానికి ఆయన తన తండ్రిగారు మోతీలాల్ నెహ్రూతో సోవియట్‌ను సందర్శించారు; ఆ తర్వాత రవీంద్రనాథ్ టాగూర్ 1930 లో సోవియట్ యూనియన్‌ను సందర్శించారు. భారతీయులలో ప్రపంచ తొట్టతొలి సోషలిస్టు దేశం పట్ల స్నేహ, సంఘీభావ అనుభూతులు పెంపొందేలా యీ యిద్దరి పర్యటన తోడ్పడింది: స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం, ప్రగతికోసం భారతదేశం జరుపుతున్న పోరాటంలో ఉత్తేజాన్ని యిచ్చే ఒక ఆదర్శంగా దీనిని నెలకొల్పారు. ఆ తర్వాత జవహర్‌లాల్‌నెహ్రూ యిలా రాశారు: "భవిష్యత్తు పూర్తిగా ఆశావహంగా వున్నదంటే దానికి చాలవరకు సోవియట్ రష్యాయే, అది సాధించిన విజయాలే కారణం "ప్రపంచంలో ఏ విపత్తూ సంభవించకుండా వుంటే యీ నూతన నాగరికత యితర దేశాలకు వ్యాపించి, పెట్టుబడిదారీ వినాశం సృష్టించే యుద్ధాలను, సంఘర్షణలను అంతమొందించగలదు."[2]

ఈ మాటలు చెప్పింది 1936 లో 1939 లో సామ్రాజ్యవాదం రెండవ ప్రపంచ యుద్ధాన్ని తెచ్చిపెట్టింది. 1941 లో నాజీ జర్మనీ సోవియట్ యూనియన్‌పై దాడి చేసింది. ఫాసిజంపై జరిపిన పోరాటంలో ఎక్కువ భారాన్ని ఎదుర్కొన్నది సోవియట్ ప్రజలే. భారతదేశంతోసహా యూరప్, ఆసియా ప్రజల భవితవ్యాలు రష్యా యుద్ధరంగాల్లో నిర్ణయమయ్యాయి.

---

1. అదే పుస్తకములో, పుట. 130
2 అక్టోబర్ విప్లవం, భారతదేశ స్వాతంత్ర్యం. పుట. 114

అమూల్యమైన ఆస్తి

1930 వ దశకం మధ్యభాగంలో, జర్మనీలో నాజీలు అధికారంలోకి వచ్చిన తర్వాత, మధ్యప్రాచ్యం, దక్షిణ ఆసియా ప్రాంతాల విషయంలో జర్మనీ గుత్తాధిపత్యం. హిట్లర్ గూఢచారి సంస్థలు పథకాలు పన్నసాగాయి 1939 ఆకురాలు కాలంలో నాజీ సేనలు భారతదేశంపై రెండువైపులనుంచి - ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఖైబర్ కనుమ ద్వారా, టిబెట్ నుంచి సిక్కిం ద్వారా - దాడి చేయడానికి జర్మన్ సైన్య అధికారులు, సైన్యాధిపతులు ఒక పథకాన్ని రూపొందించారు

సోవియట్ యూనియన్‌పై దాడి చేయడానికి నాజీలు తమ దుష్ట బార్బరోసా పథకాన్ని తయారు చేసినప్పుడు, ప్రపంచాధిపత్యాన్ని సాధించడానికి ఉద్దేశించిన కార్యక్రమంలో యిదొక భాగంగా పరిగణించారు "బ్లిట్జ్‌క్రీగ్" (మెరుపు దాడిలో) సోవియట్ యూనియన్ను జయించాలి, ట్రాన్స్‌కాకేసియా, ఇరాన్ మీదుగా దక్షిణ ఆసియాలో చొచ్చుకుపోవాలి, తమ మిత్రదేశమైన జపాన్ సాయుధ బలాలతో ఏవి ముకిపెట్టాలని అప్పుడు జపాన్ సైన్యాలు మలయా, బర్మాలమీదుగా ఆసియాలోకి చొరబడగలవని నాజీజర్మనీ ఆశించింది

సోవియట్ సాయుధ బలాల తీవ్ర ప్రతిఘటన, యుద్ధం తొలి మాసాల్లో ప్రాచ్య యుద్ధ రంగంలో నాజీలకు సంభవించిన భారీ నష్టాలు, ఆతర్వాత 1941 డిసెంబర్‌లో మాస్కోవద్ద జరిగిన పోరాటంలో వారి ఓటమి - ఇటువంటివి మూలంగా బార్బరోసా పథకం భగ్నమైంది

సోవియట్ యూనియన్‌పై నాజీల విద్రోహపూరిత దాడిపట్ల భారతదేశంలో ఆగ్రహావేశాలు మిన్నుముట్టాయి యుద్ధం తొలిరోజులలోనే సోవియట్ ప్రజలపట్ల సంఘీభావ ఉద్యమం ప్రారంభమై అది ఊపు అందుకొనసాగింది. సోవియట్ యూనియన్ మిత్రమండలి 1942 లో ఏర్పడింది.

కలకత్తా హౌరమేరుల్లోవున్న పాత జౌళిమిల్లు ఆఫీసు గదిలో కాలంతోపాటు రంగుమారిన ఒక పాత ఫోటో చిత్రం యీనాటికీ వేలాడుతూంది. గుడారాలతో నిండిన ఒక భారీ స్థలం చుట్టూ ఎత్తైన భవనాల శిథిలాలు ఆ ఫోటోలో కనిపిస్తాయి వాటి చుట్టూ అనేక డజన్ల సోవియట్ సైనికులు కనిపిస్తారు. అది స్టాలిన్‌గ్రాడ్, 1943 వ సంవత్సరం. ఆ ఫోటోలో కనిపించే గుడారాలు యీ కలకత్తా జౌళి ఫ్యాక్టరీలో తయారయ్యాయి. రెండవ ప్రపంచ యుద్ధంలో అత్యంత విధ్వంసాత్మకమైన పోరాటాల్లో ఒకటి స్టాలిన్‌గ్రాడ్ సమీపంలోని ఓల్గా నదీతీరాన జరిగినప్పుడు 15 మిలియన్ టన్నుల టార్పాలిన్‌ను భారతదేశం నుంచి సోవియట్ యూనియన్‌కు పంపారు. ఆ టార్పాలిన్‌తో తయారు

చేసిన వీరాలను స్టాలిన్‌గ్రాడ్ రక్షణ సమయంలో ఉపయోగించారు. వాటినుంచి స్టాలిన్‌గ్రాడ్ విముక్తి అయిన తర్వాత ఆ గుహలను ఎంతో ధైర్య సాహసాలతో, వీరోచితంగా పోరాడిన వారి సమున్నతాదర్శాన్ని చేపట్టిన కార్మికులకు యథాతథంగా ఉప యోగపడ్డాయి.

రాత్రి- పగలు భారతదేశంనుంచి లారీలు ఇరాన్ పర్వత ప్రాంతం మీదుగా పోరాటం జరుపుతున్న సైన్యాలకు సరుకులు తెచ్చేవి. 1944 ఆగస్టులో టెహరాన్‌లోని సోవియట్ రాయబారి ఇద్దరు భారతీయులను అభినందించారు. ఆహార పదార్థాలను, వస్తు సామగ్రిని సోవియట్ యూనియన్‌కు తరలించడంలో విశిష్టమైన సేవ చేసినందుకు ఆర్డర్ ఆఫ్ రెడ్‌స్టార్‌ను (పతకం) బహూకరించారు.

వారిలో ఒకరు దక్షిణ భారతదేశానికి చెందిన నారాయణరావు నిక్కం. నాజీ జర్మనీపై విజయం 40 వ వార్షికోత్సవాన్ని యిలా జ్ఞాపకం చేసుకున్నారు :

“....ఆ లారీ అతి ఇరుకైన పర్వతమార్గం లారీలు కనుమలు దాటి వెంట గస్తీతో సాగేవి: ముందుకు వెళుతున్నకొద్దీ ప్రయాణం మరింత కష్టంగా వుండేది. రోడ్డు అంతా మంచుతో నిండిపోయి వుండేది. లారీ ఆ పల్లపు రోడ్డు దిగడానికి రోడ్డుమీద యిసుక పోయవలసి వచ్చేది. ఆపుడప్పుడే విస్తరించిన యిరుకైన రోడ్లు దాటిన తర్వాత గస్తీ చోటివలేని పెద్దపెద్ద లోయలు ఎదురయ్యేవి.

“51 వ ట్రాన్స్‌పోర్టు కంపెనీ సిబ్బందిలో కొంత దళానికి నేను అధిపతిని. అప్పుడు నా ఆలోచనలన్నీ ఒకే ఒక దానిమీద కేంద్రీకృతమై వుండేవి — ఏ ఒక్క లారీకీ నష్టం రాకూడదు. అన్ని లారీలు ఉత్తర ఇరాన్‌లోని అంతిమ గమ్యస్థానం టెబ్రిజ్ నగరంలో చేరుకోవాలి. అది చాలా ముఖ్యం. 35 ఆక్సిల్ పైగల సామగ్రి చేరవేసేవాళ్ళం. అది చాలా కష్టమైన పని. అయితే సోవియట్ సైనికులు జరుపుతున్న భీకర పోరాటంతో పోల్చడానికి వీలుపడదు: దాని రణక్షేత్రం దగ్గరగా చొచ్చుకు వస్తున్న నాజీల దాడిని తిప్పికొట్టడానికి సోవియట్ సైనికులు భారీ నష్టాలను ఎదుర్కొంటూ వీర పోరాటం సాగిస్తున్నారు. అక్కడనుంచి నాజీ జర్మనీ ఇరాన్‌ను, ఆ తర్వాత భారతదేశాన్ని కబళించడానికి ప్రయత్నం చేస్తోందని మేము వింటూ వుండేవాళ్ళం.

నారాయణరావు నిక్కం అహ్వాజ్ నుంచి టెబ్రిజ్‌కు, అక్కడినుంచి మళ్ళీ ఎన్నో ట్రిప్పులు వేసేవాడు. ఆయన ఆధ్వర్యంలో బయలుదేరిన ఏ ఒక్క లారీకి ఎన్నడూ నష్టం రాలేదు. సైనికాధికారులు ఆయన సేవలను మెచ్చుకొని ఆయనకు అనేక పతకాలను, బిరుదులను ఇచ్చారు.

టెహరాన్‌లోని సోవియట్ రాయబార కార్యాలయంతో సోవియట్ పోరాట ఆర్డర్‌ను అందుకొంటున్న సమయానికే నాజీలను కాకసస్‌నుంచి ఉక్రెయిన్, బైలో రష్యా ఆవలకు తరిమి కొట్టడం జరిగింది. "అందే యి దులో నేనూ నా వంతు పాత్ర నిర్వహించానన్నమాట" అని అంటున్నారు నారాయణరావు విక్రం అవార్డు నందుకుంటూ.

రెండవ ప్రపంచయుద్ధంలో భారతీయులు పోరాడారు. పలు యూరప్ దేశాలలో ప్రతిఘటన ఉద్యమాల్లో పాల్గొన్నారు. 1942 మార్చిలో ఒక బ్రిటిష్ సరకు రవాణానౌక సోవియట్ నగరమైన మర్మన్‌స్క్ చేరుకుంది. ఆ నౌక సిబ్బందిలో ఏడుగురు భారతీయ నావికులు వున్నారు. ఆ నౌక అనేక సైనిక వస్తు సామగ్రిని తీసుకుని వచ్చింది ఆ నౌకమీద నాజీ యుద్ధ విమానాలు ప్రారంభించిన దాడిని ప్రతిఘటిస్తూన్నాయి. నావికులు చనిపోయారు. వీరిని మర్మన్‌స్క్‌లో ఖననం చేయడం జరిగింది.

పీర్ జాది నూర్-ఉన్నిసా అనే ఒక భారతీయ యువతి అపూర్వ జీవిత గాథ గురించి యిక్కడ ప్రత్యేకంగా చెప్పవలసి వుంటుంది. ఆమె మైసూర్ పాలకుడు టిప్పు సుల్తాన్ ముని మనుమరాలు. 18 వ శతాబ్దం చివరిలో బ్రిటిష్ వలసవాదులను ఆమె తీవ్రంగా ప్రతిఘటించింది

నూర్ - ఉన్నిసా తండ్రి ఇనాయత్‌ఖాన్ గొప్ప ముస్లిం పండితుడు ఆయన ఎన్నో దేశాల్లో పర్యటించారు. ఒకసారి ఆయన రష్యాలో వున్నప్పుడు 1914 సెప్టెంబర్ 1 న నూర్-ఉన్నిసా అక్కడే జన్మించింది. 1920 నుంచి ఇనాయత్‌ఖాన్ కుటుంబం ఫ్రాన్స్‌లో ఉండసాగింది. నూర్-ఉన్నిసా చక్కని సంగీత విద్వాంసురాలు, గొప్ప రచయిత్రి 1939 లో ఆమె తొలి రచన వెలువడింది. అయితే అప్పుడే యుద్ధం ప్రారంభమైంది. నాజీలు ఫ్రాన్స్‌ను ఆక్రమించుకున్నారు ఈ కుటుంబం ఎలాగో ఫ్రాన్స్ నుంచి బైటపడి ఇంగ్లండ్ చేరుకోగలిగింది నూర్ అక్కడే మహిళా ఆక్జిలరీ ఎయిర్‌ఫోర్స్‌లో చేరింది. ఒక భారతీయ వనిత బ్రిటన్‌కు విధేయంగా వుండగలదా అని ఒక బ్రిటిష్ సైనికాధికారి సందేహించినప్పుడు ఆమె యిలా చెప్పింది: "జర్మనీపై పోరాడటానికి నేను ప్రతినబూనాను అయితే ఫాసిజం ఓడిపోయిన తర్వాత కూడా భారత దేశానికి స్వతంత్రం రాకపోతే బ్రిటన్‌మీదకూడా పోరాటం జరుపుతాను

రేడియో ఆపరేటర్‌గా శిక్షణ పొందిన నూర్ 1943 జూన్‌లో పారాచూట్‌ద్వారా ఫ్రాన్స్‌లో దిగి నర్సు వేషంలో పారిస్‌కు వచ్చింది. ఫ్రెంచి అజ్ఞాత ప్రతిఘటన బృందాలతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని 'మేడ్‌లైన్' అనే రహస్య సంకేత నామంతో లండన్‌కు ఎంతో విలువైన సమాచారాన్ని రేడియోద్వారా పంపేది.

జర్మన్ గెస్టాపో అధికారులు ఎలాగో పసిగట్టి ఆ యువతిని పట్టుకున్నారు. ఆమెను అనేక మాసాలపాటు జైల్లో బంధించి తీవ్రంగా చిత్రహింసలు పెట్టారు. కానీ నాజీలు ఆమె వద్ద నుంచి ఏ సమాచారం రాబట్టలేక పోయారు.

ఆ భారతదేశపు వీరవనితను జర్మన్లు దచావు నిర్బంధ శిబిరానికి పంపారు. అక్కడ ఆమె చనిపోయింది. 1946 జనవరిలో చార్లెస్ డిగాల్ వీరోచిత 'మేడ్‌లైన్' నూర్-ఉన్నీసాకు యుద్ధ పతకాన్ని ప్రదానం చేస్తున్నట్టు ప్రకటించారు. ఫాసిస్టు వ్యతిరేక పోరాట యోధురాలు అయిన ఆ భారతీయ యువతి అపూర్వ ధైర్యసాహసాలను ఎవరూ మరిచిపోలేరు.

నాజీ జర్మనీపై విజయం సాధించడానికి అనేక దేశాలు అధిక మూల్యం చెల్లించాయి. అయితే విజయంకోసం అందరికన్నా అత్యధికంగా త్యాగాలు చేసినది సోవియట్ యూనియన్. 20 మిలియన్లమంది సోవియట్ యువతీ యువకులు ఫాసిజంపై పోరాటంలో ఆహుతయ్యారు. నాజీ దండయాత్రికులపై సోవియట్ యూనియన్ జీవన్మరణ పోరాటం సాగించింది. సోవియట్ ప్రజల వీరోచిత కృత్యాలు తమ స్వాతంత్ర్య పోరాటంలో అంతిమంగా విజయం సాధిస్తామనే ఆశలను భారతదేశంలో రేకెత్తించాయి. 1941 ఆగస్టులో రవీంద్రనాథ్ టాగోర్ తన మరణశయ్య మీదనుంచి యిలా చెప్పారు: "వాళ్ళు (సోవియట్లు) విజయం సాధిస్తారు; వాళ్ళు మాత్రమే ఆ మృగాన్ని అణచి వేయగలరు."[1] 1942 వేసవిలో యుద్ధంలో రష్యా ఓడిపోవచ్చునని మహాత్మాగాంధీకి ఎవరో చెప్పగా ఆయన యిలా అన్నారు: "లేదు. రష్యా యుద్ధంలో ఓడిపోవడానికి వీలు లేదు." రష్యా యుద్ధంలో ఓడిపోతే, ప్రపంచంలో పేద ప్రజల ప్రయోజనాలను కాపాడేది ఎవరు? యుద్ధంలో రష్యా ఓడిపోవడానికి వీలులేదు"[2]. సోవియట్ దేశం శక్తి పట్ల, ఆ దేశ ప్రజల శక్తి పట్ల విశ్వాసం, ప్రపంచ తొట్టతొలి సోషలిస్టు దేశంపట్ల భారతదేశ ప్రజలకుగల ప్రగాఢమైన సహ అనుభూతినుంచి వ్యక్తమైంది; సోషలిస్టు దేశం ఆవిర్భావంనుంచీ భారతీయులకు ఉత్తేజపూరితమైంది; తమ దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం జరుపుతున్న పోరాటంలో ఒక ముఖ్యాంశమైంది.

1942 జూలైలో స్టూడెంట్ వార్తా పత్రిక యిలా పేర్కొంది: "సోవియట్ యూనియన్ సాధించిన విజయంలో ప్రపంచ బానిస జాతులవారు విమోచన ఆశా కిరణాన్ని చూస్తున్నారు తమ జాతీయ స్వాతంత్ర్యాన్ని ఒక సోవియట్ యూనియన్ మాత్రమే పరిరక్షించగలదని వారికి తెలుసు. భారతదేశంలోని మేము సోవియట్

1. అక్టోబర్ విప్లవం, భారతదేశ స్వాతంత్ర్యం పుట - 177.
2. అదే పుస్తకంలో పుటలు 117.118

యూనియన్ రుణాన్ని ఎన్నటికీ తీర్చలేము. సోవియట్ యూనియన్ మన పశ్చిమ సరిహద్దులను పరిరక్షించడం ద్వారా, ఏ వ్యక్తీ ఎన్నడూ కనీవినీ ఎరుగని అత్యంత పాశవిక రూపంలో బానిసత్వంనుంచి- హిట్లర్ హయాంలో బానిసత్వంనుంచి సోవియట్ యూనియన్ మనల్ని కాపాడింది ..."

జర్మన్ యుద్ధ యంత్రాంగం స్టాలిన్‌గ్రాడ్ పోరాటంలో కుర్స్క్ పోరాటంలో చిన్నాభిన్నమై ఆ తర్వాత నామరూపాలు లేకుండా పోయింది. సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు విముక్తి అయ్యాయి ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇండియా-పాకిస్తాన్ దేశాల ప్రజలకు దాపరించబోయే ఫాసిస్టు బానిసత్వ ప్రమాదం నిర్మూలన అయింది.

జర్మన్ ఫాసిజం సాయుధ సేనలను, జపాన్ సైనికవాదాన్ని ఓడించడంలో సోవియట్ యూనియన్ నిర్వహించిన నిర్ణయాత్మకమైన పాత్ర వలసవాద పతనానికి, దాని శిథిలాలపై ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలలో అనేక డజన్ల స్వతంత్ర దేశాల ఆవిర్భావానికి బ్రహ్మాండమైన ప్రాధాన్యాన్ని వహించింది

భారతదేశం స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొని తన నూతన రాజ్యాంగ ప్రతిపత్తిని పటిష్టం చేసుకుంటున్న సంవత్సరాల్లో సోవియట్ యూనియన్ యుద్ధం మూలంగా చిన్నాభిన్నమైన తన ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించుకొనసాగింది మొత్తం 1,710 నగరాలు, పట్టణాలు, 70,000 గ్రామాలు శిథిలమయ్యాయి. 25 మిలియన్లమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వేల సంఖ్యలో ఫ్యాక్టరీలు, కర్మాగారాలు, గనులు, విద్యుత్ కేంద్రాలు ధ్వంసమయ్యాయి. దేశం మూడోవంతు జాతీయ సంపదను కోల్పోయింది ఏ యితర దేశం ఏ యుద్ధంలోనూ యింతటి భారీ నష్టాలను, విధ్వంసాన్ని ఎదుర్కొనలేదు.

అయినప్పటికీ, కేవలం కొద్ది సంవత్సరాల్లో సోవియట్ యూనియన్ యుద్ధంలో ధ్వంసమైన దాన్ని పునరుద్ధరించడమే కాదు, రాజకీయ సర్వంసహాధికారాన్ని సంపాదించుకొని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కూడా సంపాదించుకోవాలని ఆశించిన దేశాలకు సహాయాన్ని అందించింది కూడా

1955 ఫిబ్రవరి 2న తేదీన సోవియట్ యూనియన్, భారతదేశాలు భిలాయ్‌లో ఇనుము, ఉక్కు కర్మాగార నిర్మాణంపై ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి భారత దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ముందే భారతదేశంతో దౌత్య సంబంధాలను నెలకొల్పుతూ సోవియట్ యూనియన్ ఒక ఒప్పందంపై సంతకాలు చేసినప్పుడు, రాజకీయ స్వేచ్ఛకోసం పోరాటం జరుపుతున్న దేశాలతో లెనినిస్ట్ సహకారసూత్రంపట్ల

దీని విధేయతను యిది నొక్కి చెప్పింది. ఆర్థిక సంబంధాల రంగంలో యీ సూత్రాల అమలుకు భిలాయ్ ఒప్పందం ఒక నాంది వాచకం పలికింది.

దుష్ట వలసవాద వారసత్వాన్ని నిర్మూలించడానికి, బాహ్య శత్రు సేనల కుట్రలను నివారించడానికి స్వతంత్ర భారతదేశం జరిపిన కృషిలో సోవియట్ యూనియన్ తోడ్పాటు ఎప్పుడూ లభించేది.

1960 ల ఆరంభంలో భారతదేశానికి విదేశాంగ విధానరంగంలో అనేక యిబ్బందులు ఎదురయ్యాయి చైనాతో సరిహద్దు సంఘర్షణలు సంభవించాయి; పాశ్చాత్య రాజ్యాల మద్దతుతో పాకిస్తాన్ కాశ్మీర్ చుట్టూ ఉద్రిక్తతలను రెచ్చగొడుతూంది; పాశ్చాత్య దేశాలు తన సైనిక వ్యూహాత్మక పథకాల్లోకి భారతదేశాన్ని లాగడానికి ప్రయత్నిస్తున్నాయి; యింకా తమ అధీనంలో వున్న భారతదేశ భూభాగాలు గోవా, దయ్యూ, దామన్‌లను విడుదల విషయంపై సంప్రతింపులు జరపడానికి పోర్చుగీసు వలసవాదులు తిరస్కరించారు

పోర్చుగీస్ వలస ప్రాంతాలలోకి ప్రవేశించి వాటిని భారతదేశంతో సమైక్యం చేయవలసిందిగా నెహ్రూ ప్రభుత్వం 1961 డిసెంబర్ 18 న తన సాయుధ దళాలను ఆదేశించింది ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరిద్దామన్న భారతదేశ ప్రతిపాదనలను పాశ్చాత్య దేశాల పూర్తి మద్దతుగల పోర్చుగల్ తోసిపుచ్చుతూ వచ్చింది. ఇప్పుడు ఐ రా.స. లో ఫిర్యాదు చేసింది. ఐ రా స. భద్రతా సమితి సమావేశంలో అమెరికా, బ్రిటన్‌లు భారతదేశాన్ని దురాక్రమణదారుగా చిత్రించడానికి ప్రయత్నించాయి. సోవియట్ యూనియన్ తన వీటో హక్కును ఉపయోగించి సూత్రబద్ధమైన వైఖరిని అవలంబించడంవలన పెట్టుబడిదారీ దేశాలు సమర్పించిన ముసాయిదా తీర్మానాన్ని తోసిపుచ్చడం జరిగింది యూరప్ రాజ్యాలు తమ వలసవాద సామ్రాజ్యాలను విర్మించుకొంటున్న సమయంలో గోవా, యింకా యితర భూభాగాలను భారతదేశం నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, తమ భూభాగాలపై వలసవాద ప్రాంతాలపట్ల భారతీయులు ప్రదర్శించిన ఓర్పు, సహనం మెచ్చుకోదగ్గవని సోవియట్ ప్రతినిధి ఆ సమావేశంలో పేర్కొన్నారు

సామ్రాజ్యవాద దేశాలు జరిపిన నిందా ప్రచారం నుంచి, దాడినుంచి భారతదేశాన్ని రక్షించడానికి సోవియట్ యూనియన్ ఐరాస భద్రతా సమితిలో తన ఓటు హక్కును పలుమార్లు వినియోగించింది భారత - పాకిస్తాన్ సరిహద్దులలో కాల్పుల విరమణకు పిలుపు యిచ్చింది; సోవియట్ యూనియన్ చొరవపై ఉపఖండంలో శాంతిని పునరుద్ధరించడానికి తాష్కెంట్‌లో సమావేశం ఏర్పాటు చేశారు

1961 నుంచి 1971 మధ్యకాలంలో భారతదేశం తొలగడ కోల్పోయిన తన భూభాగాలను వలస పీడన నుంచి విముక్తి చేసింది. చైనాతో సరిహద్దు సంఘర్షణలు, తూర్పు పాకిస్తాన్ జాతీయ విముక్తి పోరాటం సంభవించాయి. ఈ కాలంలో భారత దేశానికి విషమ పరీక్షలు ఎదురయ్యాయి. భారతదేశానికి అధికాధికంగా సోవియట్ యూనియన్ తోడ్పాటు నందించిన కాలం కూడా అది. కాలం గడుస్తున్నకొద్దీ యీ తోడ్పాటు ప్రాధాన్యం మరింత స్పష్టం కాసాగింది. ఆపదలో ఆదుకునేవాడు నిజమైన స్నేహితుడు. సోవియట్‌దేశం గురించి మాట్లాడుతున్నప్పుడు భారతీయులు తరచు యీ సామెతను ప్రస్తావిస్తుంటారు

భారతదేశానికి సాయ మందించడంలో సోవియట్ యూనియన్ ఎన్నడూ ఎటు వంటి రాజకీయ ప్రయోజనాలను ఆశించలేదు. లెనినిస్టు శాంతియుత విదేశాంగ విధానం, తన సొంత భవిష్యత్తును నిర్ణయించుకోవడంలో ప్రతి జాతికీగల అనుల్లంఘనీయమైన హక్కు గుర్తింపు సూత్రం నుంచి సోవియట్ యూనియన్ ముందుకు సాగింది.

1971 సంవత్సరం భారతదేశానికి విషమ పరీక్ష ఎదురైన సమయం. సామ్రాజ్య వాద, పెత్తందారీశక్తులు భారతదేశంపై ఒత్తిడి తెచ్చాయి; ప్రత్యక్షంగా జోక్యం చేసుకొనే ప్రమాదం ఏర్పడింది. తూర్పు పాకిస్తాన్ ప్రజల విమోచన పోరాటం పట్ల భారతదేశం వుపేక్ష వహించలేకపోయింది.

అయితే ఆగస్టు 9న తేదీన భారత రిపబ్లిక్కు, సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్‌లకు మధ్య శాంతి, స్నేహ సహకార సంధిపై సంతకాలు జరిగాయి. ఈ సంధి ఉభయ దేశాల మధ్య సంబంధాల నిర్వహణకు మరింత దృఢమైన నైతిక, రాజకీయ ప్రాతి పదికను సమకూర్చింది. ఆసియాలోను, ప్రపంచమంతటా శాంతి, భద్రతలను పటిష్ఠం చేయడానికి ఉధృతంగా కృషి జరపాలన్న వాటి కృత నిశ్చయాన్నికూడా యిది ప్రతి బింబించింది.

1971 డిసెంబర్‌లో భారత, పాకిస్తాన్‌ల మధ్య సాయుధ సంఘర్షణ చెలరేగి నప్పుడు, దక్షిణ ఆసియా దేశాల అంతరంగిక వ్యవహారాల్లో ఏ తృతీయ దేశం జోక్యం చేసుకొనకూడదని సోవియట్ యూనియన్ హెచ్చరించింది. ఆ సాయుధ సంఘర్షణలో అమెరికా బాహాటంగా పాకిస్తాన్‌ను సమర్థిస్తూ తన సప్తమ నౌకా దళాన్ని సైతం బంగాళాఖాతంలోకి తరలించింది. రాజకీయ పద్ధతుల ద్వారా సమస్య పరిష్కారానికి ఉద్దే శించిన చర్యలను అనుసరించేలా సోవియట్ యూనియన్ సాయపడింది.

ఆ విధంగా సంక్లిష్టమైన అంతర్జాతీయ పరిస్థితిలో యీ సంధి తన శక్తిని, సజీవ త్వాన్ని రుజువు చేసుకుంది.

ఆ తరువాత సంవత్సరాల్లో సోవియట్ యూనియన్, భారతదేశాలు ద్విపక్ష సంబంధాల్లోనూ, ప్రపంచ వ్యవహారాల్లోనూ యీ సంధికి అక్షరాలా కట్టుబడి వున్నాయి. సోవియట్ – భారత సంధి ఒక సమర్థవంతమైన శాంతి సాధనమని, దీని ప్రధాన నిబంధనలను అమలు జరపడం వలన సోవియట్ - భారత మైత్రి నూతన స్థాయికి ఎదిగిందని స్పష్టమైంది. శాంతిని పటిష్ఠం చేయడంలో యీ సంధి గణనీయమైన పాత్ర నిర్వహిస్తానే వుంటుంది

మనం సోవియట్-భారత మైత్రిలోని ముఖ్యఘట్టాలను ప్రస్తావించడానికి కారణం గతం తెలిసి వుండటం వలన వర్తమానాన్ని చక్కగా అర్థం చేసుకోవడానికి, భవిష్యత్తులోకి దృష్టిని సారించడానికి వీలవుతుంది. సోవియట్ అధికారం నెలకొన్నప్పుడు ప్రాచ్య జాతుల ప్రజలు ముఖ్యంగా భారతదేశ ప్రజలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను సాధిస్తారని "నూతన భాగస్వాములుగా, సజీవమైన నిర్మాతలుగా ఆవిర్భవిస్తారని" అంతేకాకుండా "యావత్తు ప్రపంచ భవితవ్యాన్ని నిర్ణయించడంలో పాల్గొంటాయనీ" లెనిన్ ఊహించారు. 1917 సోషలిస్టు విప్లవ నాయకుడు, ప్రపంచ తొట్టతొలి శ్రామిక ప్రజల రాజ్య వ్యవస్థాపకులు అయిన లెనిన్ భారతీయులకు, ప్రాచ్య జాతుల ప్రజలందరికీ స్నేహ, సౌభ్రాతృత్వ హస్తాన్ని అందించాలని పిలుపు యిచ్చారు [1]

సి పి యస్ యు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మిహాయిల్ గొర్బచేవ్ పేర్కొన్నట్లుగా "భారతదేశంపట్ల మన మైత్రి, సామ్రాజ్యవాద పీడనకు వ్యతిరేకంగానూ, పటిష్ఠవంతమైన స్వాతంత్ర్యం, సామాజిక పునర్నిర్మాణం కోసమూ జాతులు జరిపే పోరాటానికి సోవియట్ యూనియన్ అందించే సూత్రబద్ధమైన, అచంచలమైన మద్దతును ప్రతిబింబిస్తుంది. ఈ పంథా మనకు లెనిన్ మహనీయునినుంచి వారసత్వంగా సంక్రమించింది మనం అచంచలంగా దీనికి కట్టుబడి వున్నాం. మనం ఒక అపూర్వమైన, అమూల్యమైన ఆస్తిని వారసత్వంగా పొందామని ఎటువంటి అతిశయోక్తిలేకుండా చెప్పగలం." మన ఉభయదేశాలు భావితరాలవారిపైన యీ అమూల్యమైన సంపదను విస్తరింపి పరిరక్షించవలసిన బాధ్యత వుంది.

---

1. వి. ఐ. లెనిన్, కలెక్టడ్ వర్క్స్, సం. 30, పుటలు 159-160.

III శాంతి, అభివృద్ధికోసం

ప్రజలు ఒకరినొకరు కలుసుకొనడానికి ఎంచుకొనే మార్గమే అతి దగ్గర దారి అనే భావాన్ని తెలియజేసే సామెత ఒకటి భారతదేశంలో వుంది

"వీటిమధ్య వున్న చిత్తశుద్ధితో కూడిన స్నేహ సంబంధాలను విస్తరింపజేసి, పటిష్టం చేయాలనే అభిలాషతో,

"మరింత స్నేహ సహకారాభివృద్ధి ఉభయదేశాల మౌలిక జాతీయ ప్రయోజనాలకు, శాశ్వత శాంతి ప్రయోజనాలకు అనుగుణంగా వుంటుందని విశ్వసిస్తూ ..

"....ఆసియాలో, ప్రపంచమంతటా శాంతిని పదిలపరచి, పటిష్టం చేయడానికి, ఆయుధపోటీని నిరోధించడానికి, సార్వత్రిక, సంపూర్ణ నిరాయుధీకరణను సాధించడానికి తమ ప్రయత్నాలను కొనసాగించాలనే కృత నిశ్చయాన్ని ఒప్పందంలోని పక్షాలు ప్రకటిస్తున్నాయి...."

1971 ఆగస్టులో సోవియట్ యూనియన్, భారతదేశాల మధ్య కుదిరిన సంధిలోనివి యీ వాక్యాలు. ఉభయదేశాలు యిటీవలనే యీ సంధి 15 వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నాయి. చరిత్ర దృష్ట్యా చూస్తే 15 సంవత్సరాలు స్వల్పకాలమే. అయితే, మాస్కో, ఢిల్లీలలో ప్రకటించిన విధంగా, యీ సంధి ఉభయదేశాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా వుందని, శాశ్వత శాంతికోసం, దేశాలమధ్య న్యాయ సమ్మతమైన సంబంధాలకోసంసాగే పోరాటంలో యీ రెండు దేశాలు సహకరించుకొనేలా యీ కాలం సాయపడింది. ఉభయదేశాల మధ్య ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలన్నింటిలో స్నేహ, సహకారాలు ఫలప్రదంగా పెంపొందించడానికి సంధి ఒక ప్రాతిపదిక అయిందని అది నిర్ధారించింది.

రాజకీయ రంగంలో దేశాలమధ్య సంబంధాల స్థాయి వాటి సంబంధాల తీరుకు ఒక చక్కని సూచి. నిరంతరం పెంపొందుతున్న సోవియట్-భారత అంతర్‌రాజ్య సంబంధాలలో శిఖరాగ్ర సమావేశాలు ఒక ప్రత్యేక పాత్ర నిర్వహిస్తున్నాయి

1985 మే నెలలో శ్రీ రాజీవ్‌గాంధీ సోవియట్ దేశ పర్యటన - దేశ ప్రధానిగా ఆయన తొట్టతొలి అధికార పర్యటన - 1971 సంధి ప్రాతిపదికపై తమ స్నేహ, సహకారాలను పెంపొందించుకోవాలని, పటిష్టం చేసుకోవాలని మన ఉభయదేశాలు భావిస్తున్నా

జీవనానికి యిది మరొక దృష్టాంతం. ఇది ఉభయ దేశాల మధ్య గల ఉన్నత విశ్వాస స్థాయిని, వాటి సన్నిహిత బాంధవ్యాన్ని తెలియజేసింది. యాత్ర ముగిసిన అనంతరం విడుదల చేసిన భారత - సోవియట్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నట్లుగా "భారత - సోవియట్ దేశాల మధ్య సంబంధాలు భిన్న సామాజిక - ఆర్థిక వ్యవస్థలుగల దేశాల మధ్య సంబంధాలు, అవి శాంతియుత సహజీవనం, సమానత్వం, పరస్పర గౌరవం, సర్వం సహాధికారాన్ని ఖచ్చితంగా పాటించడం, ఒకరి ఆంతరంగిక వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోకపోవడంవంటి సూత్రాలకు కట్టుబడివున్నపక్షంలో ఫలప్రద స్వభావాన్ని తెలియజేస్తాయని ఉభయపక్షాలు భావిస్తున్నాయి.

1985 నవంబర్‌లో సోవియట్ -అమెరికా జెనీవా శిఖరాగ్ర సభలో మిహయిల్ గోర్బచెవ్ పేర్కొన్నట్లుగా "భారత రిపబ్లిక్‌తో, సర్వతోముఖ సహకారంతో సహా. ఆ దేశ ప్రజలపట్ల, నాయకులపట్ల మాకు ప్రగాఢమైన గౌరవం వుంది. అలీనోద్యమంతో సహకారం అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపర్చడంలో గొప్ప పాత్ర నిర్వహించవలసి వుంది "

సోవియట్ - భారత సంబంధాలు లెనినిస్టు శాంతియుత సహజీవన సూత్రాలకు ఒక ప్రత్యక్ష మూర్తీభావం; భిన్న సామాజిక ఆర్థిక వ్యవస్థలుగల దేశాల మధ్య సంబంధాలకు ఒక చక్కని ఉదాహరణ.

ఈ సంబంధాల ప్రత్యేకత ఏమిటి? ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక రంగాలలో సోవియట్ - భారత్ సహకారం, వాణిజ్య రంగంలో సహకారం ఎంతో బహుముఖంగా క్రియాశీలంగా, పరస్పర లాభదాయకంగా వుంది. ఉభయదేశాల కీలక ప్రయోజనాలకు యిది అనుగుణంగా వుంది. శాంతి, వాస్తవ నిరాయుధీకరణ, అభివృద్ధి మధ్య వస్తుగత అంతర సంబంధంపై వీటికిగల ఒకేరకమైన అభిప్రాయాలు కూడా సోవియట్ - భారత దేశాలను సన్నిహితం చేస్తున్నాయి.

భారతదేశం ఒక ప్రపంచశక్తి అని, ప్రపంచ వ్యవహారాల్లో, కీలక అంతర్జాతీయ సమస్యల పరిష్కారంలో, సంక్షోభ పరిస్థితుల పరిష్కారంలో యిది ముఖ్యమైన పాత్ర వహిస్తోందని సోవియట్ యూనియన్ భావిస్తోంది. ఉదాహరణకు, సామ్రాజ్యవాద రాజ్యాలు బ్లాక్‌మెయిల్ చేసినప్పటికీ, ఒత్తిడి తెచ్చినప్పటికీ, అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా వియత్నాం ప్రజలు జరిపిన పోరాటాన్ని భారతదేశం నిరంతరం బలపర్చింది మధ్యప్రాచ్యంలో ఇజ్రాయిలీ దురాక్రమణను ఖండించింది; మధ్యప్రాచ్య సమస్య పాలస్తీనా అరబ్‌లు తమ సొంత సర్వం సహాధికార రాజ్యాన్ని నెలకొల్పుకొనే న్యాయబద్ధమైన హక్కుకు పీలు కల్పించే న్యాయసమ్మత పరిష్కారానికి పిలుపు యిచ్చింది.

హిందూ మహాసముద్రం శాంతి మండలం కావాలని భారతదేశం డిమాండు చేస్తోంది. వీటి విషయంలోనూ, యింకా అనేక ప్రాంతీయ సమస్యలపైన సోవియట్ యూనియన్, భారతదేశాలు ఉమ్మడి వైఖరిని వహిస్తున్నాయి

వియత్నాం, లావోస్, కంపూచియాలతో పెంపొందుతున్న భారతదేశ స్నేహ, సహకారాలు ఆసియాలో శాంతి, సుస్థిరతలకు దోహదం కూర్చుతున్నాయి. ఆఫ్ఘనిస్తాన్ చుట్టూ సంభవించిన ఘటనల విషయానికి సంబంధించి భారతదేశాన్ని సోవియట్ వ్యతిరేక ఉద్యమంలోకి లాగడానికి పాశ్చాత్య రాజ్యాలు ఎంతో పట్టుదలతో ప్రయత్నించినప్పటికీ భారతదేశం యీ సమస్యపై ఒక వాస్తవిక వైఖరి అవలంబించింది

మన కాలపు మౌలిక సమస్యలపట్ల భారతదేశ నిర్మాణాత్మక వైఖరి సార్వత్రిక శాంతి, భద్రతను పటిష్ఠం చేయడానికి ఉద్దేశించిన దాని శాంతియుత విధానం, సామ్రాజ్య వాదం, వలసవాదం, వలసవాద, జాతి వివక్ష పట్ల భారతదేశ గట్టి వ్యతిరేకత, యింకా యిది తీసుకున్న అనేక విదేశాంగ విధాన చర్యలు భారతదేశానికి అంతర్జాతీయ రంగంలో ఎంతో గౌరవ ప్రతిష్ఠలను తెచ్చిపెట్టాయి.

ఈనాటి అంతర్జాతీయ సంబంధాల వ్యవస్థలో భారతదేశం ఒక ప్రధానమైన, పలుకుబడి కలిగినశక్తి: దాని శాంతియుత విదేశాంగ విధానం, పెరుగుతున్న ఆర్థిక స్తోమత, ముఖ్యమైన భూ రాజకీయ స్థానం, దీని విశాల భూభాగం, జనాభా యిందుకు కారణం.

అలీనోద్యమ వ్యవస్థాపక దేశాల్లో ఒకటైన భారతదేశం, ప్రపంచ రాజకీయాల్లో యీ ఉద్యమాన్ని ఒక నిర్మాణాత్మక అంశంగా పెంపొందించడానికి గట్టి కృషి జరిపింది. 1983 మార్చి నుంచి 1986 ఆగస్టు వరకూ యీ ఉద్యమానికి నాయకత్వం వహించింది.

1983 మార్చిలో అలీన దేశాధినేతల, ప్రభుత్వాధినేతల 7వ శిఖరాగ్ర సమావేశం న్యూఢిల్లీలోని విజ్ఞానభవన్‌లో జరిగింది. చూపరులను యిట్టే ఆకట్టుకొనే వ్యక్తిత్వం గల ఒక మహిళ వేదికనుంచి ప్రసంగిస్తున్నారు. ఆమె శ్రీమతి ఇందిరా గాంధీ. కాలం గడుస్తున్నకొద్దీ ఆ భారతదేశ ఉత్తమ పుత్రిక మూర్తి మరింత ప్రస్ఫుటమవుతోంది. ఆమె ఎంతో ప్రాచీన నాగరికత గల దివ్య దేశానికి, జాతీయ విముక్తి పథంలో ముందుకు సాగుతున్న విభిన్నజాతుల ప్రపంచానికీ ఆమె ఒక ప్రతీక.

న్యూఢిల్లీ శిఖరాగ్ర సభను మించి. సభ జరుగుతున్న సమయంలోనూ తీవ్ర వాగ్వివాదాలు జరిగాయి. ప్రపంచంలో ఉద్రిక్తత పెరిగిన తరుణంలోనూ, అలీనదేశాల ఆంతరంగిక వ్యవహారాల్లోను, వాటి పరస్పర సంబంధాల్లోనూ సామ్రాజ్యవాదం అంతకంతకూ ఎక్కువగా జోక్యం చేసుకున్న తరుణంలోను, ఉద్యమంలోనే సంఘర్షణలు తలయెత్తుతున్న తరుణంలోనూ యీ శిఖరాగ్ర సభ జరిగింది

దాదాపుగా అన్ని అలీన దేశాల తోడ్పాటుతో భారతదేశం శిఖరాగ్రసభను సామ్రాజ్యవాద వ్యతిరేక, సైనికవాద వ్యతిరేక దిశలో నడిపింది. మన కాలంనాటి కీలక సమస్యలపట్ల ప్రప్రథమంలో యుద్ధం, శాంతిపట్ల తన దృష్టిని లగ్నం చేసింది. అణుమారణహోమం దిశగా ప్రపంచాన్ని నెడుతూ, యావత్తు భూగోళాన్ని తమ కీలక ప్రయోజనాల మండలంగా ప్రకటించి తమ కార్యకలాపాలను శక్తులు ఉధృతం చేసినప్పుడు. యీ సభ 100 దేశాల్లోని 1500 మిలియన్ల ప్రజల తరఫున ఎలుగెత్తి ప్రస్తుత ప్రపంచంలో దేశాల మధ్య శాంతియుత సహజీవనానికి, ఉద్రిక్తతోపశమనానికి, సహకారానికీ ప్రత్యామ్నాయం వేరే ఏమీ లేదని చాటింది యుద్ధానికి వ్యతిరేకంగా, శాంతికి అనుకూలంగా యిచ్చిన తీర్పు అది

తమ న్యూఢిల్లీ సందేశంలో అలీనదేశాలు ఆయుధపోటీని అంతమొందించాలని, అణ్వస్త్ర సంఘర్షణ దిశగా సాగడానికి తక్షణం నిరోధించాలనీ పిలుపు యిచ్చాయి: యీ అణ్వస్త్ర సంఘర్షణ యీనాటి మానవాళి సంక్షేమానికి ముప్పు తేవడమే కాక, భావితరాలను కూడా దెబ్బతీస్తుంది.

1986 లో అలీనోద్యమం 25 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. భారతదేశం తన అధ్యక్షపదవిని జింబాబ్వేకు అందజేసింది. మూడున్నర సంవత్సరాలపాటు భారత దేశం యీ ఉద్యమానికి అధ్యక్షత వహించినప్పుడు – మొదట శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంలో, ఆ తర్వాత శ్రీ రాజీవ్ గాంధీ నాయకత్వంలో–యీ ఉద్యమానికి ప్రపంచంలో మరింత గౌరవ ప్రతిష్ఠలు, పలుకుబడి లభించాయి ప్రపంచ శాంతిని, భద్రతను పటిష్ఠం చేయడానికి, ఉద్రిక్తతల సడలింపును, సంఘర్షణలను నివారించడానికి. దేశాల మధ్య న్యాయ సమ్మతమైన, సమానమైన ఆర్థిక సంబంధాలను స్థాపించడానికి జరిపిన ప్రయత్నాల ద్వారా భారతదేశం అంతర్జాతీయ కుటుంబ గౌరవాన్ని సంపాదించింది.

ఉదాహరణకు 1984 లో భారతదేశ చొరవపై ఆరు దేశాల నాయకులు (ఢిల్లీ ఆరు) అణ్వస్త్ర పోటీని నిరోధించాలని, అణ్వస్త్రాలను స్తంభింపచేయాలని, అణ్వస్త్ర పాటవ పరీక్షలను అంతమొందించాలని, రోదసి సైనికీకరణను నిరోధించాలనీ విజ్ఞప్తి చేశారు 1985 లో చేసిన తమ ఢిల్లీ ప్రకటనలో అన్ని అణ్వస్త్ర పరీక్షలను అంతమొందించాలని, యీ క్రమాన్ని తనిఖీ చేయడానికి తాము సాయపడటానికి సిద్ధంగా వున్నామని సోవియట్ యూనియన్, అమెరికా నాయకులకు విజ్ఞప్తి చేశారు. శాంతి, నిరాయుధీకరణ అంశాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి యివన్నీ గణనీయమైన దోహదం కూర్చాయి. ఈ విజ్ఞప్తులపట్ల సోవియట్ యూనియన్‌లో పూర్తి సదవగాహన వ్యక్తమైంది ఇందుకు సోవియట్ యూనియన్ ప్రతిస్పందిస్తూ 1985 ఆగస్టు 6 వ తేదీన

ఏకపక్షంగా అణ్వస్త్ర పరీక్షలపై మారటోరియాన్ని ప్రవేశపెట్టింది ఇక పశ్చిమ దేశాల విషయమంటారా అవి యీ విజ్ఞప్తులను పెడచెవిన పెట్టాయి

ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో అలీనోద్యమం భూమ్మీద, రోదసిలోనూ శాంతి స్థాపనకోసం మరింత శక్తివంతంగా తన వాణిని ఎలుగెత్తి చాటుతోంది ప్రతి 10 లోని 9 సందర్భాలలో అలీన దేశాలు సోషలిస్టు దేశాలతో కలిసి ఓటు చేస్తున్నాయి. ఉదాహరణకు. అలీన దేశాలు నక్షత్రయుద్ధ కార్యక్రమాన్ని గట్టిగా వ్యతిరేకిస్తాయి. దూర రోదసిలో ఆయుధ పోటీని నిరోధించాలని, శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వీటిని ఉపయోగించాలని విజ్ఞప్తి చేస్తూ 1985 లో ఐరాస జనరల్ అసెంబ్లీకి సమర్పించిన నివేదికకు అనుకూలంగా 151 దేశాలు ఓటు చేశాయి. ఈ తీర్మానానికి వ్యతిరేకంగా కేవలం రెండేరెండు దేశాలు ఓటు చేశాయి. వాటిలో అమెరికా ఒకటి

సామాజిక, జాతీయ విమోచన కోసం పోరాటం - యిదే అలీనోద్యమాన్ని రంగం మీదకు తీసుకువచ్చింది - శాంతి వాస్తవ నిరాయుధీకరణ, అణ్వస్త్ర మారణ హోమం నిరోధంకోసం జరుగుతున్న పోరాటంతో మరింత సన్నిహితంగా ముడిపడింది.

శాంతికోసం పనిచేయడమంటే సామ్రాజ్యవాదం తెచ్చిపెట్టిన ఆయుధ పోటీని వ్యతిరేకించడమనే కేవలం సామ్రాజ్యవాద శక్తులు యింకా నిర్దిష్టంగా చెప్పాలంటే పెట్టుబడిదారీ దేశాల్లోని సైనిక, పారిశ్రామిక వర్గాలు యీ పోటీ మూలంగా లాభం పొందుతాయి ఇది దేశాలపైన ప్రత్యేకించి వర్ధమాన దేశాలలోని ప్రజలపైన చెప్పలేనంత భారం మోపుతుంది ఆయుధపోటీ రాక్షసి ఏటా ఒక ట్రిలియన్ డాలర్లను స్వాహా చేస్తోంది. లేదా ప్రతి నిముషానికి ఐదు లక్షల డాలర్లను కబళిస్తోంది, ప్రతి నిముషం ఆయుధపోటీమీద పెట్టే డబ్బుతో 2 వేలమంది పిల్లలకు ఏడాదిపాటు ఆహారం సమకూర్చవచ్చు ప్రపంచ అభివృద్ధి కార్యక్రమాలమీద కన్నా ఆయుధాలమీద 25 రెట్లు ఎక్కువ ఖర్చు పెడుతోంది.

శాంతి, నిరాయుధీకరణ, అభివృద్ధిమధ్య అంతర్ సంబంధాలపట్ల ఉమ్మడి అవగాహన వస్తుగతంగా అలీనోద్యమాన్ని సోషలిజానికి సన్నిహితం చేస్తుంది; మన కాలం లోని యితర శాంతిశక్తులను సన్నిహితం చేస్తుంది.

1986 ఫిబ్రవరి-మార్చి నెలలలో జరిగిన సి. పి. యస్. యు 27 వ మహాసభ అణ్వస్త్ర ముప్పుకు వ్యతిరేకంగా, ఆయుధపోటీకి వ్యతిరేకంగా, సార్వత్రిక శాంతిని పటిష్టంచేసి, పదిలపర్చడానికి పోరాటం జరపడం అంతర్జాతీయ రంగంలో సోవియట్ యూనియన్ కార్యకలాపాల మౌలిక పంథాగా వుంది. సర్వవ్యాప్త అంతర్జాతీయ భద్రతా వ్యవస్థ ఏర్పాటుకోసం మహాసభ ఒక కార్యక్రమాన్ని ముందుకు తెచ్చింది. ఇందుకు

గాను భూమ్మీద శాంతి భవితవ్యంపట్ల శ్రద్ధ కనబర్చే ప్రభుత్వాలతో, పార్టీలతో, సామూహిక సంస్థలతో, ఉద్యమాలతో మరింత సన్నిహిత నిర్మాణాత్మక సహకారం కోసం మార్గాలను అన్వేషించడం అవసరం. "జాతీయ విమోచన, సామాజిక విమోచన శక్తుల పట్ల, అలీనోద్యమం పట్ల సి. పి. యస్ యు. సంఘీభావం ఒక అచంచలమైన అంశం" అని మహాసభ పేర్కొంది.

ప్రతి సర్వం సహాధికార దేశం, జాతి ప్రయోజనాలను, ఆకాంక్షలను, విధానాలను, సాంప్రదాయాలను పరిగణనలోకి తీసుకోవడం అవసరమని సోవియట్ యూనియన్ భావిస్తోంది ఒక అభివృద్ధి పద్ధతిని ఎంచుకొనే హక్కు, తన భవితవ్యాన్ని నిర్ణయించుకొనే హక్కు, భూమ్మీద ప్రతి జాతికీగల సర్వంసహాధికార హక్కు.

ఈనాటి ప్రపంచంలో ఉద్రిక్తత "అగ్రతర రాజ్యాల పోటీ" మూలంగా సంభవించడంలేదు. కానీ యిలా నమ్మించాలని పాశ్చాత్య పత్రికలు మనల్ని నమ్మించచూస్తున్నాయి గ్రెనడాను కాలరాచి వేయడం జరిగింది; ఫాక్‌లాండ్స్, లెబనాన్ నికారాగ్వా, ఆఫ్గన్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా అప్రకటిత యుద్ధాలు, లిబియాపై దాడి, శీఘ్ర ప్రతిక్రియా దళాలు, సెంట్‌కమ్ (సెంట్రల్ కమాండ్)-యివన్నీ సామ్రాజ్యవాద పెత్తందారీ విధానాలకు, వర్ధమానదేశాల వ్యవహారాల్లో దాని జోక్యానికి, వాటి ప్రయోజనాలపట్ల ఉపేక్షకూ ఉదాహరణలు.

కానై ముందుగా అణ్వాయుధాలను ఉపయోగించకపోవడం, అలీన దేశాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదనే సూత్రాలకు ఖచ్చితంగా కట్టుబడివుంటామని ఐ రా స భద్రతా సమితిలోని ప్రతి శాశ్వత సభ్యదేశం ప్రతినబూనడం, వాటిని సైనిక శిబిరాల లోకి లాగకుండా వుండటం, బలప్రయోగం జరపకుండా వుండటం, జరుపుతామని బెదిరించకుండా వుండటం వంటి ప్రతిపాదనలను సోవియట్ యూనియన్ ముందుకు తెచ్చింది; నాటో లేదా వార్సా సంధి రాజ్యాల కార్యకలాపాల రంగాన్ని ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలకు విస్తరించకూడదన్న సోవియట్ దేశ విజ్ఞప్తి ప్రపంచాధిపత్యాన్ని సాధించడానికి ఉద్దేశించినదికాదు; అదే సమయంలో యివి అలీన దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా వున్నాయి.

సోవియట్ యూనియన్‌కు, భారత దేశానికి ఆసియా ఎంతో ప్రత్యేక ప్రాధాన్యంగల అంశం. 1985 మే లో సోవియట్ - భారత శిఖరాగ్ర సభ సమయంలో, ఆసియాలో పరిస్థితిని నూతన వైఖరితో పరికించాల్సిన తక్షణ ఆవశ్యకతను మిహాయిల్ గోర్బచేవ్ నొక్కి చెప్పారు. ఆసియా భద్రతా సమస్యపట్ల, యీ దిశలో ఆసియా దేశాల కృషిని సమీకరించడంపట్ల ఒక సమగ్ర వైఖరిని తీసుకొనడానికిగల అవకాశాలను పరిశీలించబడటమే దీని ఉద్దేశం. సోవియట్ యూనియన్ అభిప్రాయంలో,

"బాండుంగ్ సరళి"తో, పంచశీల సూత్రాలతో అంతర్జాతీయ సంబంధాల ఆచరణను సుసంపన్నం చేసిన ఆసియాలోని అనేక దేశాలు యీ లక్ష్య సాధనకు ముఖ్యమైన దోహదం కూర్చగలవు.

భారతీయ పత్రికా రచయిత శ్రీ వి. డి. చోప్రా యిలా వ్యాఖ్యానించారు "ఆసియాలో భద్రతను సాధించడానికి సంయుక్తంగా పద్ధతులను అన్వేషించాలన్న సోవియట్ యూనియన్ పిలుపుకు గొప్ప ప్రతిస్పందన వ్యక్తమవుతోంది ఆసియాలో సమిష్టి భద్రతకోసం పోరాటం, అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం మానవాళికి రాకుండా చేయడానికి ప్రపంచవ్యాపిత పోరాటంలో ఒక అంగాంగిక భాగం అనే ఎరుక ఆసియా దేశాల్లోని రాజకీయ, పౌర వర్గాలలో ఎక్కువవుతోంది."[1] ఈ పోరాటంలో సోవియట్ యూనియన్, భారతదేశాలు అగ్రభాగాన వున్నాయి

ఈ శతాబ్దాంతంలోగా అణ్వాయుధాలను, రసాయనిక ఆయుధాలను నిర్మూలించాలని 1 86 జనవరి 15 వ తేదీన మిహాయిల్ గోర్బచెవ్ ముందుకు తెచ్చిన సోవియట్ కార్యక్రమం ఆసియా ఖండంలోని దేశాల ప్రజల ఆకాంక్షలకు నిస్సందేహంగా అనుగుణంగా వుంది అన్ని ఆసియా దేశాలతో కలిసి, ఆసియాలో భద్రత, శాశ్వత శాంతి వ్యవస్థను నెలకొల్పే దిశగా ఒక సమ్మతి సర్వవ్యాప్త వైఖరికోసం జరిపే అన్వేషణకు యీ కార్యక్రమం ఒక దోహదంగా సోవియట్ యూనియన్ పరిగణిస్తోంది. "మా కార్యక్రమాన్ని అమలు జరపడంవల్ల ఆసియాలో పరిస్థితి మౌలికంగా మార్పు చెందుతుంది; ఆ ప్రాంత ప్రజల్లో అణ్వస్త్ర, రసాయన యుద్ధ భయాన్ని పోగొడుతుంది. ఆ ప్రాంతంలో భద్రతను గుణాత్మకంగా ఒక నూతన స్థాయికి తీసుకువస్తోంది."

1986 వేసవిలో వ్లాడివోస్తోక్‌లో మిహాయిల్ గోర్బచెవ్ ప్రసంగంలో పేర్కొన్న ప్రతిపాదనలు, 1985 మే నెలలో శ్రీ రాజీవ్‌గాంధీ సోవియట్ యూనియన్‌ను సందర్శించినప్పుడు సోవియట్ నాయకుడు ఆసియా భద్రత సమస్య విషయంలో ముందుకు తెచ్చిన ఒక సమగ్ర వైఖరి భావనకు కొనసాగింపు ఈ ప్రతిపాదనలు ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతకు హామీ కల్పించడానికి ఉద్దేశించినవి

వీటి సారాంశ మేమిటి? సర్వవ్యాపిత అంతర్జాతీయ భద్రతా వ్యవస్థను నెలకొల్పే క్రమంలో యీ సువిశాలమైన ప్రాంతాన్ని చేర్చడం. ఇందులో సోవియట్ యూనియన్ ఎటువంటి ప్రత్యేక పాత్రను కోరుకోవడంలేదు ఇతర దేశాల, ప్రజల భద్రతను దెబ్బతీసి తన భద్రతను పటిష్ఠం చేసుకోవాలని సోవియట్ యూనియన్ కోరుకోవడంలేదు. ఈ ప్రాంతానికి సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి

---

1. సోవియట్ ల్యాండ్, 30. 3. 1986- పుట 37

తీసుకుంటూ, సంబంధిత దేశాలన్నింటి సంయుక్త కృషితో ఒక నూతన, న్యాయసమ్మతమైన సంబంధాలను నెలకొల్పాలని సోవియట్ యూనియన్ పిలుపు యిచ్చింది ఈ పరిణామ క్రమం పట్ల సోవియట్ యూనియన్ ఒక సమగ్ర వైఖరిని కూడా తీసుకొంటున్నది సోవియట్ దేశం యీ కార్యక్రమాన్ని ముందుకు తెస్తూ, ఆసియా - పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరత, సహకారం కోసం ఒక ఆచరణాత్మక స్థాయిలో అన్వేషణ జరపడానికి తక్షణ చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది.

సోవియట్ అభిప్రాయం ప్రకారం యీ పరిణామక్రమంలో ప్రధాన అంశాలు ఏమిటి ?

మొదటిది, సంఘర్షణ పరిస్థితులు, ప్రాంతీయ సమస్యలు పరిష్కారం కావడం చాలా ముఖ్యం. ఆఫ్ఘనిస్తాన్, కంపూచియా చుట్టూవున్న పరిస్థితికి, కొరియా ద్వీపకల్పంలోవున్న ఉద్రిక్తతలకు యిది వర్తిస్తుంది

1978 ఏప్రిల్ విప్లవ సామాజిక ప్రగతి ఆఫ్ఘనిస్తాన్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌లో విస్తృతమైంది; సోవియట్ యూనియన్ యీ క్రమాన్ని బలపరుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్ చుట్టూవున్న పరిస్థితిని రాజకీయంగా పరిష్కరించడానికి వీలుగా సోవియట్ యూనియన్, ఆ రిపబ్లిక్ ప్రభుత్వ అభ్యర్థనపై ఆ రిపబ్లిక్‌కు పంపిన పరిమిత సైన్యం నుంచి కొంతమందిని ఉపసంహరించుకుంది. జెనీవాలో ఆఫ్ఘన్ - పాకిస్తాన్ సంభాషణలలో రాజకీయ పరిష్కారానికి నిర్దిష్టమైన కార్యక్రమం రూపొందితే సోవియట్ సైన్యాల ఉపసంహరణను మరింత త్వరితం చేయవచ్చు. ఆఫ్ఘనిస్తాన్ చుట్టూతావున్న పరిస్థితికి రాజకీయ పరిష్కారాన్ని సాధించడానికి జరిపే కృషిని దానిమీద అప్రకటిత యుద్ధాన్ని జరుపుతున్న శక్తులు విచ్ఛిన్నం చేయకుండా చూడాలి

ఇక కంపూచియా విషయానికి వస్తే, ఇండోచైనా, ఆసియన్ దేశాల మధ్య సాధారణ సంబంధాల స్థాపనను అడ్డుకొనే అవరోధాలు సోవియట్ యూనియన్‌కు ఏమీ కనబడటంలేదు. తమ భవిష్యత్తును తామే ఎంచుకొనడానికి హక్కును, తమ అభివృద్ధి మార్గాన్ని తామే స్వతంత్రంగా ఎంచుకొనే హక్కును కంపూచియా ప్రజలు సంపాదించుకున్నారు దీనిమీద నిర్ణయించుకోవలసింది వారే కంపూచియా ప్రజా రిపబ్లిక్‌లో దాని ప్రభుత్వ కోరికమేరకు మిగిలివున్న వియత్నాం వలంటీర్ల విషయానికి వస్తే, వియత్నాం ఆ దేశంనుంచి తన సైనిక విభాగాలను అనేకమార్లు ఉపసంహరించిందని చెప్పవలసి వుంటుంది. 1990 నాటికి యీ ఉపసంహరణ పూర్తికావలసివుంది.. కంపూచియా ప్రజలు నిర్ణయం చేసుకున్నారు; పోల్‌పాట్ ప్రభుత్వ పాలనా కాలంనాటి భయంకరమైన రోజులు పునరావృతం కావడానికి వీలులేదు.

కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు ఎలా తగ్గుతాయి? కొరియా జాతీయ సమస్య పరిష్కారానికి కృషి ఎలా ప్రారంభమవుతుంది? ప్రస్తుతం అమలులో వున్న రాజీ ఒప్పందం స్థానే ఒక శాంతిసంధిపై సంతకం చేయాలన్న కొరియా జనతా ప్రజాతంత్ర రిపబ్లిక్ ప్రతిపాదనల్లో ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య నిరాక్రమణ ప్రకటనను జారీచేయాలన్న ప్రతిపాదనలు, సాయుధసేనల పరస్పర తగ్గింపులో దీని కీలకం వుందని సోవియట్ యూనియన్ నమ్ముతోంది

యూరప్ మాదిరిగా ఆసియాకూడా అణ్వస్త్ర యుద్ధ శిబిరాలతో నిండిపోకముందే ఆసియా - పసిఫిక్ ప్రాంతంలో అణ్వాయుధాల వ్యాప్తిని, నిల్వలను నిరోధించాలని మిహయిల్ గోర్బచేవ్ తన వ్లాదివోస్తోక్ ప్రసంగంలో పేర్కొన్నవాటిలోని మరొక అంశం. అయితే, సోషలిస్టు కుటుంబ దేశాల పశ్చిమ సరిహద్దుల్లో ఎన్ని ఆయుధాలను మోహరించడం జరిగిందో వాటి తూర్పు సరిహద్దులలో కూడా మోహరించడానికి పెంటగాన్ తీవ్ర ప్రయత్నాలు జరుపుతోంది

360,000 మంది అమెరికా దాడి దళాలు యీనాడు ప్రాచ్యంలోనూ, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోనూ మోహరించి వున్నాయి. జపాన్‌లో 32 అమెరికా సైనిక స్థావరాలున్నాయి. వాషింగ్టన్ - టోక్యో - సియోల్ కూటమిని తూర్పు ప్రాంత నాటో మాదిరిగా ఏర్పాటు చేయడానికి పథకాలు ప్రారంభమయ్యాయి జపాన్ విదేశాంగ విధానానికి అధికార ప్రాతిపదిక అయిన"మూడు అణ్వస్త్రేతర సూత్రాలకు" ప్రతీకగా జపాన్ భూభాగంపై అణ్వాయుధాలను రవాణా చేయగలిగే అమెరికా ఎఫ్ — 6 యుద్ధ బాంబర్ విమానాలను మోహరించడం జరిగింది టామ్‌హాక్ మిస్సైళ్ళతో అమెరికా యుద్ధ నౌకలు తరచుగా జపాన్ రేవుల్లో లంగరు వేస్తుంటాయి. జపాన్ సాయుధ సైన్యంతో కలిసి భారీ స్థాయిలో సైనిక విన్యాసాలు జరపడం ఒక సాధారణ విషయంగా రూపొందింది

ఇవి సోవియట్ యూనియన్‌కేకాక ఆ ప్రాంతంలోని అన్ని దేశాలకు యిది ముప్పు; అక్కడి శాంతి, సుస్థిరతలకు ముప్పు సోవియట్ యూనియన్ తన భూభాగంలోని ఆసియా ప్రాంతంలో మధ్యశ్రేణి మిసైళ్ల సంఖ్యను పెంచకూడదన్న ఏకపక్ష నిబద్ధతను స్వీకరించిన విషయం తెలిసినదే. అమెరికా కూడా తగ్గించడానికి ఒప్పుకున్న పక్షంలో యీ మిస్సైళ్ళను కనిష్ఠ స్థాయికి తగ్గించడానికి సోవియట్ యూనియన్ తన సంసిద్ధతను తెలియజేసింది దక్షిణ పసిఫిక్ అణ్వస్త్రరహిత మండలంగా ప్రకటించే చర్యను సోవియట్ యూనియన్ బలపరుస్తుంది; 1986 చివరిలో దీనికి సంబంధించి కుదిరిన సంధిపట్ల తన హర్షాన్ని ప్రకటించింది; సంధి అమలు జరిగేటట్టు చూడవలసిందిగా అన్ని అణ్వస్త్ర రాజ్యాలకూ విజ్ఞప్తి చేసింది

ఆగ్నేయ ఆసియా, కొరియా ద్వీపకల్పంలో యిటువంటి మండలాలను ఏర్పాటు చేసే ఆలోచనపట్ల శ్రద్ధవహించడం అవసరం అనే ప్రతిపాదనలను సోవియట్ యూని యన్ బలపరుస్తుంది.

వ్లాదివస్తోక్‌లో ప్రతిపాదించిన కార్యక్రమంలోని మూడవ అంశం : పసిఫిక్ ప్రాంతంలో నౌకాదళాలు ముఖ్యంగా అణ్వాయుధాలను రవాణాచేసే నౌకల కార్యకలాపా లను తగ్గించాలని సోవియట్ యూనియన్ విజ్ఞప్తి చేస్తోంది. ప్రత్యేకించి పసిఫిక్ ప్రాంతంలోని కొన్నిచోట్ల జలాంతర్గామి విధ్వంసక కార్యకలాపాలను విసర్జించడం పట్ల ఒక ఒప్పందానికి రావాలని సూచించడం జరిగింది సంఘర్షణ పరిస్థితులు తల ఎత్తడానికి అవకాశాలు ఎక్కువగావున్న ప్రాంతాల్లో నౌకాదళాల కార్యకలాపాలను తగ్గించాలని, నౌకాయానం ఎక్కువగా జరిగే మండలాలకు విశ్వాస సంవర్ధక చర్యలను విస్తరించాలని సోవియట్ యూనియన్ ఎంతో దీర్ఘకాలంగా విజ్ఞప్తి చేస్తూ వుంది. అంతేకాదు, హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా చేయడానికి సంబంధించి సంభాషణలను పునరుద్ధరించడానికి సోవియట్ యూనియన్ తన సంసిద్ధతను వ్యక్తం చేసింది.

వ్లాదివస్తోక్‌లో పేర్కొన్న కార్యక్రమంలోని నాలుగవ అంశం : ఆసియాలో సాయుధదళాల, సాంప్రదాయక ఆయుధాలను వమూలంగా తగ్గించడానికి సంబంధించి నది. ఈ సమస్యను క్రమక్రమంగా, దశలవారీగా, ఏదో ఒక ప్రాంతం నుంచి ఉదాహర ణకు దూరప్రాచ్యంనుంచి పరిష్కరించాలని సోవియట్ యూనియన్ సూచించింది. ఉదాహరణకు మంగోలియాలో వున్న సోవియట్ దళాలలో అధిక భాగాన్ని ఉపసంహ రించే అవకాశాన్ని మాస్కో, ఉలన్‌బతార్ పరిశీలిస్తున్నాయి. భూసైన్యాల స్థాయిని పరస్పర తగ్గింపుకు దారితీసే చర్యల గురించి చైనాతో చర్చించడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా వుంది.

ఆసియాలో, పసిఫిక్‌లో పరిస్థితిని మెరుగుపర్చడానికి జరపవలసిన కృషికి సంబంధించి, విశ్వాస సంవర్ధక చర్యలపై యీ ప్రాంతంలో బలప్రయోగ విసర్జనపై ఆచరణాత్మక సంప్రదింపులు జరపడం; 5 సంవత్సరాల క్రితం, దూర ప్రాచ్యంలో విశ్వాస సంవర్ధక చర్యలపై చర్చలు జరపాలని సోవియట్ యూనియన్ ప్రతిపాదిం చింది. ఈ ప్రాంతంలో అన్ని దేశాల సమిష్టి భాగస్వామ్యం అవసరంలేదని పేర్కొ నడం జరిగింది. ఎందుచేతనంటే యీ లక్ష్యాన్ని చేరుకోవడానికి ద్విపక్ష ప్రాతిపదికపై కూడా కృషి జరపడం సాధ్యం. ఉదాహరణకు, పసిఫిక్‌లో సముద్ర రవాణా మార్గాల భద్రతను పెంచే, అంతర్జాతీయ దౌర్జన్య వాదాన్ని లేకుండా చేసే తక్కువ జటిలమైన

చర్యలతో ప్రారంభించవచ్చునని వ్లాడి వోస్టోక్‌లో సూచించారు. ఇటువంటి చర్యలు ప్రత్యేకించి చాలా అవశ్యకం.

శాంతి, భద్రతలను పెంపొందించడంలో సహకరించవలసిందిగా ఆసియా-పసిఫిక్ ప్రాంత దేశాలకు సోవియట్ యూనియన్ విజ్ఞప్తి చేస్తోంది.

సోవియట్ ప్రతిపాదనలు, ఇతరదేశాలు, సోషలిస్టు దేశాలు ముందుకు తెచ్చిన శాంతి ప్రతిపాదనల సమ్మేళనమే ఆసియా దేశాల వాస్తవ అనుభవం తోడైన యీ ప్రతిపాదనలవల్ల ఆసియా, పసిఫిక్ ప్రాంతంలో, ప్రపంచంలో మామూలు పరిస్థితులు నెలకొనే క్రమంలో భాగంగా, శాంతి భద్రతల అన్వేషణలో సమాన ప్రాతిపదికపై కృషి చేయడానికి వీలవుతుంది.

సోవియట్ యూనియన్ అభిప్రాయం ప్రకారం ఆసియాలో శాంతి-భద్రతలకోసం మార్గాలఅన్వేషణ ప్రపంచమంతటా శాంతి-భద్రతలకోసం సాగే పోరాటంతో సన్నిహితంగా ముడిపడివుంది; ఎందుచేతనంటే శాంతి అవిభాజ్యమైనది, సమగ్రమైనది, పరస్పర సంబంధం గలదీను. ఒక సర్వవ్యాపిత అంతర్జాతీయ భద్రతా వ్యవస్థ భావనను ప్రతిపాదిస్తూ యిది అన్నిదేశాల ప్రయోజనాలకు అనుగుణంగా వుంటుందని, దీని అమలుకు అన్ని దేశాలూ దోహదం కూర్చగలవని సోవియట్ యూనియన్ భావిస్తోంది.

ఈ భావన అంతస్సారం ఏమిటి? ఏ ఆయుధాలు గాని, ఏ సైనిక వ్యూహాత్మక వ్యవస్థలుగాని యీ అణుయుగంలో ఎవరి భద్రతకు హామీ కల్పించలేవని సోవియట్ యూనియన్ భావిస్తోంది. ఈ సమస్య రాజకీయ పద్ధతుల ద్వారా మాత్రమే పరిష్కారం కాగలదు. అగ్రరాజ్యాల మధ్య వుండే సంబంధాల వైఖరినుంచి సోవియట్ యూనియన్ ప్రపంచాన్ని పరికించదు. దాని అభిప్రాయంలో యీనాడు భద్రత అంటే అన్ని దేశాలకూ భద్రత అని అర్థం.

ఇటువంటి అంతర్జాతీయ భద్రతా వ్యవస్థకు ప్రాతిపదిక ఏమిటి?

ఇక్కడ యుద్ధ వ్యతిరేక చర్యలు అత్యంత ప్రాధాన్యంగల విషయమని వేరే చెప్పనవసరంలేము. ఈ కింది చర్యలు అత్యంత మౌలిక ప్రాధాన్యంగల విషయాలని సోవియట్‌యూనియన్ భావిస్తోంది: పరస్పర సంబంధాలలోనూ, తృతీయ దేశాలతో సంబంధాల విషయంలోనూ అణ్వస్త్ర రాజ్యాలు అణు యుద్ధాన్ని, సాంప్రదాయక యుద్ధాన్ని విసర్జించాలి; దూర రోదసిలో ఆయుధ పోటీని నిరోధించాలి, అన్ని అణ్వస్త్ర పాటవ పరీక్షలను అంతమొందించడం. వాటి సంపూర్ణ నిర్మూలన. రసాయనిక ఆయుధాలపై నిషేధం. వాటి నిర్మూలన. నిశ్చితమైన నియంత్రణలో దేశాల సైనిక స్తోమతలను సబబైన స్థాయికి తగ్గించడం; సైనిక బృందాలను రద్దు చేయడం; ఆ దిశలో

చర్యగా వీటి విస్తరణను విసర్జించడం. కొత్తవాటిని ఏర్పాటు చేయకుండా వుండటం. సైనిక బడ్జెట్‌ను సరైన నిష్పత్తిలో, సమతూకంలో తగ్గించడం.

అయితే సర్వవ్యాపిత అంతర్జాతీయ భద్రత వ్యవస్థ స్థాపన. సైనిక ఉద్రిక్తతో ఉపశమనాన్ని సాధించడానికి ఉద్దేశించిన చర్యలు తీసుకున్నంతమాత్రాన సరిపోదు. ఇటువంటి చర్యలకు, రాజకీయ, ఆర్థిక, మానవతావాద రంగాలలో తగిన చర్యలను జోడించాలి.

1986 నవంబర్‌లో జరిగిన ఉన్నతస్థాయి సోవియట్ - భారత సంభాషణలు, ఉభయ దేశాల మధ్య సంబంధాల అభివృద్ధిలో ఒక చారిత్రక ఘట్టమయ్యాయి

సి. పి. యస్ యు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మిహయీల్ గోర్బచేవ్, భారత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీల మధ్య సంభాషణలు. న్యూఢిల్లీలో సంతకాలు చేసిన పత్రాలు, యీ రెండు మహత్తర శాంతికాముక దేశాల మధ్య ద్విపక్ష సంబంధాలకే కాక, ప్రపంచ వ్యవహారాల్లో కూడా సహకారం పెంపొందడానికి, పటిష్ఠం కావడానికి గొప్ప దోహదం కూర్చాయి.

ఢిల్లీ సంభాషణలు ప్రపంచమంతటా యింకా ప్రతిధ్వనిస్తూనే వున్నాయి: అనేక దేశాలను, ప్రజలను ఆకర్షిస్తూనే వున్నాయి ఇది పూర్తిగా సహజమే. సోవియట్-భారత సంబంధాలు. భిన్న వ్యవస్థలకు చెందిన దేశాల మధ్య సంబంధాలకు ఒక దిక్సూచి వంటిది అటువంటి దేశాల మధ్య శాంతియుత సహజీవన సూత్రాలను ఆచరణలో పెట్టడంలో అవి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలిచాయి ఇది ఒక అపూర్వమైన, ఆకర్షణీయమైన. లాభదాయకమైన ఉదాహరణ

రాజకీయ రంగంలో న్యూఢిల్లీలో జరిగిన సంభాషణలు అనేక సమస్యలపై ఉభయదేశాల వైఖరులు ఒకే విధంగా వున్నాయి లేదా సన్నిహితంగా వున్నాయని ధ్రువీకరించాయి. సోవియట్ యూనియన్, భారత దేశాలు రెండూ అతి పెద్ద ఆసియా రాజ్యాలు కావడంచేత, ఆసియాలోనూ, పరిసర ప్రాంతాలలోనూ శాంతి, సుస్థిరతలకు హామీ కల్పించే పద్ధతుల అన్వేషణపట్ల ఎక్కువ శ్రద్ధ కనపరుస్తాయి.

న్యూఢిల్లీలో మిహయీల్ గోర్బచేవ్ చేసిన ప్రకటన వ్లాదిఓస్తోక్‌లో ముందుకు తెచ్చిన ప్రతిపాదనలను. 1985 మే నెలలో శ్రీ రాజీవ్‌గాంధీ సోవియట్ యూనియన్ పర్యటన సమయంలో చేసిన ప్రతిపాదనలను పునరుద్ఘాటించాయి. అదే సమయంలో సువిశాలమైన, అధిక జనసాంద్రతగల ప్రాంతంలో ఎదురవుతున్న సమస్యలకు రెడీమేడ్ పరిష్కారాలు ఏమీ లేవని ఉద్ఘాటించడం జరిగింది. వ్లాదిఓస్తోక్ ప్రతిపాదన మౌలికంగా ఒక సంయుక్తంగా అన్వేషణ జరపడానికి ఒక ఆహ్వానం. అయితే యూరప్ అనుభవాన్ని ఆసియాలో యాంత్రికంగా విస్తరించడం కాదు దీని అర్థం. హెల్సింకి ఒప్పం

దాలను. ఆసియా ప్రజలే స్వయంగా రూపొందించిన వాటితోసహా కొన్ని సూత్రాలను పరిగణనలోకి తీసుకుంటూ యీ లక్ష్యాన్ని ఆచరణలో పెట్టాలి. వీటిలో పంచశీల సూత్రాలు, పది బాండుంగు సూత్రాలు. 40 సంవత్సరాలక్రితం ఢిల్లీలో జరిగిన ఆసియా మహాసభ అనుభవం వున్నాయి ఆ మహాసభలో సంయుక్త కృషి ద్వారా ఆసియా దేశాల స్వాతంత్ర్యం, భద్రతకు హామీ కల్పించే భావనను మొట్టమొదటిసారిగా జవహర్లాల్ నెహ్రూ రూపొందించారు ఈ భావన యీనాటికీ సామయికంగానే వుంది. ఆసియాలో తన భూభాగం మూడో వంతువున్న సోవియట్ యూనియన్‌కు ఆసియాలో శాంతి భావనపట్ల ఎంతో ఉమ్మడి ఆసక్తి వుంది; భారతదేశానికి, మిగతా పెద్ద, చిన్న ఆసియా దేశాలకు కూడా ఎంతో ఆసక్తి వుంది సోవియట్ - భారత సంయుక్త ప్రకటన విజ్ఞప్తి యిదే: "ఆసియా ఖండంలో, దాని పరిసర ప్రాంతాల్లో రాజకీయ వాతావరణాన్ని మెరుగుపర్చవలసిన ఆవశ్యకతను, శాశ్వత శాంతికి, సుస్థిరతకు, ఆర్థిక సహకారాభివృద్ధికి హామీ కల్పించే మార్గాల అన్వేషణ ఆవశ్యకతను ఉభయ పక్షాలు గుర్తించాయి. ఈదిశలో ప్రగతిని, క్రమక్రమంగా ప్రత్యేకించి సాధారణ పరిస్థితిని నెలకొల్పడం ద్వారా, విశ్వాస పరిస్థితులను సృష్టించడంద్వారా, ద్విపక్ష, ప్రాంతీయ స్థాయిల్లో నిర్మాణాత్మక సహకారాన్ని పెంపొందించడంద్వారా సాధించవచ్చు."

సి. పి. యస్. యు. కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి తన వ్లాడివోస్తాక్ ప్రసంగంలో పేర్కొన్న పంచశీల సూత్రాలు, బాండుంగ్ మహాసభ, మొత్తం అలీనోద్యమం ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో జటిలమైన, నిర్దిష్టమైన శాంతి, సుస్థిరతల సమస్యల పరిష్కారమార్గాలకు సైద్ధాంతిక, రాజకీయ ప్రాతిపదికలను నెలకొల్పుతాయని భారతదేశ ప్రధాని భావిస్తున్నారు.

మిహయీల్ గోర్బచెవ్ పార్లమెంట్ నుద్దేశించి చేసిన ప్రకటనలో హిందూ మహాసముద్రాన్ని సైనికీకరణ ఆసియాలోను, వెలుపలా సాధారణ పరిస్థితులు నెలకొనడానికి దోహదం కూర్చగలదు. హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా మార్చడానికి కృషిని మరింత ముమ్మరం చేయడానికి మిహయీల్ గోర్బచెవ్ కొత్త ప్రతిపాదనలు చేశారు.

మొదటిది, శాశ్వత ప్రాతిపదికపై హిందూ మహాసముద్రంలో యుద్ధ నౌకలు వున్న అమెరికాతో, యితర తీరస్థేతర దేశాలతో నౌకావళాలను, వాటి కార్యకలాపాలను గణనీయంగా తగ్గించడంపై సంభాషణలు జరపడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా వుంది. రెండవది, ఆసియాకు, హిందూ మహాసముద్రం, పసిఫిక్ మహాసముద్ర పరిసర ప్రాంతాలకు సంబంధించి సైనిక రంగంలో విశ్వాస సంవర్థక చర్యలకు సంబంధించి అమెరికాతో యిందుకు సంబంధించిన యితర ఆసియా దేశాలతో

15వ శతాబ్దంలో కలినిన్ నగరంలో నివసించిన వర్తకుడు అఫనాసి నికితిన్ స్మారక చిహ్నం. మూడు సముద్రాలను దాటి ప్రయాణం పేరుతో నికితిన్ తన భారతదేశ యాత్రానుభవాలను రచించాడు.

1955లో జవహర్‌లాల్‌నెహ్రూ సోవియట్ యూనియన్‌లో తొలిసారిగా. స్నేహయాత్ర జరిపా
చిత్రంలో : వోల్గోగ్రాడ్ నగరంలోని మమయేవ్ పర్వతంపై నాజు జర్మనీకి వ్యతిరేకంగా జరి
యుద్ధంలో సోవియట్ సైనికుల అపూర్వ ధైర్య సాహసాలకు ఆ పర్వతం ఒక చిహ్నమైంది

1955లో జవహర్‌లాల్‌నెహ్రూ, ఇందిరాగాంధీ సోవియట్ యూనియన్‌లో పర్యటించినప్
మాస్కోవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు చిత్రంలో శాస్త్రవేత్తలతో సమావేశం.



విశ్వవిద్యాలయంలో సోవియట్ - స్నేహ మైత్రి సమావేశంలో నెహ్రూ.



వియట్ యూనియన్ సందర్శన ముగిసినప్పుడు నెహ్రూకు ఒక మేలుజాతి అశ్వాన్ని భారత
ంలోని సోవియట్ రాయబారి ఎమ్. మెన్షికొవ్ నెహ్రూకు బహూకరిస్తున్న దృశ్యం.

న్యూఢిల్లీ దేశభక్త మహా యుద్ధవీరుడు మార్షల్ ఝుకోవ్‌తో నెహ్రూ సంభాషణ.



1982 లెనిన్ మసోలియంవద్ద శ్రీమతి ఇందిరాగాంధీ.

మాస్కోలోని జవహర్‌లాల్ చౌక్‌లో ఒక శిలా ఫలకం. "జవహర్‌లాల్ నెహ్రూ చౌకు" భారతదేశ విశిష్ట రాజకీయ వ్యక్తి. రాజ్యాంగ వ్యవహర్త. సోవియట్ దేశ మహత్తర మిత్రుడు అయిన జవహర్‌లాల్‌నెహ్రూ గౌరవార్థం 1982లో యీ చౌకుకు ఆయన పేరు పెట్టడం జరిగింది" అని దాని మీద రాసివుంది

1985 మే 22 మాస్కోలోని క్రెమ్లిన్ సోవియట్ యూనియన్‌లో భారత ప్రధాని స్నేహ పూర్వక అధికార యాత్ర అనంతరం మిహాయిల్ గోర్బచేవ్, రాజీవ్‌గాంధీ సంయుక్త పత్రాలపై సంతకాలు చేసిన అనంతరం.



1986 సి.పి యస్.యు. కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మిహాయిల్ గోర్బచేవ్ ఢిల్లీ విమానాశ్రయంలో అడుగు పెట్టినప్పుడు ఆయనకు ఘన స్వాగతం లభించింది.

పత్రికా విలేకర్ల సమావేశంలో

ఇందిరాగాంధీ మ్యూజియంలో మిహాయిల్ గోర్బచేవ్



మిహాయిల్ గోర్బచేవ్, రాజీవ్‌గాంధీల ఆంతరంగిక సంభాషణ



భిలాయ్‌లో ఉక్కు తయారీ విభాగాలు



భిలాయ్ ఇనుము, ఉక్కు కర్మాగారంలో రోలింగ్ మిల్

భిలాయ్‌లో భారతదేశానికి చెందిన రోలింగ్‌మిల్ ఆపరేటర్లు. సోవియట్ నిపుణుడు



భిలాయ్ కర్మాగారం అనేక డజన్ల రకాల వస్తువులను ఉత్పత్తి చేస్తోంది.

రాంచీ భారీ ఇంజనీరింగ్ వర్క్సులోని ఒక కర్మాగారం



బొకారో ఇనుము - ఉక్కు కర్మాగార భవనము



బొకారోలో కోకింగ్ రసాయన సముదాయం



సోవియట్ సహాయముతో దుర్గా
పూర్‌లో నిర్మాణమైన మైనింగ్
పరికరాల కర్మాగారం



హర్‌ద్వార్‌లో సోవియట్ సహాయంతో నిర్మాణమైన భారీ విద్యుత్ ఇంజనీరింగ్ పరికరాల కర్మాగార విభాగాలు

సోవియట్ నిపుణు [illegible] భారతీయ నిపుణులతో

సోవియట్ సహాయంతో నిర్మాణమైన కొయాలీ చమురు శుద్ధి కర్మాగారం



దక్షిణ ఆసియాలో మధుర చమురు శుద్ధి కర్మాగారం చాలా పెద్దది. ఇది సోవియట్ సహాయంతో నిర్మాణ మవుతుంది.





భాక్రానంగల్ జలవిద్యుత్ కేంద్రం

సోవియట్ సహాయముతో నిర్మాణమైన నైవేలీ థర్మల్ కర్మాగార నియంత్రణ ఫలకంవద్ద



భారతదేశంలో "నల్ల బంగారాన్ని" కనుగొన్న సోవియట్ చమురు నిపుణులు కలకత్తా వద్ద చమురు బావిని త్రవ్విన దృశ్యం

ఇవాంతియేవ్కా జౌళిమిల్లులో భారతీయ అతిథులు

కలకత్తాలో తేయాకు వేలంపాటలో సోవియట్, భారతదేశాల నిపుణులు



హూంత్‌గవ్ వ్యవసాయ క్షేత్రంలో సోవియట్ పంటకోతల యంత్రాలు

సోవియట్ యంత్రాలను
నడపడంలో భారతదేశ
వ్యవసాయదారులు
సిద్ధహస్తులయ్యారు



భారతదేశ తొలి కృత్రిమ భూఉపగ్రహం ఆర్యభట్‌ను రూపొందించిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లతో ఇందిరాగాంధీ 1975లో సోవియట్ రాకెట్ ప్రయోగ కేంద్రంనుంచి సోవియట్ రాకెట్ సహాయంతోఆర్యభట్‌ను అంతరిక్షంలోకి ప్రయోగించారు.





'రష్య సోదరులు శాల్యూట్-11 రోదసి నౌక సిబ్బంది. భారతదేశ వ్యోమగామి రాకేశ్‌శర్మ, కమాండర్ మలిషెవ్, ఫ్లైట్ ఇంజనీర్ జి. స్ట్రెకలోవ్

మాస్కో సమీపంలోని జ్వెజ్డ్నీ గరోడక్‌ను ఇందిరాగాంధీ సందర్శించినప్పుడు. చిత్రంలో ఇందిరాగాంధీ భారతీయ వ్యోమగాములు రాకేశ్‌శర్మ, రవీష్ మల్హోత్ర.

ప్రఖ్యాత చిత్రకారుడు రోరిక్ భారత-సోవియట్ మైత్రి కార్యకర్త



న్యూఢిల్లీలోని స్ప్రింగ్ డేల్స్ పాఠశాలలో రష్యన్ భాషా తరగతులు

సోవియట్ యూనియన్, భారతదేశాల్లో తరచుగా ఉభయదేశాల జాతీయ ప్రదర్శనలు జరుగుతుంటాయి. చిత్రంలో మాస్కోలో సోవియట్ యూనియన్ జాతీయ ఆర్థిక విజయాల ప్రదర్శనశాలలో గుజరాత్ రాష్ట్ర ప్రదర్శన విభాగం

కలకత్తా సమీపంలోని మేచ్నలో పుస్తక ప్రదర్శన. నాజీ జర్మనీపై విజయ 40వ వార్షికోత్సవం సందర్భంగా యీ ప్రదర్శన ఏర్పాటు అయింది

మాస్కోలో రామాయణాన్ని నాటకంగా గత 30 సంవత్సరాలుగా ప్రదర్శిస్తున్నారు
చిత్రంలో : నటీనటులతో జవహర్‌లాల్ నెహ్రూ.

ఉజ్బెక్ రంగస్థలంపై భారతీయ నాట్యకారుల ప్రదర్శన



మాస్కోలో సోవియట్, భారత కళాకారుల చిత్రాల ప్రదర్శన

ఒక రష్యన్ బాలిక
భారతీయ నృత్యాన్ని
ప్రదర్శిస్తున్న దృశ్యం



మాస్కోలోని ప్రాచ్యకళా వస్తునిలయంలో

సోవియట్ యూనియన్‌లో భారతీయ వాడకం సరుకులు ఎంతో ప్రాచుర్యం పొందాయి
చిత్రంలో : మాస్కోలోని గంగ దుకాణంలో

సోవియట్ నాయకుని పర్యటన సందర్భంగా భారతీయులు సోవియట్-భారత దేశాల జెండాలతో స్వాగతం చెబుతున్న దృశ్యం

మైత్రి చిహ్నంగా ఒక మొక్కను నాటుతున్న దృశ్యం

సంభాషణలు జరపడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా వుంది; హిందూ మహా సముద్ర జలాలను వినియోగించుకొంటున్న దేశాలన్నింటితో సముద్ర మార్గాల భద్రత, శమ ప్రకృతి వనరులపై తీరదేశాల సర్వం సహాధికారంపై సంభాషణలు జరపడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా వుంది; హిందూ మహాసముద్ర ప్రాంతంపై విమాన రాకపోకలకు బహుపక్ష భద్రత ఒప్పందాన్ని రూపొందించడంలో, సముద్ర, విమాన మార్గాల్లో దౌర్జన్యవాదాన్ని అరికట్టే అంతర్జాతీయ సభలో పాల్గొనడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా వుంది, సోవియట్ యూనియన్ యీ ఆలోచనలను ప్రతిపాదిస్తూనే యిందుకు సంబంధించిన ఏ యితర ప్రతిపాదనలైనాసరే పరిశీలించడానికి సిద్ధంగా వుంది.

సోవియట్ నాయకుని భారతదేశ పర్యటన ప్రాధాన్యం ద్విపక్ష సంబంధాల, ప్రాంతీయ సమస్యల పరిధిని మించి వుంది.

"మన దేశాల ప్రజల పట్లేకాక, అన్ని దేశాల ప్రజలపట్ల, యావత్తు ప్రపంచం పట్ల యీనాడు మనం మన బాధ్యతను గుర్తిస్తున్నాము; మనం అనుసరిస్తున్న విధానం, సంయుక్తంగాను, స్వతంత్రంగానూ మనం తీసుకోబోయే చర్యలు శాంతి పటిష్టత ప్రయోజనాలకు, అణుయుద్ధ నివారణ ప్రయోజనాలకు అనుగుణంగా వుండ గలదు"

సోవియట్-భారత సహకారం వంటి అంశం, బ్రహ్మాండమైన అంతర్జాతీయ ప్రాధాన్యంగల ఒక శక్తివంతమైన అంశం, యీ స్థితిలో ప్రపంచంలో యింకా మహత్తరమైన పాత్ర వహించాలని సోవియట్ నాయకులు అభిప్రాయపడ్డారు న్యూఢిల్లీ సమావేశం, దాని ఫలితాలు దీనికి ఒక ప్రస్ఫుట దృష్టాంతం

అణ్వస్త్రరహిత, హింసారహిత ప్రపంచానికి సంబంధించిన ఢిల్లీ ప్రకటన యీ సందర్భంగా ఒక చరిత్రాత్మక ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

"అణ్వస్త్ర భయోత్పాతానికి, నిస్పృహకు బందీ కావడంకన్న మేలైన పరిస్థితికి మానవాళి అర్హులు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితిని మార్చడం అవసరం. అణ్వస్త్ర రహిత ప్రపంచాన్ని, హింస, ద్వేషం, భయం, అనుమానంలేని ప్రపంచాన్ని నిర్మించడం అవసరం అని ఢిల్లీ ప్రకటన తెలియజేస్తోంది ఈ ఉదాత్త లక్ష్యాన్ని సాధించడానికి భారత-సోవియట్ ప్రజలు ఏ సూత్రాలు కీలకమైనవని భావిస్తున్నారు? వీటిలో కొన్ని యీ దిగువ వున్నాయి.

— శాంతియుత సహజీవనం అంతర్జాతీయ సంబంధాల్లో ఒక సార్వత్రిక ప్రమాణం కావాలి;
— మానవ జీవితం పరమోన్నతమైనదిగా గుర్తించాలి.
— అహింస సాముదాయిక జీవితానికి ప్రాతిపదిక కావాలి;

— ప్రతి దేశానికి రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యానికిగల హక్కును గుర్తించి, గౌర వించాలి. వగైరా.

ఆ ప్రపంచంలో అణ్వాయుధాలు యింకా నిర్మూలన కాలేదు; యీ ఆయుధాల వినియోగాన్ని నిషేధిస్తూ లేదా వాటిని వినియోగిస్తామని బెదిరించడాన్ని నిషేధిస్తూ ఒక అంతర్జాతీయ సమావేశాన్ని తక్షణం జరపాలని సోవియట్ యూనియన్, భారతదేశాలు ప్రతిపాదించాయి.

ఢిల్లీ ప్రకటనలో ప్రస్తావించిన తీర్మానానికి ప్రత్యేక ప్రాధాన్యం వుంది అది యిలా పేర్కొంటోంది: "అణ్వస్త్ర రహిత, హింసా రహిత ప్రపంచం. నిరాయుధీకరణ కోసం నిర్దిష్టమైన, తక్షణ కార్యాచరణ అవసరమని తెలియజేస్తోంది "

ఢిల్లీ ప్రకటన కార్యాచరణకు ఒక పిలుపు; అటువంటి కార్యాచరణకు ఒక నిర్దిష్ట ఉదాహరణ ఒక నూతన రాజకీయ ఆలోచనా రీతిని తెలియజేసే ఒక అపూర్వ మైన పత్రం యిది; అణుయుగానికి యిది అనుగుణమైనది. ఒక వెయ్యి మిలియన్ల ప్రజల తరఫున యీ ప్రకటన మానవాళికి ఉద్దేశించిన ఒక విజ్ఞప్తి; శాంతి స్తోమతమ క్రియాశీలం చేసే ఒక శక్తివంతమైన ప్రోత్సాహం; శాంతి ఆశయం కోసం కృషిచేసే సోషలిస్టు దేశాల, అలీన దేశాల, ఢిల్లీ ఆరుదేశాలు, అన్ని శక్తుల, రాజకీయ పార్టీల, పౌర సంస్థల కృషిని యిది సమైక్యం చేస్తుంది. అన్ని ఖండాలలోని శాంతి శక్తులలో ఒక ఉత్సాహ వెల్లువను యిది సృష్టించింది; యిది విస్తృతమైన, సార్వత్రిక శాంతి కార్యాచరణ కార్యక్రమం; యీ కార్యక్రమంతోనే సోవియట్ యూనియన్, భారత దేశాలు ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశాయి. వీటి సహకారం యీ లక్ష్య సాధనకు జరుపుతున్న కృషికి ఒక నిర్దిష్ట దోహదం. ఇక నిర్ణయించవలసినది ప్రజలే; ఎందు చేతనంటే అంతిమంగా నిర్ణయించవలసినది వారే కాబట్టి. దీనిని దృష్టిలో పెట్టుకొని మాస్కో, ఢిల్లీ యిలా ప్రకటించాయి. "తక్షణ, నిర్ణయాత్మకమైన కార్యాచరణకు ఇదే తరుణం.

శాంతి, అభివృద్ధి, మానవాళి భవితవ్యానికి యివే కీలకం. "మాకు శాంతి కావాలి. ఎందుకంటే మేము మరొక యుద్ధాన్ని - దారిద్ర్యంపై, వ్యాధులపై, అజ్ఞానంపై యుద్ధాన్ని చేయవలసి వుంది" [1] అని ఇందిరాగాంధీ ఒకసారి చెప్పారు. నిజమైన వలస నిర్మూలనకు, ఆర్థిక, సామాజిక పునర్నిర్మాణానికి పోరాటం జరపడం వర్ధమాన దేశాలకు కీలక సమస్య అని సోవియట్ యూనియన్‌లో అవగాహన అయింది. సమాన అంతర్జా తీయ ఆర్థిక సంబంధాల స్థాపన, నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ గురించి అంతర్జా

1. ఇందిరాగాంధీ సత్యం, మాస్కో న్యూస్. నెం. 43, 1985 పుట. 3.

తీయ స్థాయిలో వి స్తృతంగా చర్చించవలసిన విషయాలు. ఇటువంటి వ్యవస్థ నెలకొల్పా లన్న అలీన దేశాల డిమాండ్‌ను సోవియట్ యూనియన్ బలపరుస్తోంది.

వర్ధమానదేశాల్లో ఆర్థిక వెనుకబాటుతనానికి కారణాలు వాటి వలసవాద వార సత్వంలో మాత్రమే లేవు. వలసవాదం నశించిపోయింది. కానీ యింకా వలసవాదులు వుండటమే. వర్ధమానదేశాల్లో అధికభాగం ఆర్థికంగా పెట్టుబడిదారీ వ్యవస్థకు కట్టుబడి వున్నాయి. పెట్టుబడిదారీ రాజ్యాలకు వాటి రుణాలు ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది.

పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాలకు. వర్ధమాన దేశాలకూ మధ్య ఆర్థిక సంబం ధాల్లో దీనికి కారణం కనిపిస్తోంది ఈ వ్యవస్థను మార్చాలని పాశ్చాత్యదేశాలు ఏమీ తొందరపడటం లేదు ఈ దేశాలను అవి ముడిపదార్థాలకు మూలాధారంగా, లాభాలను ఆర్జించడానికి సాధనాలుగా పరిగణిస్తున్నాయి

పూర్వపు వలస దేశాల. అర్థవలస దేశాల ఆర్థిక పరిస్థితికి సోషలిస్టు దేశాలు ఏవిధంగానూ కారణం కావు; చారిత్రకంగా బాధ్యత వహించడంలేదు; వర్ధమాన దేశా లతో ప్రాథమికంగా భిన్నమైన ప్రాతిపదికపై యీ దేశాల సంబంధాలను నెరపు తున్నాయి. సమానత్వం, పరస్పర యుద్ధం మార్గదర్శకంగా సోషలిస్టు దేశాలు వర్ధ మాన దేశాల సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి సాయపడుతున్నాయి. నవ స్వతంత్ర దేశాలలో సి ఎమ్ ఇ. ఎ. సభ్య దేశాల భాగస్వామ్యంతో 6000 లకు పైగా పారిశ్రామిక వదుపాయాలు నిర్మాణమయ్యాయి; లక్షలాదిమంది నిపుణులు శిక్షణ పొందారు. ప్రస్తుతం 100,000 మంది నవస్వతంత్ర దేశాలకు చెందిన విద్యార్థులు సి. ఎమ్. ఇ. ఎ దేశాల కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో, సెకండరీ పాఠశాలలో చదువుకొంటున్నారు నిర్మాణం పూర్తి అయిన ప్రాజెక్టులన్నీ వర్ధమాన దేశాలకు చెందినవే

ప్రస్తుతం ఆయుధ పోటీపై దుబారా చేస్తున్న పాదార్థిక వనరుల విడుదల, మాన వుని సృజనాత్మక స్ఫోటకలకు పూర్తి అవకాశం యివ్వడం - ప్రజలను సమైక్యపర్చి, మన కాలపు దేశాల విధానాన్ని నిర్ణయించేవి యివే. అయితే వీటిని సాధించడానికి సైనికవాదశక్తులను నిరోధించడం అవసరం.

ప్రపంచ వ్యవహారాల్లో మంచికి మార్పులు తీసుకు రావలసిన అవసరాన్ని సోష లిస్టు, వర్ధమాన దేశాలు గుర్తించాయి. ఈనాటి కీలక సమస్యల పరిష్కారం యిటు వంటి మార్పుపైన ఆధారపడి వుంటుందని అవి గ్రహించాయి. 2001 వ సంవత్సరం నాటికి అణ్వాయుధాల సంపూర్ణ, సార్వత్రిక నిర్మూలన కార్యక్రమాన్ని వర్ధమాన దేశాల్లో అధికభాగం గట్టిగా బలపరుస్తున్నాయి. ఇది ఎంతో ఉత్తేజపూరితంగా వున్నట్టు భారత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అభివర్ణించారు.

సోవియట్ యూనియన్ యీ నిర్దిష్ట, అర్థవంతమైన కార్యక్రమాన్ని యావత్తు ప్రపంచానికి విజ్ఞప్తి చేసింది; యిది అనేక దేశాల ఆకాంక్షలకు అనుగుణంగా ఉండటం చేత వాటి తోడ్పాటు లభించగలదని భావిస్తోంది.

నిరాయుధీకరణకు 15 సంవత్సరాల కార్యక్రమాన్ని రూపొందించిన మాస్కో యీ మార్గంలో ఆమోదించిన ప్రతి చర్యా దేశాలకు అధిక భద్రతను సమకూర్చడమే కాదు. ప్రజల జీవితాన్ని మెరుగుపర్చడానికి, అభివృద్ధికి ఎక్కువ నిధుల్ని మళ్ళించ డానికి వీలుకాగలదని భావిస్తోంది నిరాయుధీకరణ క్రమంలో విడుదల చేయబోయే 10 శాతం ధనాన్ని వర్ధమాన దేశాల అవసరాలకు వినియోగించాలని అనేక సంవత్సరాల క్రితం సోవియట్ యూనియన్ ప్రతిపాదించింది సోవియట్ చొరవ యీ ప్రతిపాదనను అమలు జరిపడానికి, తక్షణ ప్రపంచ సమస్యల పరిష్కారానికి, ఆర్థిక వెనుకబాటు తనాన్ని, ఆకలిని, దారిద్ర్యాన్ని, చివరగా, నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ సమస్యను ప్రత్యక్షంగా పరిష్కరించడానికి, వర్థమానదేశాల రుణాల సమస్యను పరిష్కరించడానికి సోవియట్ ప్రతిపాదన వీలు కల్పిస్తుంది. జనవరి 15 ప్రకటన తెలియచేసి నట్టుగా "ట్రిలియన్-డాలర్ విదేశీ రుణం వురితాడు యీనాడు దజన్లకొలదీ దేశాల యావత్తు కంఠాల గొంతు బిగిస్తోంది ఇది ఆయుధ పోటీ ప్రత్యక్ష పర్యవసానమే "

సామాజిక, జాతీయ విమోచనకోసం, నిజమైన స్వాతంత్ర్యకోసం పోరాటం అంత కంతకూ ఎక్కువగా శాంతికోసం, నిజమైన నిరాయుధీకరణకోసం, అణుమారణహోమం నివారణకోసం సాగుతున్న పోరాటంతో సన్నిహితంగా ముడిపడివుంది.

1985 ఆకురాలు కాలంలో, సోఫియాలో వార్సా సంధి రాజ్యాలు "అణ్వస్త్ర ముప్పును నివారించడానికి, యూరప్, ప్రపంచ వ్యవహారాల్లో మంచికి మార్పు తేవ డానికి ' పేరుతో ఒక ప్రకటనను ఆమోదించాయి.

"ఆ ఉద్యమ స్వాతంత్ర్యాన్ని పూర్తిగా గౌరవిస్తూ, యిది ఆధారపడిన సూత్రా లను గౌరవిస్తూ, సమావేశంలో ప్రాతినిధ్యం వహించిన సోషలిస్టుదేశాలు, యుద్ధ ప్రమాదాన్ని నిర్మూలించేందుకు, శాంతి, నిరాయుధీకరణ కోసం, ఉద్రిక్తతోపశమనం కోసం జరుపుతున్న పోరాటంలో అలీనదేశాలతో క్రియాశీలంగా సహకారాన్ని కొనసా గిస్తాయి." సోషలిస్టు దేశాల సూత్రబద్ధమైన వైఖరి యిది

1961లో బెల్గ్రేడ్‌లో తొలి అలీనదేశాల శిఖరాగ్ర సభలో జవహర్లాల్ నెహ్రూ ప్రధాన సమస్య యుద్ధమా లేక శాంతా? పేరిట ప్రసంగించారు "యుద్ధం సంభవించే అవకాశంతో సంక్షోభం ఏర్పడినప్పుడు, మనమంతా సమైక్యంగా లేకపోవడం చేత

మనమీదకు వస్తున్న యీ విపత్తును నివారించడానికి ఏమి చేయాలో మనమీదే ఆధారపడి వుంటుంది."[1]

యుద్ధమా లేక శాంతా ? 25 సంవత్సరాల క్రితం మాదిరిగానే యిప్పుడు కూడా యిది ప్రధాన సమస్యే. ఇందుకు దేశాలే సమాధానం చెప్పాలి. శాంతిని సాధించడంలో విజయం చాలావరకు వాటి సమైక్యత, సంఘీభావంమీద ఆధారపడి వుంటుంది.

భారతదేశ ప్రజలు, సోవియట్ యూనియన్ ప్రజలు తమ రెండు దేశాలమధ్య దౌత్య సంబంధాల స్థాపన 40 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ చారిత్రక ఘటన 1947 ఏప్రిల్ 13 న సంభవించింది; ఉభయ దేశాల మధ్య స్నేహ, సహకార అభివృద్ధికి ప్రాతిపదికను సృష్టించింది.

దశాబ్దాలు గడచి పోయాయి. పాతతరాల స్థానే కొత్త తరాలు వచ్చాయి. కానీ మన రెండు దేశాల మధ్య సంబంధాలు, వ్లాదిమిర్ లెనిన్, జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీల మార్గదర్శకత్వంలో నెలకొని, పెంపొందుతున్న యీ సంబంధాలు వికరంగా పెంపొందుతున్నాయి: సమానత్వం, పరస్పర గౌరవం ప్రాతిపదికపైన అవి ఏర్పడ్డాయి; కీలక ప్రపంచ సమస్యలు, ప్రాంతీయ సమస్యలపైన యీ రెండు దేశాల వైఖరులు ఒకే విధంగా వున్నాయి. లేదా సన్నిహితంగా వున్నాయి

సోవియట్ యూనియన్, భారత దేశాల ప్రజల మధ్య మైత్రి వారి ఉమ్మడి సొత్తు. సోవియట్ యూనియన్, భారతదేశాల మధ్య సహకారం శాంతి స్తోమతకు ఒక గణనీయమైన దోహదం కూర్చుతోంది. మన ఉభయ దేశాలు తమ శక్తివంతమైన ఉదాహరణ ద్వారా శాంతియుత సహజీవన సూత్రాలను విజయవంతంగా అమలు జరప వచ్చునని, సార్వత్రిక భద్రతను పటిష్టం చేయడానికి తోడ్పడ్డాయి.

---

1. జవహర్లాల్ నెహ్రూ ప్రసంగాలు. 1957 – 1983 ఢిల్లీ, 1984, సంపుటి-4.

IV. మైత్రీ చిహ్నాలు

"ఈనాడు ఏదేశమైనా పారిశ్రామికంగా అభివృద్ధి చెందనిదే అది నిజంగా స్వతంత్ర మైనదీ కాదు లేదా దురాక్రమణను ప్రతిఘటించడానికి శక్తివంతమైనదీ కాదు" అని జవహర్లాల్ నెహ్రూ ఒకసారి చెప్పారు. "మన మౌలిక పరిశ్రమకు తోడ్పాటుగా, దానికి పూరకంగా వుండటానికి మరొక పరిశ్రమ అవసరం; చివరకు మనం యంత్ర నిర్మాణ పరిశ్రమను సమకూర్చుకున్నాం. పనిచేస్తున్న యీ మౌలిక పరిశ్రమ లన్నింటితో, మౌలిక రకం పరిశ్రమలు వ్యాప్తి చెందడం అనివార్యం ఈ క్రమాన్ని నిలుపుచేయ కూడదు; ఎందుకంటే మన పాదార్థిక, సాంస్కృతిక ప్రగతి దీనితో ముడిపడి వుండ టమేకాదు, మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కూడా దీనితో ముడిపడి వున్నాయి."[1]

భారతదేశ రాజకీయ సర్వం సహాధికారానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని చేర్చడం ఎంతో కీలకమైంది. ఇది ఎంతో క్లిష్టమైన కర్తవ్యం. ఎందుచేతనంటే యీ దేశం ఒక దుష్ట వారసత్వాన్ని అధిగమించవలసివచ్చింది. నెహ్రూ పేర్కొన్నట్టుగా, యీ దేశం యింకా నడక నేర్చుకొనడానికిముందే పరుగెత్తవలసివచ్చింది. 1950 ల మధ్యలో, మూడు ఇనుము - ఉక్కు కర్మాగారాల నిర్మాణంలో సహాయానికి బ్రిటన్, పశ్చిమ జర్మనీ, సోవియట్ యూనియన్‌ల సహాయాన్ని భారతదేశం అర్థించింది; ఈ పరిశ్రమలు దీని భావి పారిశ్రామిక రంగానికి ప్రాతిపదిక.

భిలాయ్‌లో ఇనుము-ఉక్కు పరిశ్రమ సోవియట్ - భారత ఆర్థిక, శాస్త్ర, సాంకే తిక సహకార తొలిఫలం. దేశాభివృద్ధికి దీని ప్రాధాన్యాన్ని వివరిస్తూ, భారతదేశ విశిష్ట రాజనీతిజ్ఞుడు, పౌర ప్రముఖుడు లెనిన్ శాంతి బహుమాన గ్రహీత కె. పి. ఎస్. మీనన్ యిలా చెప్పారు :

"ఇది కేవలం భారత, సోవియట్ యూనియన్ దేశాల మధ్య సంబంధాలలో మాత్రమే ప్రధాన ఘట్టం కాదు. ఇది ఆసియా, యూరప్, తూర్పు, పడమరలలో ఒక ముఖ్య ఘట్టం. నాలుగు శతాబ్దాలపాటు ఆసియా ప్రజలను, ఆఫ్రికన్లను కట్టెలుకొట్టే వారిగా, నీళ్ళు తోడేవారిగా చూడటం జరిగింది. ముడి సరుకులు తయారు చేయడం,

---

1. జవహర్లాల్ నెహ్రూ, స్వీయ చరిత్ర, లండన్, 1953 పుటలు 526 – 527

పశ్చిమ దేశాలకు చౌకగా విక్రయించడం వారి పాత్ర వీటితో పాశ్చాత్య దేశాలు వస్తువు లను తయారుచేసి ఎంతో లాభంగా విక్రయించేవి. ఆసియా. ఆఫ్రికా దేశాల ప్రజలు రాజకీయంగా స్వాతంత్ర్యం సంపాదించిన తర్వాత కూడా యీ పద్ధతే కొనసాగుతుందని ఆశించాయి.

"ఈ వ్యవస్థను భిలాయ్ మొదటగా పెద్ద దెబ్బకొట్టింది... ఆశియా, ఆఫ్రికా దేశాల పారిశ్రామికాభివృద్ధికి సాయపడినది ఒక్క సోవియట్ యూనియనే కాదు. కానీ అదే మొదటి దేశం"[1]

సోషలిస్టు కుటుంబానికి, వర్థమాన ప్రపంచానికి మధ్య సహకార తొలి మొలక భిలాయ్ దీని నిర్మాణం సమయంలో చేపట్టిన పద్ధతులు వర్ధమాన దేశాలతో సోవియట్ యూనియన్ సహకారానికి ఒక ప్రాతిపదిక అయింది: ఇందులోనే దాని గొప్పతనం యిమిడివుంది. ఒక ప్రాజెక్టును నిర్మించడమేకాదు. తన అనుభవాన్ని పంచి యివ్వడం, స్థానిక కార్మికులకు శిక్షణ యివ్వడం మొదటినుంచీ సోవియట్ యూనియన్ యిటు వంటి సహకారంపట్ల అనుసరిస్తున్న వైఖరిలోని ప్రధాన సూత్రం

భిలాయ్ ఇనుము-ఉక్కు వర్క్సుతోబాటు సోవియట్ యూనియన్ సహాయంతో ఫ్యాక్టరీలు, కర్మాగారాలు రూర్కెలా, దుర్గాపూర్‌లలో నిర్మాణమయ్యాయి అయితే వీటి నిర్మాణంలో పశ్చిమ జర్మనీ, బ్రిటన్‌కూడా పాల్గొన్నాయి. రూపకల్పన కార్యక్రమాన్ని నిర్మాణానికి సంబంధించి సాంకేతిక తనిఖీని సమకూర్చడం, అవసరమైన పరికరాలను సరఫరా చేయడం సోవియట్ యూనియన్ బాధ్యత. పరికరాలను కొనుగోలు చేయడానికి ఏడాదికి 2.5 శాతం వడ్డీ చొప్పున రుణాన్ని సమకూర్చడం జరిగింది.

షరతులు చాలా అనుకూలంగా వున్నాయి. పశ్చిమజర్మనీ కంపెనీలు మొదట 12 శాతం వార్షిక వడ్డీని అడిగాయి. అయితే ఆత ర్వాత. భిలాయ్ ఒప్పందం షరతులను దృష్టిలోపెట్టుకొని అవి కొన్ని రాయితీలను యివ్వవలసి వచ్చింది అదేవిధంగా బ్రిటన్ కూడా. ఆవిధంగా భిలాయ్ భారతదేశానికి యింకా నిర్మాణం పూర్తికాకుండానే ఎంతో లాభం తెచ్చిపెట్టింది.

రూర్కెలా వర్క్సు నిర్మాణం భిలాయ్ కన్నా ఒక సంవత్సరం ముందు ప్రారంభమైంది; అయితే యీ రెండూ యించుమించుగా ఒకే సమయంలో మొదటి టన్ను దుక్క యినుమును ఉత్పత్తి చేశాయి.

సోవియట్ యూనియన్ మంత్రి మండలి ఉపాధ్యక్షునిగా ఎంతోకాలం పదవిలో వున్న వి. దిమ్షిత్స 1950 లలో భిలాయ్ కర్మాగారంలో చీఫ్ ఇంజనీర్‌గా పని

---

1. పి. గోపీనాథ్‌మీనన్, బంగారు గొలుసులో కొలికలు, సోవియట్‌లాండ్ బుక్‌లెట్స్, 1975. పుట. 1-2.

చేశారు. భిలాయ్ ఎలా నిర్మాణమైంది అనే తన పుస్తకంలో యీ కింది సంఘటనను ఎన్నో సంవత్సరాల తర్వాత వివరించారు. (ఈ పుస్తకం 1984 లో భారతదేశంలో ముద్రణ అయింది) :

"ఒక ఆర్థిక సంఘానికి చెందిన కొంతమంది అమెరికన్లు భిలాయ్‌ను సందర్శించి నప్పుడు వారితో జరిగిన సంభాషణ నాకు గుర్తుంది. హోటల్లో సాయంకాలం పార్టీ సమయంలో ఆ బృందంలో ఒక పెద్ద మనిషి నన్ను యిలా అడిగాడు :

"ఈ కర్మాగారంలో ఎంతమంది కార్మికులు పనిచేస్తారు ?"

"దాదాపుగా 10 వేల మంది".

"రష్యాలో యిటువంటి కర్మాగారంలో ఎంతమంది వుంటారు ?"

"దాదాపుగా అంతేమంది".

"అసాధ్యం. రష్యన్లు పనిచేసినట్టుగా భారతీయులు పనిచేయలేరు "

"ఎందుకు చేయలేరు ?" అని నేను ఆశ్చర్యపోయాను. దీనికి, జాతికీ సంబంధం ఏమిటి ?

ఆ అమెరికన్ కొంచం ఆవేశంగా యిలా అన్నాడు:

"ఇదే ప్రశ్నను రూర్కెలాలోని చీఫ్ ఇంజనీర్‌ను అడిగాను. ఇద్దరు నుంచి నలుగురు భారతీయులు ఒక జర్మన్ చేసే పని చేయగలరన్నారు.

వాగ్వివాదం అలా కొనసాగింది.

శ్రమ ఉత్పాదకత ప్రజల నైపుణ్యంమీద, పని నిర్వహణపైన, పని చేయాలన్న అభిలాషమీద ఆధారపడి వుంటుంది. తమ దేశం మంచికోసం పనిచేస్తున్నామని ప్రజలు గుర్తించినప్పుడు శ్రమ ఉత్పాదకత సహజంగానే ఎక్కువగా వుంటుంది; వారి రంగు ఏమిటి, వారి జాతి ఏమిటి అనేదానితో నిమిత్తం లేకుండా. ఈ విషయం మాకు రోజు రోజుకూ విదితమైంది.

ఆ అమెరికన్ కొంచం కంగారు పడసాగాడు. అయినా నేను వదలలేదు

"ఇక్కడ భిలాయ్‌లో బ్లాస్ట్‌ఫర్నేస్ వెల్డింగ్‌లో ఉత్పాదకత ప్రారంభంలో చాలా తక్కువగా వుండేది కానీ భారతీయులు నెమ్మదిగా అనుభవాన్ని సంపాదించారు. ఈనాడు వీరు రష్యన్లు అంత నైపుణ్యంతోనే పనిచేస్తున్నారు; కొన్నాళ్ళతర్వాత యింకా ఎక్కువ బాగా పని చేయవచ్చు. వారు పని చేస్తోంది వారి దేశంలో, అలవాటైన వాతావరణ పరిస్థితుల్లో వేరు మాటల్లో చెప్పాలంటే, భారతీయులు, యూరోపియన్లు అంత బాగానూ పనిచేయగలరని మేము విశ్వసిస్తున్నాం. అయితే వారికి నిరంతరం పని, సుస్థిరమైన వేతనాలు, సాధారణ జీవన పరిస్థితులను సమకూర్చాలి.

తనను ఎవరూ బలపర్చడంలేదని గ్రహించిన ఆ అమెరికన్ నెమ్మదిగా రంగం నుంచి నిష్క్రమించాడు.

“చంద్రశేఖర్ అనే ఒక యువ భారతీయ ఇంజనీర్ స్పష్టంగా, గట్టిగా అందరికీ వినపడేలా యిలా చెప్పాడు:

“డిమ్‌షిట్స్ చెప్పింది అక్షరాలా నిజం. భారతీయులు స్వయంగా తమంతటతామే పనిచేసే అవకాశాన్ని మొదట యిచ్చింది రష్యన్లే మా నుంచి ఏదీ దాచలేదు మేమంతా సమానులమే భారతీయులు ఎటువంటి వాటిని సాధించగలరో అనడానికి భిలాయ్ ఒక ప్రస్ఫుట దృష్టాంతం”.

భిలాయ్ పర్యటన ముగిసిన తర్వాత డబ్ల్యు అవెరెల్ హారిమన్ టైమ్స్ ఆఫ్ ఇండియాలో యిలా రాశాడు: రెండు సంవత్సరాలలోపే ఒక రష్యన్ ఇంజనీర్ల బృందం ఖాకీ కోట్లు కట్టుకుని మధ్య భారతదేశ పటంలో వున్న భిలాయ్‌ను ఒక మారుమూల నిర్జన ప్రాంతాన్ని 65 వేలమంది నిర్మాతలతో, ఉక్కు కార్మికులతో ఒక పారిశ్రామిక కేంద్రంగా మార్చడానికి సాయపడ్డారు. దుక్కి యినుము ఉత్పత్తి చేస్తున్న కర్మాగారాన్ని ఉక్కు కర్మాగారంగా మార్చడానికి రష్యన్ యింజనీర్లు సాయపడుతున్నారు రష్యన్లు ఏదో అట్టహాసం చేయడానికి ప్రయత్నించకుండా, భారతీయ సిబ్బందికి సలహాదార్లుగా, బోధకులుగా పనిచేస్తూ నిర్మాణ కార్యక్రమానికి మార్గదర్శకత్వం వహించారు. ఫలితం పరస్పర గౌరవం ఆధారంగా చక్కని సహకారం పెంపొంది, “మన ఉక్కు కర్మాగారం” గురించి రష్యన్లు, భారతీయులు ఎంతో ఉత్సాహంగా మాట్లాడేవారు. సాధ్యమైనంత త్వరలో పారిశ్రామికపథం కావడానికి భారతదేశం కృత నిశ్చయానికి భిలాయ్ ఒక ప్రస్ఫుట దృష్టాంతమని హారిమన్ ముగింపులో పేర్కొన్నారు.

భిలాయ్ కర్మాగారాన్ని భారతదేశ భవిష్యత్తుకు నాంది అని, చిహ్నం అని జవహర్లాల్ ఒకసారి వర్ణించారు. ఇనుము ఉక్కు కర్మాగారం, భారత, సోవియట్ యూనియన్ దేశాలు సంయుక్తంగా నిర్మించిన యావత్తు పారిశ్రామిక సముదాయాల సామ్రాజ్యాన్ని ప్రారంభించింది ప్రస్తుతం వీటి సంఖ్య 80 కి పైగా వుంది.

బొకారో కర్మాగారాన్ని భారతదేశంలో “భిలాయ్ పుత్రుడు” అని పిలుస్తారు. ఇందులో ఆశ్చర్యంలేదు; యీ రెండు కర్మాగారాల మధ్య సన్నిహిత సంబంధాలున్నాయి. భిలాయ్‌కి చెందిన అనేకమంది నిపుణులు యిప్పుడు బొకారోలో పనిచేస్తున్నారు. రెండు కర్మాగారాలనూ ఏమీలేని స్థితినుంచి నిర్మించడం జరిగింది; వీటి చుట్టూ సామాజిక, ఆర్థిక ఆధార రంగాన్ని సృష్టించవలసి వచ్చింది. చివరిగా, యీ రెండు కర్మాగారాలు భారత-సోవియట్ సహకార ఫలితాలే.

ఈ రెంటినీ పోల్చితే బొకారో, భిలాయ్‌ని మించిపోతుం దనిపిస్తుంది. ఈ కర్మాగారం భిలాయ్‌కన్నా పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం దృష్ట్యా చూస్తే ఎంతో ఆధునిక మైనది; యిది పూర్తిగా సహజమైనదే. అన్నింటికన్నా ముఖ్యమైనదేమిటీ యిది "స్వదేశీ" కర్మాగారం అంటే పూర్తిగా భారతదేశం నిర్మించుకున్న కర్మాగారం భిలాయ్ నిర్మాణం సమయంలో భారతదేశ పరికరాల వాటా కేవలం 20 శాతం మాత్రమే: మిగతాది అంతా సోవియట్ యూనియన్ సరఫరా చేసినదే; యీనాడు దాదాపుగా పరికరా లన్నింటినీ రాంచీ, దుర్గాపూర్, యింకా సోవియట్ సహాయంతో నిర్మాణమైన కర్మాగారాలు సరఫరా చేస్తున్నాయి.

భారత, సోవియట్ యూనియన్ దేశాల మధ్య బొకారో కర్మాగారంపై ఒప్పందం 1965 జనవరి 25 వ తేదీన సంతకాలు జరిగాయి. దీని ప్రకారం ఏటా రెండు మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంగల ఒక ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడం జరుగుతుంది; దీని వార్షిక ఉత్పాదకశక్తిని 4 మిలియన్ టన్నుల ఉక్కు వరకూ విస్తరించడం జరుగుతుంది

సందర్భవశాత్తూ ఒక మాట. బీహార్ రాష్ట్రంలో ఒక ఇనుము — ఉక్కు కర్మాగార నిర్మాణానికి సాయపడవలసిందిగా భారతదేశం మొదట అమెరికాను కోరింది అయితే అమెరికా సెనేట్ యిందుకు వ్యతిరేకంగా వోటుచేసింది; భారతదేశ ప్రభుత్వ రంగంలో కర్మాగార నిర్మాణం అమెరికా సెనేటర్ల పథకాలకు అనుకూలంగా వుండదు.

బొకారో తొలి బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం 1968లో ప్రారంభమైంది. సోవియట్, భారత నిపుణుల ఉత్సాహం. వారిమధ్య మైత్రి, వాటితోబాటు భిలాయ్‌లో గడించిన అనుభవం వీటన్నింటి మూలంగా పని వేగంగా ఎంతో నాణ్యంగా సాగింది.

కన్వర్టర్ పద్ధతిలో ఉక్కు వుత్పత్తి, స్వయంచాలక ఉత్పత్తిశ్రేణులు, దూర నియంత్రిత పరికరాలు, ఉష్ణ, శీతల రోలింగ్ మిల్లులు - యిదీ యీనాటి బొకారో దృశ్యం ఈనాడు అనేక వస్తువులు భారతదేశంలోనే తయారవుతున్నాయి కాబట్టి సోవియట్ యూనియన్ కేవలం అత్యంత అధునాతన పరికరాలను మాత్రమే సరఫరా చేస్తోంది; వీటి ఉత్పత్తిని భారతదేశ పరిశ్రమలు యింకా ప్రారంభించలేవు. వీటిలో "2000" ఉష్ణ, శీతల మిల్లులకు పరికరాలు, ఎలక్ట్రానిక్, టెలిమెట్రిక్ పరికరాలు మొదలైనవి; యివి కర్మాగార కంట్రోల్ రూమ్‌కి, కన్వర్టర్లకూ అవసరం.

భిలాయ్ బొకారో కర్మాగారాలు భారతదేశ ఇనుము-ఉక్కు పరిశ్రమకు పునాదిని ఏర్పాటుచేశాయి. 1985-86 ద్రవ్య సంవత్సర ప్రథమార్థంలో ఒక్కొక్క కర్మాగారం దాదాపుగా 8 మిలియన్ టన్నుల దుక్క యినుమును ఉత్పత్తి చేశాయి 1986

మార్చిలో, బొకారో కర్మాగారం నెలసరి ఉక్కు, రోల్డ్‌స్టాక్ ఉత్పత్తిలో రికార్డుస్థాయికి చేరుకుంది: వరసగా 205,000, 280,000.

భిలాయ్, బొకారో కర్మాగారాల వార్షిక ఉత్పత్తిని ఏటా 4 మిలియన్ టన్నుల చొప్పున పెంచడానికి పనులు ఉధృత స్థాయిలో సాగుతున్నాయి. ఇది యిలా ఉండగా. సోవియట్ సాయంతో విశాఖపట్టణంలో మూడవ ఇనుము - ఉక్కు కర్మాగారం నిర్మాణమవుతోంది సోవియట్ యూనియన్ భారతదేశానికి సులభ వాయిదాల పద్ధతిపై 140 మిలియన్ డాలర్ల రుణాన్ని సమకూర్చింది దీనిని ఏటా 25 శాతం వడ్డీపైన 20 సంవత్సరాల్లో తీర్చాలి: ఫ్యాక్టరీని విస్తరించి ఏటా 3 4 మిలియన్ టన్నుల శాతానికి తీసుకురావలసి వుంటుంది. భారతదేశం లోహ ఉత్పత్తిలో యీ మూడు దిగ్గజాల వాటా 70 శాతం వరకూ ఉంటుంది.

భిలాయ్, బొకారో కర్మాగారాల ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లోకి ఎప్పుడో ప్రవేశించాయి. అమెరికా, జపాన్, ఇటలీ, సోవియట్ యూనియన్ అనేక వర్ధమాన దేశాలతో సహా 40 దేశాలు వీటిని కొనుగోలు చేస్తున్నాయి ఈ మూడు కర్మాగారాలు దేశానికి లాభం చేకూరుస్తున్నాయి. ఇతర పరిశ్రమలకు లోహాలను సమకూర్చుతున్నాయి. అయితే దీనికి ఒక సామాజిక లంశం కూడా వుంది: అదేమంత తక్కువ ప్రాధాన్యం గల విషయం కాదు

బొకారో నిర్మాణ ప్రదేశ ద్వారం వద్ద ఒక పోస్టర్ యిలా రాసి వుంది: "మీరు కర్మాగారాన్ని పోషించండి, అది మిమ్మల్ని పోషిస్తుంది." ఈనాడు బొకారో కర్మాగారం ఒక పట్టణానికి మధ్యలో వుంది. ఆ పట్టణంలో అనేక వేలమంది నివసిస్తున్నారు. ఈ జనావాసంలో 17 ప్రాథమిక, 5 సెకండరీ పాఠశాల లున్నాయి దాదాపుగా 20 వేల మంది పిల్లలు వీటికి హాజరవుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు పాఠశాలలను ప్రారంభించింది. అనేక వందల పడకలతో పట్టణంలో ఒక ఆసుపత్రి వుంది: ఒక సెంట్రల్ కాంప్లెక్స్. 20 వేల మంది కూచొనడానికి వీలయ్యే ఒక స్టేడియం వున్నాయి. ఇదంతా నిజంగా ఒక బీడు భూమిలో నిర్మించడం జరిగింది. ఈ ప్రాంతంలో ఒక ఉక్కు కర్మాగారాన్ని, దాని పక్కనే ఒక జనావాసాన్ని నిర్మించాలన్న పథకాన్ని రెండు దశాబ్దాలక్రితం సందేహశీలురు ఒక 'ఎండమావి' అని వర్ణించారు.

శాశ్వతమైన శ్రామిక దళంతోబాటు వివిధ సమయాల్లో దాదాపుగా 60 వేల మంది కర్మాగారంలో పనిచేశారు.

బొకారో అనేక కిలోమీటర్ల దూరంలో వున్న బిలిచిస్ అనే గ్రామంలో స్థానిక పంచాయితీ అధ్యక్షుడు ఠాకూర్ సర్జు ప్రసాద్‌సింగ్‌తో మాట్లాడటం తటస్థించింది. ఎండలో మిలమిల మెరిసిపోతున్న ఆ కర్మాగారాన్ని చూపిస్తూ ఆయన యిలా

అన్నారు : "మా గ్రామంలోని ప్రతి కుటుంబంలో కనీసం ఒక్కరు ఆ కర్మాగారంలో పని చేస్తున్నారు.

"మీరు ఎప్పుడైనా సోవియట్ యూనియన్ గురించి విన్నారా ?"

"రష్యా మా మిత్రదేశం. అది ఎన్నో పెద్ద ఫ్యాక్టరీలను నిర్మించి పెట్టింది. అవి ఎంతోమందికి ఉద్యోగాలు యిచ్చాయి."

"ఈ కర్మాగారమే మా జీవనాధారం" అని బలిష్టంగా వున్న ఒక వ్యక్తి అన్నాడు. అతణ్ణి చూసి వ్యవసాయదారుడు అయివుంటా డనుకున్నాను. అతని పేరు సోమనాథ్ అని, అతను ఒకప్పుడు వ్యవసాయదారుడేనని,కానీ ప్రస్తుతం బొకారో కర్మాగారానికి పళ్ళు, కూరలు సరఫరా చేసే ఒక ప్రైవేటు సంస్థలో పని చేస్తున్నాడనీ తెలిసింది అతని మాటల్లో అతని ఆదాయం సంతృప్తికరంగానే వుంది.

కర్మాగారం సమీపంలో వున్న ఒక చిన్న ఫ్యాక్టరీని చూడటానికి వెళ్లాను అది బొకారో కర్మాగారానికి లోహ చట్రాలను తయారు చేస్తుంది; దాని మేనేజర్ అరుణ్ కుమార్ గోవిల్ అనే యువకుడు. ఇంజనీరింగ్ చదివాడు. చాలా చక్కగా మాట్లాడాడు

"మా ఫ్యాక్టరీని 1972లో నెలకొల్పాం. అప్పట్లో 10 మంది కార్మికులు వుండే వారు ఈ రోజు 100 మంది కార్మికులు వున్నారు వీరు కాకుండా 20 మంది ఆఫీసు ఉద్యోగులు, ముగ్గురు ఇంజనీర్లు, ఒక మెకానిక్, ఒక ఎడ్మినిస్ట్రేటర్ వున్నారు. మా ఫ్యాక్టరీ లాభాలమీద నడుస్తోంది.

"మీ ఫ్యాక్టరీ యిలా అభివృద్ధి చెందడానికి ఏది సాయపడింది ?"

"బొకారో మా కాళ్లమీద మమ్మల్ని నిలబడేలా చేసింది అదే."

గోవిల్ చెబుతున్న మాటలు వింటున్నప్పుడు నేను అతని ఫ్యాక్టరీ ఒక్క దాని గురించే ఆలోచించడంలేదు, బొకారో చుట్టూ ఇటువంటి ఫ్యాక్టరీలు 200 వరకూ వున్నాయి ప్రభుత్వ రంగంలో పారిశ్రామిక సంస్థ అయిన బొకారో ప్రైవేటు ఫ్యాక్టరీలలో కూడా వుపాధి సౌకర్యం కల్పించింది. భిలాయ్ కూడా అంతే.

బొకారో కర్మాగారం ముఖద్వారం వద్ద ఒక అతి సాధారణమైన స్మారక చిహ్నం వుంది. మట్టితోవున్న ఒక తట్టను ఒక వ్యక్తి ఆడ మనిషి నెత్తిన ఎత్తుతున్న విగ్రహం అది. ఆ తట్టను నెత్తిమీదపెట్టుకుని అతి చులాగ్గా దాన్ని ముందుకు తీసుకు వెళ్ళడానికి సిద్ధంగా వున్నట్టు ఆమె కనిపిస్తుంది. ఆమె వెనుక మరొక స్త్రీ, ఆ వెనుక మరొక స్త్రీ.

అసలు అవి నిజానికి విగ్రహాలు కావేమో జోరుగా సాగిపోయే కర్మాగార నిర్మాణంలో ఒక్క క్షణకాలంపాటు కనిపించే దృశ్యమేమో అనిపిస్తుంది. ఈ స్మారక చిహ్నానికి ప్రత్యేక ప్రాధాన్యం వుంది. ఇది రాజ్య వ్యవహర్తకు, రాజకీయ నేతకు.

తత్వవేత్తకు, పండితునికి లేదా కవికీ స్మారక చిహ్నంకాదు ఒక శ్రమజీవికి, సామాన్య మానవునికి స్మారక చిహ్నం.

దేశానికి, దాని ప్రజలకు యీ కర్మాగారం ప్రాధాన్యం ఎంత వుందో యీ కింది చరణాలు తెలియజేస్తాయి:

"బ్రహ్మాండమైన ఉక్కు కర్మాగారం నిర్మాణమైంది యిక్కడే

భారతదేశం సుభిక్షంగా పురోగమించేందుకు టన్నులకొద్దీ యినుము, ఉక్కు నిచ్చే మా ప్రియతమ బొకారో,

మా ప్రియతమ, మా జీవన బృందావనం మహత్తర బొకారో!"

భిలాయ్, బొకారో, విశాఖపట్టణం సోవియట్-భారత స్నేహసంబంధాలకు సజీవ చిహ్నాలు; సంయుక్త కృషి, ఉమ్మడి ఆసక్తులు యీ స్నేహాన్ని పటిష్టం చేశాయి. "ఆర్థిక సహకారం" అనే మాటకుగల అర్థంకన్నా యింకా ప్రగాఢమైన భావాన్ని అవి తెలియజేస్తాయి; ఎందుచేతనంటే కార్మిక ప్రజలమధ్య మైత్రి ఉక్కుకన్నా బలమైనది, ఎంతో ముఖ్యమైనదీను.

నేను బొకారోను సందర్శించినప్పుడు నేను గ్రహించినది యిది.

ఒకరోజు ఉదయం యిద్దరు భారతీయులు స్కూటర్‌మీద తమ పని ప్రదేశానికి వెళుతున్నారు - ఇంతలో ఎదురు సందులోనుంచి ఓ లారీ హఠాత్తుగా వచ్చింది. స్కూటర్, లారీ ఢీకొన్నాయి. స్కూటర్ పప్పు పప్పు అయింది. అక్కడ రక్తం మడుగులా కట్టింది

"వాళ్ళిద్దరూ బతుకుతారన్న ఆశ దాదాపు లేనట్టే" అంటూ ఆనాటి ఘటనను ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్న సోవియట్ డాక్టర్ గెన్నాది జఖర్యేవ్ జ్ఞాపకం చేసుకుని యిలా చెప్పారు: "వాళ్ళిద్దరూ మాకు బాగా తెలుసు అందులో ఒక వ్యక్తి పేరు చంద్ర. అతను యీ కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమైనప్పటినుంచీ పని చేస్తున్నాడు. రెండవ వ్యక్తి అతని సోదరుడు అనేక రోజులపాటు వారిద్దరూ స్పృహలో లేరు. చాలా అరుదైన గ్రూప్‌కు చెందిన రక్తం కావాలి. ఆ గ్రూపు రక్తం ఆసుపత్రిలో లేదు. అదృష్టవశాత్తు ఆ రక్తపు గ్రూపుకు చెందిన సోవియట్ నిపుణులు ఎంతోమంది కర్మాగారంలో పనిచేస్తున్న విషయం నాకు తెలుసు. వారంతా రక్తం యిచ్చారు."

జఖర్యేవ్ ఆ సంఘటన గురించి చెబుతూంటే అటువంటి ఘటనే మరోచోట ఎక్కడో విన్నట్టు నాకు జ్ఞాపకం వచ్చింది. "వుండండి డాక్టర్" అంటూ మ్యారిట్లీలోని సోవియట్ రాయబార కార్యాలయానికి కర్మాగారంనుంచి వచ్చిన లేఖను గురించి ఆ డాక్టర్‌కు చెప్పాను అందులో యిలా వుంది: "ఐ. గెర్‌షొవిచ్, బద్దిబిన్‌లు సహా

లంలో ఉదాత్తమైన సహాయం చేసి ఒక కార్మికుని ప్రాణం కాపాడటానికి తమ రక్తం దానం చేసినవారికి మా కర్మాగారం సిబ్బంది తరఫున. నా తరఫునా ప్రగాఢమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

—ఎస్. సమరపుంగవన్"

ఆ కర్మాగారం మదాసి గెల్‌షొకో-విచ్ హాట్ రోలింగ్ మిల్లు ఆపరేటర్ తన రక్తం మాత్రం యిచ్చి పూర్కోలేను. ఆపరేషన్ గదిలోనుంచి సర్జన్ బయటకు వచ్చి "బతుకుతాడు, యింకా ప్రమాదంలేదు. మీరు యిళ్ళకు వెళ్ళవచ్చు" అని చెప్పేవరకూ వాళ్ళిద్దరూ ఆసుపత్రి వార్డులోనే కూచుని వున్నారు

"బహుశా ఆ కేసే యిది అనుకుంటాను" అని డాక్టర్‌ను అడిగాను

"కాదు కాదు. యిది వేరే కేసు చంద్రన రక్తం యిచ్చిన యువకుల పేర్లు నాకు జ్ఞాపకంలేదు. అటువంటి కేసులు ఎన్నో. ఇక్కడ పేర్లు కాదు ముఖ్యం. చంద్ర హాయిగా వున్నాడు. అదేమంత అసాధారణమైన విషయంకాదు స్నేహితుల మధ్య యిటువంటివి సర్వసాధారణమైన విషయాలు."

• • • •

భారతదేశ ప్రథమ కృత్రిమ భూఉపగ్రహం నిర్మించి, ప్రయోగించేందుకు 1977 మేలో సోవియట్ యూనియన్ విజ్ఞాన శాస్త్రాల అకాడమీ. భారత రోదసి పరిశోధనా సంస్థ (ఇస్రో) కూ మధ్య ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

రోదసి అన్వేషణలో భారతదేశం పాల్గొనడమే పరమార్థంకాదు భారతదేశ రోదసి కార్యక్రమ వ్యవస్థాపకులు డాక్టర్ విక్రం సారాభాయి భారతదేశం యీ రంగంలో ఎందుకు అడుగుపెట్టిందో వివరించారు. చంద్రుడు, యితర గ్రహాల అన్వేషణలో మానవసహిత రోదసి యాత్రలలో పాల్గొని ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడటం భారతదేశ లక్ష్యం కాదు అని ఆయన చెప్పారు అయితే "మానవుడు. సమాజానికి సంబంధించిన సమస్యల విషయంలో పురోగామి సాంకేతిక విజ్ఞానాన్ని అనువర్తింప చేయడంలో మనం ఎవరికీ తీసిపోకూడదు ' అని ఆయన చెప్పారు.

వాతావరణ పరిశీలనలకు, పటాల తయారీకి, భూగోళ పరిశీలనలకు, హిమాలయాలలో మంచు కరగడం. పంటల పరిస్థితి వంటి దేశ భూభాగంలో సంభవించే ప్రకృతి పరిణామక్రమాలను తెలియజేయడానికి ఉపగ్రహాలను విస్తృతంగా వినియోగించాలని భారతదేశ రోదసి కార్యక్రమం ఆరంభంనుంచి యోచిస్తోంది. ఒక శాశ్వతమైన జియో సెంట్రిక్ కక్ష్యలో పరిభ్రమించే ఉపగ్రహాలను వినియోగించడంద్వారా ఒక జాతీయ కమ్యూనికేషన్ వ్యవస్థను నెలకొల్పడం ద్వారా దేశ అవసరాలను తీర్చడానికి రోదసి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించవచ్చును.

యావత్తు ద్విపక్ష సహకారంలో మాదిరిగానే సంయుక్త రోదసి పరిశోధన రంగంలోకూడా, సోవియట్ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు తాము గడించిన అనుభవాన్ని, పరిజ్ఞానాన్ని భారతీయ సహచరులకు అందివ్వడం మొట్టమొదటగా, దూరరోదసి అధ్యయనంలోనూ, అన్వేషణలో భారతదేశానికి సొంత ప్రవీణులు అవసరం.

ఆవిధంగా భారతదేశ మొదటి ఉపగ్రహం ఆర్యభట్ ఆవిర్భవించింది 1975 ఏప్రిల్ 19 ఒక సోవియట్ ప్రయోగవేదిక నుంచి సోవియట్ రాకెట్ సహాయంతో దీనిని అంతరిక్షంలో ప్రయోగించారు ఆ ఉపగ్రహం పనితీరు అన్ని అంచనాలను మించిపోయింది. అది అనుకున్న దానికన్నా ఎక్కువ రోజులే అంతరిక్షంలో పరిభ్రమించి శాస్త్రవేత్తలకు ఎంతో విలువైన సమాచారాన్ని అందజేసింది అయితే అదేమంత ముఖ్యం కాదు. దీని రూపకల్పనావేత్త యు. ఆర్ రావు, దీని పనితీరును మదింపు చేస్తూ ఆర్యభట్‌తో భారతదేశం రోదసి సాంకేతిక రంగంలో ప్రవేశించినదని చెప్పారు. ఇప్పుడు భారతీయులే స్వయంగా రోదసి వ్యవస్థలను రూపొందించి పరీక్షించగలరు భవిష్యత్తు కర్తవ్యాలను విశ్వాసంతో నిర్వర్తించగలిగిన శాస్త్రవేత్తల బలగం భారత దేశానికి వుంది. ప్రస్తుతం అనేక వేలమంది భారతదేశం రోదసి కార్యక్రమంలో పని చేస్తున్నారు భారతదేశ ఒక పూర్తి హోదాగల రోదసిశక్తి కావడంతో తన రాకెట్ల సహాయంతోనే ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టగలుగుతోంది.

ఆర్యభట్‌ను ప్రయోగించిన తర్వాత మరొక కర్తవ్యం ఎదురైంది: కీలకమైన ప్రత్యక్ష సమస్యలను పరిష్కరించడానికి రోదసి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం. 1979 జూన్ 7వ తేదీన, 1981 నవంబర్ 20న సోవియట్ యూనియన్‌లో సోవియట్ రాకెట్ల సహాయంతో ప్రయోగించిన భాస్కర-1, భాస్కర-2 పరిశీలక ఉపగ్రహాలు యీ కర్తవ్యాన్ని నెరవేర్చాయి. వీటిద్వారా లభించిన ఛాయా చిత్రాలు, యితర సమాచారం ద్వారా ప్రకృతి పరిణామక్రమాల గురించి. ఉపఖండంలో వాతావరణం, పంటల విస్తీర్ణం, భూమి, నీటి వనరుల పంపిణీ మొదలైన వాటిగురించి తెలుసుకొనడానికి భారతీయ శాస్త్రవేత్తలకు, నిపుణులకు తోడ్పడింది ఈ ఉపగ్రహాలు సమర్థవంతంగా పనిచేయడాన్నిబట్టి దూర రోదసి అభివృద్ధి రంగంలో కృషిని కొనసాగించడానికి యివి ఎంతో ఉపయోగకరం, అవసరమని తేలింది.

1984 ఏప్రిల్ లో ఒక భారతీయ పౌరుడు ఒక సోవియట్ రోదసి నౌకలో, సోవియట్ వ్యోమగాములతో రోదసి యాత్ర జరపడం రోదసి అన్వేషణలో ఉభయ దేశాల సంయుక్త విజయానికి పరాకాష్ఠ, మనమైత్రికి ఉజ్వల పట్టము. సోవియట్ వ్యోమగాములు లియోనిద్ కిజిమ్, వ్లదిమీర్ సలొవ్యొవ్, ఒలెగ్ అత్కొవ్, యూరీ మలిషేవ్, గెన్నాది స్ట్రెకలోవ్, భారత రిపబ్లిక్ ... మొత్తం ఆరుగురు

భారతీయ గ్రంథాలయ సంఘం

అంతర్జాతీయ వ్యోమగాముల సిబ్బంది సొయుజ్-7, సోయుజ్ టి - 10 సోయుజ్ - 11 పరిశోధక సముదాయంలో ఏడు రోజులు గడిపారు కక్ష్యలో వున్నంత కాలం సిబ్బంది అత్యంత సామర్థ్యంతో పనిచేశారు భూమి ప్రకృతి వనరుల, పరిస రాల, వైద్య పరిశోధనా రంగంలో మొత్తం 43 శాస్త్రీయ ప్రయోగాలను నిర్వర్తించారు

ఈ సంయుక్త రోదసి యాత్ర ప్రత్యక్ష ఫలితాలను సాధించిపెట్టింది కూడా. రాకేష్‌శర్మ భాగస్వామ్యంతో యాత్ర సమయంలో నిర్వహించిన ప్రయోగాలు దాదాపు 7 మిలియన్ రూపాయల విలువగల ఆర్థిక ప్రయోజనాలను సమకూర్చి పెట్టాయని భారతీయ శాస్త్రవేత్తలు అంచనా వేశారు. యాత్ర సమయంలో తెర్రా అనే కార్యక్రమం పేరిట నిర్వహించిన భూభౌతిక అధ్యయనాలు భారతీయ విజ్ఞాన శాస్త్రానికి, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యేక ప్రాధాన్యం గలది. సిబ్బంది భారతదేశ భూభాగాన్ని, హిందూమహాసముద్రంలో వివిధ ప్రాంతాలను స్వయంగా చూశారు. కక్ష్య సముదాయం ఏ ప్రాంతాల మీదుగా వెళ్ళిందో ఆ ప్రాంతాలను ఫొటోలు తీయడం జరిగింది. లభించిన సమాచారాన్ని వినియోగించుకొని భూవినియోగ పటాలను తయారు చేశారు తీర మండల పరిస్థితిని తెలియజేయడానికి, సాగరశాస్త్ర అధ్యయనానికి, అడవుల స్థితిగతులను దేశంలోని ఉత్తర నీటివనరులు పంటలను పరిశీలించారు భారతదేశ మారుమూల ప్రాంతాలను, హిమాలయాలను, ఎడారులను పరిశీలించారు. పర్వతాల్లో నీటి నిల్వలను అంచనావేసి, సాగుకు లాయకీ అయిన ఎడారి ప్రాంతాలను గుర్తించారు

ఇది పూర్తిగా శాంతియుతమైన ప్రాజెక్టు, ప్రజలకు ప్రయోజనం సమకూర్చేది. దూర రోదసి అన్వేషణలో అగ్రస్థానంలో వున్న సోవియట్ యూనియన్ ప్రపంచంలో మొట్టమొదటిసారిగా కృత్రిమ భూఉపగ్రహాన్ని ప్రయోగించింది; మనిషిని మొట్ట మొదటిసారిగా అంతరిక్షంలోకి పంపించి (1961 ఏప్రిల్): శాంతియుత ప్రయోజనాల కోసమే దూర రోదసిని వినియోగించాలని నొక్కిచెప్తూ వచ్చింది భారతదేశం కూడా యిదే వైఖరి అవలంబిస్తోంది. యూరీగగారిన్ రోదసి యాత్ర గురించి నెహ్రూ వ్యాఖ్యానిస్తూ యిలా అన్నారు: "సోవియట్ శాస్త్రవేత్తల అద్భుతమైన విజయం, ప్రకృతి శక్తులపై మానవుని విజయాన్ని తెలియజేస్తుంది మానవ దిఙ్మండలం యిలా విస్తరిస్తున్నప్పుడు యీ చిన్న భూగోళంపై నివసిస్తున్న ప్రజలు యుద్ధానికి సన్నాహం జరపడం సంకుచితత్వంతో కూడిన అవివేకం; పూర్తిగా దూరదృష్టి లోపం. ఈ మహత్తర విజయం శాంతికి లభించిన విజయంగా కూడా పరిగణించాలి" 1

1. ఖ్వాజా అహ్మద్ అబ్బాస్, నక్షత్రాలను అందుకునేవరకూ, యూరీగగారిన్ గాథ, ఆసియా ప్రచురణాలయం, బొంబాయి, 1961, పుట. 15.

ఐక్యరాజ్య సమితిలో సోవియట్ యూనియన్, భారతదేశం, యింకా యితర పోషలిస్టు, అలీన దేశాలు దూర రోదసిలోను, రోదసినుంచి భూమిమీదకు బలప్రయోగ వినియోగాన్ని నిషేధించడంపై ఒక ఒడంబడిక కుదుర్చుకోవాలని పేర్కొన్నాయి. దీనిని ఐరాస జనరల్ అసెంబ్లీ 147 ఓట్ల మెజారిటీతో ఆమోదించింది తీర్మానానికి వ్యతిరేకంగా అమెరికా మాత్రమే ఓటు చేసింది.

రోదసినుంచి భారతదేశం చూడటానికి ఎలా వుంది అని శ్రీమతి ఇందిరాగాంధీ రాకేష్‌శర్మను అడిగినప్పుడు ఆయన ఇక్బాల్ కవితను 'సారాజహాన్‌సే అచ్ఛా' అని చెప్పారు.

ప్రపంచంలో అగ్రగామి రోదసి యాత్రికుడు తన రోదసి యాత్ర సమయంలో యిలా చెప్పారు:" మీలో ప్రతి ఒక్కరూ నేను ఉన్నచోటు ఒక సెకను వుంటే ఎంత బాగుండును ఇక్కడనుంచి మీరు మొత్తం భూమండలాన్ని చూడవచ్చు. అది ఎంత మనోహరంగా వుంటుందో చూడవచ్చు. మనమంతా కలిసి పనిచేద్దాం; కలిసి పోరాడదాం, అప్పుడే అది మరింత సుందరంగా వుంటుంది; క్రూర యుద్ధాగ్ని జ్వాలలు దానిని ఎన్నడూ మాడ్చివేయలేవు".

మన భూగోళం యీ అనంత విశ్వంలో ఎగిరే ఒక రోదసి నౌక వంటిది; ఆ నౌకలోని సిబ్బంది శాంతియుతంగా, స్నేహపూర్వకంగా వుండాలి.

దూర రోదసి శాంతియుత అన్వేషణలో సోవియట్ - భారత సహకారానికి ఉత్తమ ఫలితాలు వచ్చాయి. భవిష్యత్తులో కూడా యీ రంగంలో యింకా ఎంతో సాధించవలసివుంది నూతన విజయాలు లభిస్తాయి దీనికి విశ్వసనీయ పునాది, కాల పరీక్షకు తట్టుకొని నిలిచిన ప్రయోగ వేదిక మన ఉభయ దేశాల మధ్యనున్న మైత్రి, బహుముఖ సోవియట్ - భారత సహకారమూను.

దూర రోదసి మొదలుకొని భూగర్భంలో దాగివున్న ఖనిజ నిక్షేపాలు-యివీ అచ్చితంగా చెప్పాలంటే సోవియట్-భారత సహకార పరిధి. దశాబ్దాలుగా మన ఉభయ దేశాలు విద్యుత్ ఉత్పాదనలో, బొగ్గు గనుల తవ్వకంలో, చమురు తోడకంలో సహకరించుకుంటున్నాయి. భారతదేశంలో చమురు నిక్షేపాలు వున్నాయని కనిపెట్టింది సోవియట్ శాస్త్రవేత్తలే; మొదటి చమురుక్షేత్రాన్ని కనిపెట్టింది కూడా వీరే. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశంలో చమురు పరిశ్రమ లేదనే విషయాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు యీ రంగంలో భారతదేశం బ్రహ్మాండమైన ప్రగతి సాధించినదనే చెప్పాలి 1951 లో చమురు ఉత్పత్తి 170,000 టన్నులు మాత్రమే ఉండేది భారతదేశంలో చమురు వెతికినా ఎక్కడా కనపడదని

బ్రిటిష్ అమెరికన్ ప్రవీణులు చెబుతూ వచ్చారు. జవహర్లాల్ నెహ్రూ తన పెర్వాణి మీద చమురు మరకలను సగర్వంగా, దరహసితవదనంతో పార్లమెంటులో ప్రదర్శించిన ఘటన సోవియట్, భారత చమురు నిపుణులకు యింకా జ్ఞాపకం వుంది. సోవియట్ ప్రవీణుల సహాయంతో అంకలేశ్వర్‌లో కనిపెట్టిన మొదటి చమురు నిక్షేపాన్ని నెహ్రూ చూడటానికి వెళ్ళినప్పుడు పెర్వాణిమీద పడిన చమురు చుక్కలు అవి. 1960–1968 మధ్యకాలంలో సోవియట్ సహాయంతో కాంబే సింధు శాఖలో మొదటి సహజ వాయువు క్షేత్రాన్ని కనిపెట్టాడు.

ఇంతవరకూ భారతదేశం వెలికితీస్తున్న చమురుకన్న దిగుమతి చేసుకుంటున్న చమురే ఎక్కువగా వుంటూ వచ్చింది; సహజంగానే యీ "నల్ల బంగారం"లో సాధ్యమైనంత త్వరగా స్వయం సమృద్ధి సాధించడానికి భారతదేశం కృషి జరుపుతూంది; యీ కృషిలో సోవియట్-భారత సహకారం ఎంతో కీలక పాత్ర వహిస్తోంది.

సోవియట్ యూనియన్, భారతదేశానికి చమురు, చమురు ఉత్పత్తులను సరఫరా చేసింది. అయితే భారతదేశంలో చమురు తవ్వకం, చమురు అన్వేషణ యింతకన్నా చాలా ఎక్కువ. ముఖ్యం. అకడమిక్ ఆర్కాంగెల్స్కీ అనే సోవియట్ సీస్మిక్ పరిశోధక నౌక జరిపిన సర్వేలో బాంబే సింధుశాఖలో చమురు నిల్వలు ఉన్నట్టు బైటపడింది; దీనిమూలంగా వచ్చే కొద్ది సంవత్సరాల్లో సముద్ర తలంనుంచి 10 మిలియన్ టన్నులు పెరుగుతుంది

సోవియట్ యూనియన్ భారతదేశానికి 1000 మిలియన్ రూపాయల విలువగల డ్రిల్లింగ్. యింకా యితర పరికరాలను సరఫరా చేసింది. 200 మంది సోవియట్ చమురు నిపుణులు భారతదేశానికి వెళ్ళారు; 500 మంది భారతదేశ నిపుణులు సోవియట్ యూనియన్‌లో శిక్షణ పొందారు దాదాపుగా 10 వేలమంది భారతీయులు, భారతదేశంలో సోవియట్ – భారత సహకార ప్రాజెక్టులో చమురు నిపుణుల వృత్తిని నేర్చుకున్నారు. 40 కి పైగా చమురు, సహజ వాయువు క్షేత్రాలను భారతదేశంలో సోవియట్ – భారత చమురు అన్వేషకుల సంయుక్త కృషిద్వారా కనిపెట్టడం జరిగింది. భారతదేశ మొత్తం చమురు ఉత్పత్తిలో వీటి వాటా మూడింట రెండు వంతులు. సోవియట్ సహాయంతో భారతదేశం ఆరు చమురు శుద్ధి కర్మాగారాలను, అనేక చమురు అన్వేషణ సదుపాయాలను, చమురు తోడకం సదుపాయాలను నిర్మించింది.

భారత చమురు పరిశ్రమకోసం ఒక పరిశోధనా కేంద్రాన్ని సోవియట్ సహాయంతో డెహ్రాడూన్‌లో నెలకొల్పింది; ప్రభుత్వరంగానికి చెందిన చమురు. సహజ వాయువు కమీషన్ కేంద్ర కార్యాలయం అక్కడే వుంది. ఈ కేంద్రంలో చమురు

హావకల్పనా వ్యవస్థ, పరిశోధన, శిక్షణా సంస్థలు ఉన్నాయి; యీ రెండూ సోవియట్ నిపుణుల సహాయంతో నెలకొల్పారు.

సోవియట్ సహాయంతో మధురలో కర్మాగార నిర్మాణాన్నిబట్టి సొంతంగా చమురుశుద్ధి కర్మాగారాలను నిర్మించుకోవటంలో భారతదేశం ఎంతగా పురోగమించిందో అర్థం చేసుకోవచ్చు. కొన్ని భారతదేశ సంస్థలు మాత్రమే కొయాలి బరౌనిలలో యిటు వంటి ఫ్యాక్టరీల నిర్మాణంలో పాల్గొంటూ, మధురలో చమురుశుద్ధి కర్మాగార నిర్మాణంలో, రూపకల్పన మొదలుకొని, నిర్మాణం వరకూ ఉభయదేశాలు సమానంగా పాల్గొన్నాయి. సోవియట్ ప్రతినిధులు రూపొందించిన ఇంజనీరింగ్ రూపకల్పనకు భారతీయులు రూపొందించిన రూపకల్పన భాగాలను జోడించారు. ఇంజనీరింగ్ పరిక రాలను సోవియట్ యూనియన్ సరఫరా చేసింది; కాగా భారతీయులు అనుబంధ సమ సామాలను సమకూర్చారు. చమురు శుద్ధి కర్మాగారాన్ని పనిలో పెట్టేటంతవరకూ సోవియట్ ప్రతినిధులు సాంకేతిక సమాచారాన్ని అందజేశారు; అయితే భారతీయులే మొత్తం సొంతంగా నిర్మించారు. నిర్మాణ ప్రదేశంలో మొత్తం 3 వేలమంది పని చేయగా, పదిమంది సోవియట్ ప్రతినిధులు మాత్రమే సహాయాన్ని అందజేశారు. ప్రస్తుతం మధుర చమురు శుద్ధి కర్మాగారం భారతదేశంలోకెల్లా పెద్దది; ఏటా యిది ఆరు మిలియన్ టన్నుల చమురును ఉత్పత్తి చేస్తోంది; కొయాలి, బరౌనిల ఉత్పాదకశక్తి కన్నా దీని ఉత్పాదకశక్తి రెండు రెట్లు ఎక్కువ.

చమురు రంగంలో సోవియట్ యూనియన్, భారతదేశాలమధ్య సహకారం 1986 ఆరంభంలో ఒక కరారునామాపై కుదిరిన సంతకాల ప్రకారం కొనసాగుతుంది. కరారునామా ప్రకారం సోవియట్ యూనియన్ దక్షిణ భారతదేశంలోని కావేరీనది డెల్టా ప్రాంతంలో కాంబే సింధు శాఖలో చమురు అన్వేషణ మొత్తం 8,200 చదరపు కిలో మీటర్ల ప్రాంతంలో కొనసాగిస్తుంది; తన ప్రతినిధులను భారతదేశానికి పంపుతుంది; సోవియట్ చమురు కర్మాగారాల్లో భారతీయ చమురు కార్మికులకు శిక్షణ యిస్తుంది. సోవియట్ సహాయంతో కాంబే సింధు శాఖలో చమురు బావుల ఉత్పాదకతను పెంచ డానికి అన్వేషణ కార్యక్రమాన్ని ఉధృతం చేస్తారు

1985 మే నెలలో సోవియట్ యూనియన్‌లో భారత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అధికార పర్యటన జరిపినప్పుడు సోవియట్ యూనియన్, భారతదేశం మధ్య ఆర్థిక, సాంకేతిక సహకారంపై సంతకాలు జరిగిన ఒప్పందాన్ని అమలుజరపడానికి ఉద్దేశించిన నిర్దిష్ట చర్యల్లో యీ కరారునామా ఒకటి.

భారతదేశంలో మొట్టమొదటిగా చమురును కనుగొన్న సోవియట్ నిపుణుడు ప్రొఫెసర్ కలినిన్ యిలా చెప్పారు ; "భారతదేశంలో దాని ఆర్థిక వ్యవస్థ అవసరాలు తీరేటంతగా చమురు, సహజవాయువు వనరు లున్నాయి ఏటా 35 మిలియన్ టన్నుల చమురు, 37,0000 మిలియన్ ఘనపు మీటర్ల సహజ వాయువును భారతదేశం ఉత్పత్తి చేయగలదని అంచనా." ఆయన జోస్యం నిజమవుతున్న విషయాన్ని మనం యిప్పుడు గమనించగలం.

* * * *

1986 ఆగస్టు 15 న భారతదేశం 39 వ స్వాతంత్ర్యదిన వార్షికోత్సవాన్ని జరుపుకుంది. వ్యవసాయ రంగంలో సోవియట్-భారత సహకార 30 వ వార్షికోత్సవం కూడా 1986 సంవత్సరంలోనే. నిధులు, ప్రణాళికా రచన రూపంలో భారీస్థాయిలో సోవియట్ సహకారంతో సూరత్‌గఢ్‌లో నిర్మించిన తొలి ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాన్ని పనిలో పెట్టడంతో యీ సహకారం ప్రారంభమైంది

భారతదేశం దాదాపుగా ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించింది. ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పేర్కొన్నట్టు అత్యంత సమర్థవంతమైన ప్రక్రియల వినియోగం, శ్రేష్టమైన విత్తనాలు, ఖనిజ ఎరువుల వినియోగం మూలంగా భారతదేశం ప్రజలకు ఆహార పదార్థాలను సరఫరా చేసే తీవ్ర సమస్యను పరిష్కరించగలిగింది.

రాజస్థాన్ రాష్ట్రంలో వున్న సూరత్‌గఢ్‌ను నేను మొదటిసారి సందర్శించిన విషయం నాకు యింకా జ్ఞాపకం వుంది. ఆరోజు ఎండ మండిపోతూంది. సిమెంట్ రోడ్డు మీద అక్కడక్కడ దారా యిసక వుంది ఎక్కడ చూసినా, కనుచూపు మేరలో యిసుక దిబ్బలే. ఇక్కడో చెట్టు, అక్కడో మొక్క; నెత్తిమీద దహించివేసే సూర్యుడు.

గోధుమరంగు ఇసుకమీద, ఒక బ్రహ్మాండమైన ఆకుపచ్చని పువ్వులా, పొలాలు 11 వేలకు పైగా హెక్టార్ల ప్రాంతంలో కాయ ధాన్యాలు పండిస్తారని విన్నాను. ప్రతి ఏటా యీ క్షేత్రంలో 10 వేల టన్నులకు పైగా ధాన్యం. 6 వేల టన్నుల గోధుమ, 5 వేల టన్నుల చిక్కుళ్ళు పండుతున్నాయి. సూరత్‌గఢ్ నుంచి విత్తనాలు దేశమంతటా సరఫరా అవుతున్నాయి

రిపేరు వర్క్‌షాపులను సందర్శించడంతో క్షేత్రంలో నా పర్యటన ప్రారంభమైంది. వీటికి కావలసిన పరికరాలను సోవియట్ యూనియన్ 1956 లో సరఫరాచేసింది. ట్రాక్టర్లు, పంటకోతల యంత్రాలు, లారీలు కూడా సోవియట్ యూనియన్ కానుకగా యిచ్చింది 1981 లో క్షేత్ర సాంకేతిక ప్రాతిపదికను గణనీయంగా ఆధునికవంతం

హారు; దీనికి కారణం సోవియట్ యూనియన్ 25 ట్రాక్టర్లు – 15 ధాన్యం వంట కోతల యంత్రంతోసహా కొత్త యంత్రాలను బహూకరించడమే.

అనంతమైన సముద్రంలా కనిపిస్తున్న గోధుమ పొలాల్లో పంట కోతల యంత్రాలు వంచిన తల ఎత్తకుండా పనిచేస్తున్నాయి; ఆ వచ్చిన పంటను లారీలు హడావుడిగా వేరే చోటుకు చేరవేస్తున్నాయి. సూరత్‌గఢ్ క్షేత్రంలో పంటలు ఎప్పుడూ బాగానే పండుతాయి. రైతుల జీవన ప్రమాణాలను ఎప్పుడూ సంతృప్తికరంగా వుంచ డానికి క్షేత్ర ఆదాయాలే కారణమని దాని మేనేజర్ ఎస్. సింగ్ నాతో చెప్పారు. ఈ వ్యవసాయ క్షేత్రానికి సొంతంగా ఒక పాఠశాల, ఆసుపత్రి వున్నాయి. మీ యంత్రాలు అద్భుతంగా పనిచేస్తున్నాయి. వాటిని నడపడంలో మా వాళ్ళకు ఏ సమస్యా ఎదురవడం లేదు. ఈ యంత్రాలను రూపొందించిన సోవియట్ నిపుణులే వీరికి శిక్షణ యిచ్చారు " అని మేనేజర్ ఎంతో సంతృప్తితో చెప్పారు.

నేను సూరత్‌గఢ్‌లో చూసిన ట్రాక్టర్లు, పంట కోతల యంత్రాలు, లారీలూ భారతదేశ వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేస్తున్న సోవియట్ వ్యవసాయ యంత్రాల్లో ఒక చిన్న భాగం మాత్రమే. ప్రస్తుతం దాదాపుగా 40 వేల సోవియట్ ట్రాక్టర్లు, వందకు పైగా పంట కోతల యంత్రాలు పనిచేస్తున్నాయి. సోవియట్ టి - 25 ట్రాక్టర్లు ఫరీదాబాద్‌లో హర్ష ట్రాక్టర్ కంపెనీలో నిర్మాణమవుతున్నాయి; సోవియట్ విదేశాంగ వాణిజ్య సంస్థ ప్రొమ్మాష్ ఎక్స్‌పోర్ట్ సహకారంతో యీ కంపెనీ నిర్మాణమైంది.

సూరత్‌గఢ్ వ్యవసాయక్షేత్ర ప్రాధాన్యానికి కారణం అది దేశానికంతటికీ ఉన్నత శ్రేణి విత్తనాలను సరఫరా చేయడమేకాదు దాని ఆదర్శ ప్రభావం కూడా. 1956 లో యిటువంటి క్షేత్రం యిది ఒక్కటే; ప్రస్తుతం భారతదేశంలో యిటువంటి క్షేత్రాలు చాలా వున్నాయి. వీటిలో ఏడింటిని సోవియట్ సహాయంతో నెలకొల్పారు. సూరత్‌గఢ్ భారతదేశ తొట్టతొలి ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం; వ్యవసాయంలో సోవియట్-భారత సహకార తొలి మొలక.

వ్యవసాయంలో ద్విపక్ష సహకారం, ఆర్థిక వ్యవస్థలోని యితర రంగాలలో కూడా ప్రధాన పాత్ర వహిస్తోంది; ఉదాహరణకు, వాణిజ్యం, వ్యవసాయ దిగుబడులు, భారతదేశం నుంచి సోవియట్ దిగుబడులలో అధిక భాగం వుంటాయి ఈ దిగుబడు లలో కాఫీ, పొగాకు, మిరియాలు, జీడిపప్పు, పత్తి, అల్లిన ఉన్ని దుస్తులు, దుస్తులు, పాదరక్షలు, రగ్గులు మొదలైనవి వున్నాయి

ఇతర రంగాలలో మాదిరిగానే, వ్యవసాయ రంగంలో మన ఉభయ దేశాల మధ్య సహకారానికి అవకాశాలు ప్రోత్సాహకరంగా వున్నాయి. 1985 మే లో ప్రధాని

శ్రీ రాజీవ్‌గాంధీ సోవియట్ పర్యటన సందర్భంగా 2000 వ సంవత్సరం వరకూ కుది రిన సహకార ఒప్పందాలు హామీ కల్పిస్తున్నాయి.

భారతదేశానికి వెన్నెముక అయిన వ్యవసాయరంగం ఎలా మార్పు చెందు తున్నదో సూరత్‌గడలో చూడవచ్చు. వ్యవసాయ క్షేత్ర మేనేజర్ క్షేత్రాన్ని అంతా నాకు చూపుతూ భారతదేశ భావి వ్యవసాయదారుని గురించి మాట్లాడారు. భారతదేశంలో బాగా వేడిగా వుండే ప్రదేశం రాజస్థాన్, శతాబ్దాల తరబడి రైతులు ప్రకృతి చాంచ ల్యాన్ని తట్టుకోవలసి వచ్చింది అతివృష్టి, అనావృష్టి వుంటే పంటలు పండవు పంటలు పండకపోతే, కాటకం. వ్యాధులు, మరణాలూ వస్తాయి. "రాజస్థాన్‌లో నీరు అంటే ప్రాణం అని అసలు అర్థం" అన్నారు మేనేజర్.

సోవియట్ యూనియన్‌లో నిర్మాణమైన ఆయన కారు గాజ్-68 పొంగి పొరలుతున్న ఒక కాలువవద్ద ఆగింది. నీళ్ళు తాగడానికి వచ్చి ఒక గొర్రెలమంద మా దారికి అడ్డు వచ్చింది. ఎండ తట్టుకొనడానికి గొర్రెల్ని తోలుకు వస్తున్న ఆ కుర్రవాడు నీళ్ళలోకి దిగాడు. మేనేజర్ నీళ్ళలో కేరింతలు కొడుతున్న ఆ పిల్లవాడికేసి చూస్తూ యిలా అన్నారు : "మేము యీ క్షేత్రాన్ని పెంపొందిస్తున్నప్పుడు యిక్కడ ఒక్క చుక్క నీళ్ళు కూడాలేవు. ఆ మాటకు వస్తే అన్నీ సమస్యలూనే వుండేవి క్షేత్రాలను పెంపొందించడానికి, యిటువంటి కాలవలను నిర్మించడానికి అవసరమైన యంత్రాలను, వనరులను సమకూర్చిన సోవియట్ ప్రజలకు మేము ఎంతో కృతజ్ఞులం. నీరు అంటే ప్రాణం అని మాకు అర్థం "

మేము కాలవ ఒడ్డునే నుంచుని ఆ పిల్లవాడికేసి అసూయగా చూస్తున్నాం. కొంచెంసేపు అయ్యాక ఆ పిల్లవాడు నీళ్ళలోంచి బయటకు వచ్చాడు. పెద్దయ్యాక ఏమి అవుతావు అని నేను అడిగాను. "ఆ పంట కోతల యంత్రాన్ని నడుపుతాను" అన్నాడు ఆ పిల్లవాడు దృఢంగా.

• • • •

పరస్పర లాభదాయకమైన సోవియట్ - భారత వాణిజ్యం సత్వరాభివృద్ధి చెందు తోంది 1953 లో ఉభయ దేశాల మధ్య తొలి వాణిజ్య ఒప్పందం కుదిరినప్పుడు, ద్విపక్ష వాణిజ్య టర్నోవర్ రు. 13 మిలియన్‌లు వుండేవి 1985 డిసెంబర్ చివరిలో మరొక వాణిజ్య ఒప్పందం కుదిరింది; యిది 26,285 మిలియన్ రూపాయల ద్విపక్ష వాణిజ్యానికి వీలుకల్పిస్తుంది.

హిందుస్తాన్ టైమ్స్ పేర్కొన్నట్టుగా భారతదేశం సోవియట్ యూనియన్ తోనూ, యితర సోషలిస్టు దేశాలతోనూ రూపాయల్లో తన వాణిజ్యాన్ని బాగా అభివృద్ధి

చేస్తోంది దీనివల్ల విదేశ మారక ద్రవ్యం అవసరం వుండదు. రెండు దేశాల మధ్య వాణిజ్యం పెంపొందడానికి దీనివల్ల ఎంతో వీలు కలుగుతుంది. భారతదేశ పరిశ్రమలు సాధించిన విజయాల దృష్ట్యా సోవియట్ యూనియన్‌లో భారతదేశ వస్తువులపట్ల పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా, ఒప్పందంలో నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిగా వాస్తవికంగా వున్నాయి. సోవియట్ యూనియన్ భారతదేశానికి భారీ ఇంజనీరింగ్ సరకుల ఎగుమతిని ఎక్కువ చేయగా, భారతదేశం సోవియట్ యూనియన్‌కు ఎక్కువ వ్యవసాయ పంటలను, ఖనిజాలను, రసాయన సరకులను, తోలు వస్తువులు, జౌళి వస్త్రాలు, ఇంజనీరింగ్ సరకులను ఎగుమతి చేస్తోంది.

ఒప్పందంలోని మరొక అంశాన్ని హిందుస్తాన్ - టైమ్స్ వివరిస్తూ అది సోవియట్ యూనియన్‌లో భవిష్యత్తులో హోటళ్ళ నిర్మాణం, నిర్వహణలో భారతదేశ కంపెనీల భాగస్వామ్యమని పేర్కొంది. సోప్ పౌడర్, టూత్‌పేస్టు, ముఖ అలంకరణ సామగ్రి వంటి భారతదేశ వాడకం సరకులకు సోవియట్ యూనియన్‌లో డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. ద్విపక్ష ఒప్పందం మూలంగా వాడకం సరకులను తయారుచేసే ప్రముఖ భారతీయ సంస్థల సరకులు సోవియట్ మార్కెట్లో ప్రవేశిస్తాయి.

భారతదేశంలో 58 పారిశ్రామిక, కర్మాగార సంస్థలు గత మూడు దశాబ్దాల సహకారంతో సోవియట్ సహాయంతో నిర్మాణమయ్యాయి మరో 30 కర్మాగారాలు నిర్మాణంలోనూ, రూపకల్పన దశలో వున్నాయి. ఇవి జాతీయ దుక్క ఇనుము, ఉక్కు ఉత్పత్తిలో 40 శాతం, ఇనుము, ఉక్కు పరిశ్రమలో దాదాపుగా 80 శాతం పరికరాలు, విద్యుత్ యింజనీరింగ్ పరికరాల్లో 55 శాతం, విద్యుచ్ఛక్తిలో 10 శాతం, చమురు ఉత్పత్తులలో 60 శాతం, బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన భాగం, పరికరాలు, వైద్య పరికరాలు, ధాన్యం యితర ఉత్పత్తులలో గణనీయమైన భాగం వున్నాయి

సోవియట్ సహాయంతో నిర్మాణమైన సమసాయాలు దేశ ప్రభుత్వరంగానికి వెన్నెముకగా రూపొందాయి. దేశ ఆర్థిక స్వాతంత్ర్యానికి ప్రాతిపదిక అయ్యాయి. దేశ పారిశ్రామికీకరణలో ప్రభుత్వ రంగం కీలకపాత్ర వహిస్తున్నాయి. 1984-85 ద్రవ్య సంవత్సరంలో పన్నులు అనంతరపు లాభాలు రు 9,500 మిలియన్‌లకు చేరుకున్నారు. ఇంతేకాదు, గడచిన దశాబ్దంలో ప్రభుత్వ రంగంలోని కర్మాగారాలు ఉత్పత్తి చేసిన వస్తువుల ఎగుమతిమూలంగా ఆదాయం పదిరెట్లు పెరిగి 1983-84 ద్రవ్య సంవత్సరంలో రు 54,000 మిలియన్‌లకు చేరుకుంది.

ఇటీవలి సంవత్సరాలలో ద్విపక్ష సహకారం విజయవంతంగా పెంపొందుతున్నది. సోవియట్ - భారత కర్మాగారాలు తమ సొంత అవసరాలకే గాక, తృతీయ

దేశాల అవసరాలకు కూడ యింజనీరింగ్ ఉత్పత్తులను విస్తృత స్థాయిలో తయారు చేస్తున్నాయి. ప్రధాని రాజీవ్‌గాంధీ మాస్కో పర్యటన సందర్భంగా ఉభయ పక్షాలు సోవియట్ యూనియన్, భారతదేశాల మధ్య 2000 వ సంవత్సరం వరకూ ఆర్థిక, వాణిజ్య, శాస్త్ర, సాంకేతిక సహకారంపై ఒప్పందం కుదిరింది; భారతదేశంలో అనేక ప్రధానమైన నూతన ప్రాజెక్టుల నిర్మాణంలో సోవియట్-భారత సహకారంపై ఒప్పందం కుదిరింది. మన ఉభయ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను విస్తరించి, ప్రగాఢం చేయడానికి యీ రెండు ఒప్పందాలు తోడ్పడుతాయి.

మిహాయిల్ గోర్బచేవ్ భారతదేశ సందర్శన సమయంలో, సోవియట్ యూనియన్, భారతదేశాల మధ్య ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక సహకారంపై ఒక ఒప్పందం కుదిరింది. సోవియట్-భారత సంబంధాల చరిత్రలో యీ ఒప్పందం విస్తృతి అపూర్వమైనది. కీలక పరిశ్రమలలోని భారీ సముదాయాల నిర్మాణంలో, వాటి ఆధునీకరణలో సోవియట్ యూనియన్ భారతదేశానికి సాయం చేస్తుంది; అనుకూలమైన షరతులపై రుణాలను మంజూరు చేస్తుంది. ప్రత్యేకించి, తెహరీ జల విద్యుత్ కేంద్రం నిర్మాణంలో, బొకారో ఇనుము - ఉక్కు కర్మాగారం పునర్నిర్మాణం, ఆధునికీకరణలో జరియా బొగ్గు క్షేత్రాలలో నాలుగు గనులు తవ్వడానికి, పశ్చిమ బెంగాలులో హైడ్రో కార్బన్ల సమగ్ర అన్వేషణలో సాయపడుతుంది.

ద్విపక్ష వాణిజ్యానికి కూడా నూతన ప్రోత్సాహం లభించింది. 1986-1990 సంవత్సరాలకు ద్విపక్ష వాణిజ్య ఒప్పందం వాణిజ్య టర్నోవర్‌లో రెండుసార్లు పెరుగుదలకు, వాణిజ్యం వైవిధ్యపూరితం చేయడానికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శ్రద్ధ వహించడానికి వీలుకల్పిస్తుంది.

పారిశ్రామిక, వ్యవసాయోత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానాల్లో వున్న దేశాల్లో ఒకటిగా వుంది. దేశ ప్రభుత్వ రంగంలోని ఫ్యాక్టరీలు, వ్యవసాయ క్షేత్రాలు యిందుకు కారణం. ప్రధానంగా సోవియట్ సహాయంతో నిర్మాణమైన యీ ఫ్యాక్టరీలు, వ్యవసాయ క్షేత్రాలు దేశ పారిశ్రామిక, వ్యవసాయ రూపురేఖల్ని మార్చివేశాయి. నూతన ఆధునిక పట్టణాలు, జనావాసాలు వీటి చుట్టూ వెలిశాయి. భారతదేశంలో వీటికి "సంక్షేమ దీపులు ' అని పేరు. ఈ ఫ్యాక్టరీలు, కర్మాగారాలతో భారతదేశ కార్మికులు కూడా పరివర్తన చెందారు. భారతదేశ కార్మికులు యిప్పుడు ఎటువంటి ఆధునిక కర్తవ్యాలనైనా పరిష్కరించగలరు.

V ఆత్మిక ఆకర్షణ

1987 లో అక్టోబర్ సోషలిస్టు మహా విప్లవ 70 వ వార్షికోత్సవం, భారతదేశ స్వాతంత్ర్య దిన 40 వ వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ యూనియన్, భారత దేశాలు సాంస్కృతిక ఉత్సవాలను ఆదాన ప్రదానం చేసుకుంటాయి. సోవియట్ ప్రజలు ప్రాచీన భారతదేశ సాంప్రదాయిక నృత్యాలను, సమకాలీన భారతదేశ చిత్రాలను చూస్తారు. ప్రసిద్ధి చెందిన భారతీయ హస్తకళా నిపుణులు తయారు చేసిన వస్తువులు, భారతీయ శిల్పుల కళాఖండాలను ప్రదర్శించడం జరుగుతుంది. అపూర్వమైన సంగీత కచ్చేరీలు జరుగుతాయి రుచికరమైన భారతీయ వంటకాలను రుచిచూసే అవకాశం కూడా సోవియట్ ప్రజలకు లభిస్తుంది. భారతీయులకు అత్యుత్తమమైన సోవియట్ సాంప్రదాయక, వర్తమాన కళాకృతులను చూపే అపూర్వ అవకాశం లభిస్తుంది. మన ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక ఉత్సవాలు యింత పెద్ద ఎత్తున జరగడం యిదే మొదటిసారి

భారత-రష్యాల మధ్య, సోవియట్-భారత దేశాల ప్రజల మధ్య ఆత్మిక ఆకర్షణ పరస్పరమైనది, సుదీర్ఘమైనదీను ఈ ఆకర్షణకు ఉదాహరణలు కోకొల్లలు; యివి ఒక్క సాంస్కృతిక రంగానికే కాక, అనేక జీవన అంశాలకుకూడా చెందుతాయి.

భారతదేశంలో రష్యన్‌భాషపట్ల ఆసక్తి చాలా ఎక్కువగా వుంది. అదేవిధంగా సోవియట్ యూనియన్‌లో భారతీయ భాషలపట్లకూడా యిదేవిధమైన ఆసక్తి వుంది. న్యూఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో రష్యన్ భాషాధ్యయన కేంద్రాన్ని నేను సందర్శించాము. రష్యన్ భాషను, సాహిత్యాన్ని అధ్యయనం చేయడానికి యిది భారతదేశంలోని ప్రధాన సంస్థ యిది. ఈ కేంద్రాన్ని 1965 లో నెలకొల్పారు ఇక్కడి విద్యార్థులకు రష్యన్‌భాషలో ఒక గీతం వుంది. దాని చరణాలు చాలా సరళంగా వుంటాయి. మహత్తర కవితతో పోల్చితే విరుద్ధంగా వుండవు. కానీ ఆ చరణాల్లో ఎంతో నిజాయితీ వుంది. కేంద్రంలో మీకు బాగా పరిచయం ఏర్పడిన

తర్వాత యీ చరణాలు ఎంతో గోచరమైనవిగాను, నిజమైన వస్తువుతో కూడుకున్నవిగానూ కనిపిస్తాయి.

మన దేశానికి ఎంతో దూరంగా హిమాలయాల కావల వున్నది ఓ సువిశాల రాజ్యం దాని గురించి మనకు తెలిసినది కొంచమే అయినా అది ఆకట్టుకుంటున్నది మన హృదయాలను, దృష్టిని.

సోవియట్ యూనియన్‌లోని మాస్కో విశ్వవిద్యాలయంలో చదువుకొనడానికి యీ కేంద్రంనుంచి వచ్చిన మొదటి ఐదుగురు విద్యార్థుల్లో జహరమ్ వీర్ ఒకరు. "నేను ఒక సాంకేతిక విద్యాసంస్థలో చదువుకుంటున్నప్పుడు రష్యన్ భాషాధ్యయన కేంద్రాన్ని నెలకొల్పారని విన్నాను. అప్పుడు నాకు సోవియట్ యూనియన్ గురించి తెల్సినది చాలా తక్కువ. అసలు ఏమీలేదనే చెప్పాలి. మురాదాబాద్ అనే చిన్న పట్టణానికి చెందిన వాణ్ణి, అయితే మీ దేశం మా దేశానికి ఎంతో ఆప్తురాలని నాకు తెలుసు. నేను నిస్సంకోచంగా ఆ కేంద్రానికి వెళ్ళాను. బహుశా యిందుకు చెఖోవ్‌నే 'నిందించ' వలసి వుంటుందనుకుంటాను. ఆయన రాసిన కథల్ని నేను హిందీలో చదివాను" అని వీర్ జ్ఞాపకం చేసుకున్నారు.

ఈ కేంద్రం సోవియట్ యూనియన్‌కు, భారతదేశ యువతరానికి మధ్య ఒక సాంస్కృతిక వారధి. అయితే యీ వారధి పటిష్ఠంగా, విశ్వసనీయంగా వుండటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు చాలా కష్టపడి పనిచేయాలి.

పుష్కిన్, గోర్కీ, టాల్‌స్టాయ్‌లను
రష్యన్‌లో చదవాలనుకుంటే
పిల్లవాడా, నువ్వు ఎంతో కష్టపడి, ఎంతో శ్రద్ధగా
చదవాలి మా మంచి చదువు

టాల్‌స్టాయ్, పుష్కిన్, గోర్కీ పటాలు గోడల నుంచి విద్యార్థులకేసి చూస్తుంటాయి. కేంద్ర లైబ్రరీలో రష్యన్, సోవియట్ కావ్యాలున్నాయి. ఇవి గ్రాడ్యుయేషన్ పత్రాలకు, సిద్ధాంత వ్యాసాలకు ఎంతో ఉపయోగకరంగా వున్నాయి ఏదేమైనా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి. వీరికి అనేక వేల గ్రంథాలు, టేపు రికార్డర్లు, టైపు రైటర్లు, భాషా ప్రయోగశాల ఉన్నాయి. ఇవన్నీ సోవియట్ యూనియన్ నుంచి కానుకగా లభించాయి. జహరము వీర్ సాయంకాల తరగతులకు శాస్త్ర, సాంకేతిక విషయాలను అనువాదం చేస్తుంటారు. నేను చెఖోవ్ రచనపట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తాను. ఆయన రచనలు చాలా యిష్టం" అన్నారు ఆయన.

ఈ కేంద్రం నుంచి పట్టభద్రులైనవారు ప్రభుత్వ మంత్రిత్వ శాఖల్లోనూ, పరిశోధనా సంస్థలలోనూ, భారతదేశంలోని అతి పెద్ద గ్రంథాలయాలలోనూ, ఫిలాయీ

బొకారో ఉక్కు కర్మాగారాల్లోనూ, విశాఖపట్టణంలోనూ, యింకా అనేక సోవియట్-భారత స్నేహ యోజనాలలోనూ పని చేస్తున్నారు.

బహుశా టీచర్లు, సోవియట్ యూనియన్ యీ కేంద్రానికి యిచ్చిన కానుకల్లో మహత్తరమైన కానుక. 1965 లో యీ కేంద్రంలో 14 మంది రష్యన్ భాషను బోధించే టీచర్లల్లో ఇద్దరు మాత్రమే భారతీయులు. ప్రస్తుతం స్థానికులే చాలామంది ఉన్నారు.

ఈ కేంద్రం ఎంతో సమన్వయ కృషి జరుపుతోంది. భారతదేశంలోని అనేక విశ్వవిద్యాలయాల్లో రష్యన్ భాషను బోధిస్తున్నారు. ఇస్కస్ కార్యాలయాల్లో రష్యన్ భాషా సంస్థలను వలంటీరు లెక్చెరర్లు నెలకొల్పారు; ఇక్కడ అనేక కోర్సులను అభ్యసించవచ్చు. రష్యన్ భాషపట్ల, సోవియట్ యూనియన్‌పట్ల పెరుగుతున్న ఆసక్తి తీర్చడానికి భవిష్యత్తులో యీ కేంద్రం యింకా ఎక్కువ ముఖ్యమైన పాత్ర వహిస్తుం దనడంలో సందేహం లేదు.

భారతదేశంలో రష్యన్ భాషను బోధించే టీచర్లు ఉన్నారు కానీ వీరంతా న్యూఢిల్లీలోనే వున్నారు కానీ సరిపడనంతమందిలేరు. రష్యన్ భాష నేర్చుకోవాలనుకుంటున్న వారి సంఖ్య అంతకంతకూ ఎక్కువవుతోంది. కొంతమంది ఉత్సాహవంతులు రష్యన్ భాషను ఎంతో బాగా నేర్చుకుని వారే బోధించడం మొదలు పెడతారు. అటువంటి యిద్దరిని నేను పరిచయం చేస్తాను.

విష్ణు అనువాదకుడు పగలు భిలాయ్ ఇనుము-ఉక్కు కర్మాగారంలో పనిచేస్తాడు. సాయంత్రం రష్యన్ భాషను బోధిస్తాడు.

అయితే విష్ణు చిన్నపిల్లవాడిగా వున్నప్పుడు ఎన్నడూ 'సోవియట్ యూనియన్' అనేమాట వినలేదు. ఆయన గ్రామంలో తెల్లవారిని భయంతోనూ, అనుమానంతోనూ చూసేవారు 'ఇంగ్లీషువాడికీ, రష్యన్‌కిమధ్య మాకుభేదం ఏమీ కనిపించలేదు. తెల్లవాడు తెల్లవాడే యజమాని, పెత్తనం చేసేవాడు మంచిని ఆశించడానికి వీలులేదు' అన్నాడు. కొన్నాళ్ళకు స్వాతంత్ర్యం వచ్చింది విష్ణుకు భిలాయ్‌లో ఉద్యోగం వచ్చింది. "తెల్లవాడు స్నేహితుడు కూడా కాగలడని నేను యిక్కడే గ్రహించాను. రష్యన్లు నాకు స్నేహితులకన్నా ఎక్కువయ్యారు. వారి భాష నేర్చుకోవాలని నాకు ఉన్న ఆసక్తిని కనిపెట్టి వారు నాకు ఉపాధ్యాయులు అయ్యారు. ఆ తర్వాత ఇస్కస్ ప్రతినిధి వర్గంతో నేను మాస్కో వెళ్ళాను అక్కడికి వెళ్ళినతరువాత నాకు రష్యన్ బాగానేవచ్చునని గ్రహించాను రష్యన్ భాషను యితరులకు బోధించాలని కలలు కనడం మొదలు పెట్టింది మాస్కోలోనే."

ఆ తర్వాత కొన్నాళ్ళకు మాస్కో విశ్వవిద్యాలయంలో రష్యన్ భాష అధ్య యనం చేయవలసిందిగా ఆయనకు ఆహ్వానం వచ్చింది. ఆయన మాస్కోలో ఒక సంవ త్సరం ఉన్నారు భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత భిలాయ్ పెన్నాంట్ సంస్థ లోనూ, ఇస్కస్‌లోనూ రష్యన్ భాషను బోధించడం మొదలు పెట్టారు.

"భిలాయ్‌లో రష్యన్ భాషపట్ల ఆసక్తి ఏటేటా పెరుగుతోంది. ఇది సహజమే. ఎందుకంటే చాలామంది నిపుణులు సోవియట్ సాంకేతిక సముదాయాన్ని రష్యన్ భాషలోనే అధ్యయనం చేయాలని భావిస్తున్నారు. కర్మాగార మేనేజిమెంట్ రష్యన్ భాషాధ్యయనానికి ఎంతో ప్రాధాన్యం యిస్తుంది. కర్మాగారంలోని ప్రధాన నిపుణు లందరికీ రష్యన్ తెలుసు. వీరంతా సోవియట్ యూనియన్‌లో ఫ్యాక్టరీలలో శిక్షణా తరగతులకు హాజరయ్యారు నిపుణులందరికీ రష్యన్ భాషలో కనీస పరిజ్ఞానం ఉండా లన్నది ఒక నియమం ఇక్కడ రష్యన్ భాషా సంస్థను నెలకొల్పాలని నేను ఆశిస్తున్నాను."

భిలాయ్‌కి దూరంగా వున్న ముజఫర్ నగర్‌లో రాజేంద్రన్ కుమార్ ఉంటు న్నారు. స్థానిక ఇస్కస్ శాఖలో రష్యన్ భాష గ్రాడ్యుయేషన్ పరీక్ష సమయంలో నేను ఆయనను కలుసుకున్నాను.

ఆయన తన చిన్నతనంనుంచి ఆ సుదూర రష్యాదేశాన్ని సందర్శించాలని కలలు కంటున్నారు.

"సోవియట్ యూనియన్ మా గొప్ప మిత్ర దేశం కావడంలో ఆశ్చర్యం ఏమీ లేదు" అన్నారు రాజేంద్రన్ కుమార్ నవ్వుతూ.

మేము ఒక చిన్న ఆడిటోరియంలో కూచుని వున్నాం. గోడలమీద. వేదికమీద భారత. సోవియట్ పతాకా లున్నాయి కొంతమంది బాలికలు ఎన్నటికీ యుద్ధం రాకూడ దని హిందీలో పాటపాడుతున్నారు. "సదా సూర్యకాంతి ప్రకాశించుగాక ' అనే మీ గీతాన్ని పోలినదే యిదీను ' అని రాజేంద్రన్ వివరించారు. క్రమక్రమంగా హాలు ప్రేక్ష కులతో నిండిపోయింది. పాటల తర్వాత నృత్య ప్రదర్శన జరిగింది ఆ తర్వాత హార్మోనియం శబ్దం మందగించింది, మృదంగం మౌనం వహించింది.

ఆ తర్వాత గ్రాడ్యుయేట్లు తమ డిప్లొమాలు అందుకొనడానికి ఒక్కొక్కరూ టేబుల్ వద్దకు వచ్చారు. వారిలో యువకులతోబాటు పెద్దలు, వయస్సు మళ్ళినవారూ వున్నారు. స్థానిక కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న 45 ఏళ్ళ జగదీష్ శర్మను కలుసుకున్నాను; హిందీ భాష. సాహిత్యం ఆయన అభిమాన అంశాలు. "నేను రష్యన్ సోవియట్ సాహిత్యాన్ని మూల భాషలోనే చదవాలని ఆశిస్తున్నాను ' అని ఆయన వివ రించారు.

యష్‌పాల్‌సింగ్ జగదీష్ శర్మకు మనుమని వయస్సు వుంటుంది. "....లెనిన్, టాల్‌స్టాయ్, పుష్కిన్ - ప్రతి ఒక్కరికీ వీరి భాష తెలియాలి' అని యష్‌పాల్‌సింగ్ రష్యన్‌లో తూచి తూచి నెమ్మదిగా చెప్పసాగాడు. "అంతేకాదు, నేను సోవియట్ యూనియన్‌లో చదవాలని ఆశపడుతున్నాను '

''అందరూ యిలానే అభిలషిస్తుంటారు ' అని రాజేంద్రన్ వ్యాఖ్యానిస్తూ "రండి, యీ సంస్థను చూసి వద్దాం'' అన్నారు నాతో.

ఒక చిన్న భవనం ముందు రష్యన్‌లోనూ, హిందీలోనూ రష్యన్ భాషాధ్యయన సంస్థ అని రాసి వుంది. మేము లోపలికి వెళ్ళాం. మాకు ఒక చిన్న గది, ఆ గదిలో ఎన్నో బల్లలూ, కుర్చీలూ కనిపించాయి. రష్యన్ అక్షరాలు, ఉచ్చారణ రాసివున్న చార్టులు గోడలకు తగిలించి వున్నాయి. "మా ఇన్‌స్టిట్యూట్ ఇక్కడినుంచే మొదలు అవుతుంది. నేను నా తరగతులకు ఆ గదిలో తయారవుతాను'' అని రాజేంద్రన్ పక్క గది చూపించారు. ఆ గదిలో ఒక కుర్చీ బల్ల, పుస్తకాలు, లెనిన్ చిత్రపటం వున్నాయి. ఆ గదిలో గోడకు సోవియట్ యూనియన్ దేశపటం పెద్దది తగిలించి వుంది

"ఇక్కడ చోటు చాలా తక్కువ స్థానిక కళాశాల ఆవరణలో మేము చదువు కొనవలసి వస్తోంది. మాకు ఒక టేప్ రికార్డరు వుంది. కానీ పుస్తకాలు యింకా సరిపడి నన్నిలేవు నిజానికి మేము ఏమీలేని స్థితి నుంచి ప్రారంభించవలసి వచ్చింది. నేను అప్పట్లో మ్యాఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలోని రష్యన్ భాషాధ్య యన కేంద్రంలో నా సిద్ధాంత వ్యాసాన్ని తయారు చేస్తున్నాను, సోవియట్ యూని యన్‌పట్ల, రష్యన్ భాషపట్ల ఎంతటి గొప్ప ఆసక్తి వుందేదో నేను గమనించాను. మా వూరిలో కూడా యింతే అయితే మ్యాఢిల్లీలో మాదిరిగాకాక యిక్కడ ఎవరికీ రష్యన్ భాషరాదు. పాఠ్య పుస్తకాలులేవు. సోవియట్ యూనియన్ గురించిన పుస్త కాలుకూడా ఏమీలేవు. మాది చాలా చిన్న పట్టణం. నేను సోవియట్ యూనియన్‌మీద కొన్ని పుస్తకాలు, రష్యన్ భాషమీద కొన్ని పుస్తకాలను సంపాదించాను ఆ తర్వాత మా ప్రయత్నాలన్నీ సమూహరించాలని నిర్ణయించాం. ప్రారంభంలోనే 45 మంది చేరారు. ఆ విధంగా మా సంస్థ ఆవిర్భవించింది "

దీనిని ఇన్‌స్టిట్యూట్ అనడం కొంచెం సాహసమే. సోవియట్ ప్రమాణాల ప్రకారం యిక్కడ రష్యన్ తరగతులు బోధిస్తారు. అయినా దీనిని ఇన్‌స్టిట్యూట్ అన దమే వబబు' ప్రత్యేకించి ప్రిన్సిపాల్‌కు సంబంధించినంతవరకూ; ఆయన వృత్తి యిదే.

అనేక షిఫ్టులలో ఆయన తన విద్యార్థులకు బోధిస్తారు; తన పరిశోధనకు అంతరాయం రాకుండా ఆయన ఉచితంగా బోధిస్తారు. 'ఉత్సాహవంతుడు' అన్నమాట యిక్కడ సరిగ్గా సరిపోతుంది

1930 ల చివరనుంచి 1950 ల ఆరంభం వరకూ ప్రగతిశీల భారత, సోవియట్ కవిత తులనాత్మక అధ్యయనం - "యిదే ఆయన పరిశోధనకు ఎంచుకున్న యితివృత్తం ఇందులో త్వర్దొవ్‌స్కి, ఇసాకొవ్‌స్కి, సిమనొవ్, అఖ్మతొవ్ మొదలైనవారి కృతులు వుంటాయి. ఆయన పరిశోధన సలహాదారుడు ప్రొఫెసర్ చెలిషేవ్ ఆయన మాస్కోలో వుండేవారు. అత్యంత ఆసక్తిగల ప్రశ్నకు సమాధానం కోసం ఎదురుచూడటం ఏమంత సులభం కాదు.

ముజఫర్‌నగర్‌కు చెందిన ఆ యువకుణ్ణి మాస్కోలో రష్యన్ భాషాఅధ్యాపకుల అంతర్జాతీయ తరగతులకు ఆహ్వానించారు. ఆయన స్వస్థలం నుంచి సోవియట్ రాజధానికి ప్రయాణం 8 గంటలు పట్టింది రెండు గంటలు కారులో, 6 గంటలు విమానంలో

"సోవియట్ యూనియన్‌లో 40 రోజులు ఏపాటి?' అని అడిగి దానికి ఆయన సమాధానం చెప్పారు: "ఆ 40 రోజులూ 40 నిముషాల్లా గడిచిపోయాయి '

"మీకు బాగా నచ్చిన దేమిటి?''

ప్రతీదీ నేను చూసిన గ్రామాలు, పట్టణాలు, మీ దేశంలో అందరికీ ఉద్యోగాలు వుండటం, అందరూ తమ పనిని ప్రేమించడం; భవిష్యత్తుపట్ల వారి విశ్వాసం. ఉదాహరణకు. యితర విద్యార్థుల బృందంతో ప్స్కోవ్ నగర సమీపంలోని ఒక సమిష్టి క్షేత్రాన్ని నేను సందర్శించాను. అక్కడికి మా బాబయ్య వెళ్ళి చూడగలిగితే బాగుండును అనిపించింది; ఆయన కూడా గ్రామంలోనే వుంటున్నారు. దున్నేవాళ్ళు భూమికి యజమానులనీ, తమ వ్యవసాయ క్షేత్రాలను వారే స్వయంగా నిర్వహించుకుంటారని, దేశ పార్లమెంట్‌లో ప్రభుత్వ వ్యవహారాలను వీరే నిర్ణయిస్తారనీ మా బాబయ్యకు చెబితే ఆయన నమ్మలేదు.

"నా సిద్ధాంత వ్యాసానికి సంబంధించి చాలా విషయాలు చక్కబడ్డాయి. వచ్చిన 8 మాసాల తరువాత, నా సిద్ధాంత వ్యాసాన్ని సమర్థించుకున్నాను. డాక్టరేట్ సంపాదించాను మయకొవ్‌స్కి నా సిద్ధాంత వ్యాసానికి యితివృత్తం

"మన ప్రగతిశీల సాహిత్యంలో ఎన్నో ఉమ్మడి అంశాలున్నాయి; మనిషిపట్ల ప్రేమ, కరుణ, విస్పష్టమైన ఊహా శక్తి. అయితే మీ కవిత్వంలో పోరాటం కనిపిస్తుంది. మయకొవ్‌స్కి కవితలు అలాంటివి వ్లదీమిర్ ఇల్యిచ్ లెనిన్‌పై ఆయన కవిత యిందుకు ఒక ఉదాహరణ. నేను దీనిని తప్పక హిందీలోకి అనువాదం చేస్తాను."

చీకటి పడుతోంది. అంగరిపడ్డ సెలవు తీసుకున్నాం " 10 సంవత్సరాల తర్వాత మళ్ళీవచ్చి మా రష్యన్ భాషా, సాహిత్య విశ్వవిద్యాలయాన్ని చూద్దురుగాని అటువంటి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి మా శాయశక్తులా కృషిచేస్తాం. మీరు మాకు సాయం చేయాలి" అన్నారు రాజేంద్రన్. మేము కరచాలనం - చేసుకున్నాం. "నా చిరకాల స్వప్నమేమిటో తెలుసా ? రష్యన్ భాషలో కవిత్వం రాయడం. నేను తప్ప కుండా రాస్తాను" అన్నారు.

భారతదేశంలోని 50 ఉన్నత పాఠశాలల్లో రష్యన్ భాషను యిప్పుడు బోధిస్తు న్నారు.

భారతదేశ భాషలపట్ల సోవియట్ యూనియన్‌లో ఆసక్తికూడా యింత ఎక్కువ గానూ వుంది. భారతదేశ స్వాతంత్ర్యానంతరం 1950 ల నుంచి భారతీయ భాషా ధ్యయనం ఎంతో ప్రావీణ్యం పొందింది. సోవియట్ యూనియన్‌లో అనేక భారతీయ చిత్రాలను ప్రదర్శించేవారు. అన్నిచోట్లా ఆ సినిమా పాటలు వినిపించేవి. భారతీయ రచయితలు రాసిన పుస్తకాలను పునర్ముద్రించేవారు లేదా కొత్తగా ప్రచురించేవారు నవ స్వతంత్ర భారతదేశంలో సంభవిస్తున్న మార్పులను ప్రతి ఒక్కరూ ఎంతో శ్రద్ధతో గమనించేవారు; ప్రతిఒక్కరూ భారతదేశం గురించి ఎక్కువ తెలుసుకోవా లనుకునేవారు, 195[illegible]తో మాస్కో విశ్వవిద్యాలయంలో ఆసియా, ఆఫ్రికా సంస్థను నెలకొల్పారు.

భారతీయ భాషలపట్ల ఆసక్తి పాఠశాల పిల్లల్లో కూడా ఎక్కువ అయింది. మాస్కో, లెనిన్‌గ్రాడ్, యితర నగరాలలో ఏర్పాటు చేసిన బోర్డింగ్ పాఠశాలల్లో పిల్లలు ఏడవ ఏటనుంచి 10 ఏళ్ళపాటు హిందీ భాషను, యితర భారతీయ భాషలను నేర్చుకోవడం మొదలుపెట్టారు

లెనిన్‌గ్రాడ్‌లో 4 వ నెంబర్ ప్రత్యేక బోర్డింగ్ పాఠశాల ఇప్పటికి 25 ఏళ్ళుగా పని చేస్తోంది. అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా లెనిన్‌గ్రాడ్ ప్రభుత్వ విశ్వ విద్యాలయం ప్రాచ్యశాఖ పట్టభద్రులు.

ఈ పాఠశాలలో చదువు ముగించినవారు ఏదో ఒక భారతీయ భాషను భవి ష్యత్తులోకూడా అధ్యయనం చేయదలచుకున్నవారు సోవియట్ ఉన్నత పాఠశాలల్లోని ప్రాచ్య భాషాధ్యయన శాలల్లో చేరతారు. డాక్టర్, ఇంజనీరు, శాస్త్రవేత్తలుగా వృత్తిని స్వీకరించినవారు, తమ జీవితాంతం భారతీయ భాషలపట్ల అభిమానాన్ని అట్టిపెట్టు కుంటారు

'మేము భారతదేశాన్ని ప్రేమిస్తాం' పేరుతో మాస్కోలోని 21 వ నెంబర్ పాఠశాల విద్యార్థులు చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. భారతదేశ రిపబ్లిక్ దినోత్సవం గౌరవార్థం సోవియట్ యూనియన్‌లో ఏర్పాటుచేసిన 10రోజుల సోవియట్-

భారత స్నేహ ఉత్సవం సందర్భంగా ఈ ప్రదర్శనను ఏర్పాటుచేశారు. ఆరోజున పాఠశాలను సోవియట్ భారతదేశాల పతాకాలతో హిందీలో రాసిన రంగుల పోస్టర్లతో రంగు రంగుల పువ్వులతో. దండలతో అలంకరించారు. ఆ పాఠశాలలో చదువు కుంటున్న భారతీయ బాలలు ఆరోజు సాయంకాలం సంగీత కార్యక్రమంలో పాల్గొన్నారు

సాహిత్య రచనల అనువాదం సంస్కృతుల పరస్పర సుసంపన్నతలో ప్రముఖ్యమైన పాత్ర వహిస్తాయి

భారతదేశ ప్రాచీన. వర్తమాన సాహిత్యం భారతదేశం వెలుపల. సోవియట్ యూనియన్‌లో ప్రచురణ అవుతున్నంతగా మరెక్కడా ప్రచురణ అవడంలేదు. సోవియట్ యూనియన్ నెలకొన్నప్పటినుంచి భారతీయ రచయితల పుస్తకాలు 40 మిలియన్ ప్రతులు సోవియట్ పాఠకులకు లభ్యమయ్యాయి. 1400 శీర్షికలతో భారతీయ రచయితల రచనలు, వివిధ సోవియట్ జాతులకు చెందిన 77 భాషలలో ప్రచురణ అయ్యాయి. రవీంద్రనాథ్ టాగూర్ రచనలు 1602 సార్లు ప్రచురణ అయ్యాయి ఆయన రచనలు మొత్తం 6 మిలియన్ ప్రతులలో ప్రచురణ అయ్యాయి.

భారత - సోవియట్ ప్రజల మధ్య మైత్రి ఎంతో లోతుగా వేరూనింది; దీనికి సత్సాంప్రదాయం వుంది. ఉభయ దేశాలలోని స్నేహసంఘాలు భారీ స్థాయిలో జరిపే కార్యకలాపాలు ఎంతో ఆదర్శప్రాయంగా వున్నాయి సోవియట్ - భారత స్నేహ సంఘానికి మాస్కో, లెనిన్‌గ్రాడ్‌లలో బాల్టిక్ సముద్రతీర నగరాలలో, సైబీరియాలో, మధ్య ఆసియా రిపబ్లిక్కులలో, ట్రాన్స్‌కకేషియాలలో శాఖ లున్నాయి. ఈ సంఘ సభ్యులు, సోవియట్ యూనియన్, భారతదేశాల మధ్య సంబంధాల అభివృద్ధికి గొప్ప దోహదం చేకూర్చారు: వీరిలో శాస్త్రవేత్తలు, పండితులు, రచయితలు, నటులు, కళాకారులు, వర్కర్లు, సమష్టి వ్యవసాయ క్షేత్ర రైతులు ఉన్నారు. అంతేకాదు, అనేక ఫ్యాక్టరీల. కర్మాగారాల, పాఠశాలల. ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల బృందాలు కూడా ఉన్నాయి వీటిలో మాస్కో సమీపంలోని మార్ఫినొ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం, ఇందిరా గాంధీ నౌక, మాస్కోలోని 19. 21 నెంబరు బోర్డింగ్ పాఠశాలలు వున్నాయి.

సోవియట్ యూనియన్ మిత్రమండలి, ఇస్కస్ కార్యకలాపాలు, ఉభయదేశాల లోని వివిధ ప్రజా విభాగాలను సన్నిహితం చేస్తున్నాయి. పరస్పర సదవగాహనను పెంపొందించడానికి, రెండు దేశాలమధ్య స్నేహ సంబంధాలను పటిష్టం చేయడానికి యిది అత్యుత్తమ మార్గం

స్నేహ పుస్తక పఠనం కొద్దిక్షణాల క్రితం ముగిసింది ఇది సోవియట్-భారత పండితుల భారీ కృషి ఫలితం. రష్యా, భారత దేశాల గత శతాబ్దాల స్వరూపాన్ని తెలియజేసే సాహిత్య రచనలు. లిఖిత పత్రాల సంకలనం.

భారతదేశ రచయితలు రాసిన మొదటి రెండు పుస్తకాలను రష్యన్ భాషలో సోవియట్ యూనియన్‌లో 20 వ శతాబ్దపు సోవియట్ - భారత గ్రంథాలయం శీర్షికలో ప్రచురిస్తున్నారు ఇదేవిధంగా సోవియట్ రచయితల పుస్తకాలను భారతదేశంలో హిందీలోను, ఇంగ్లీషులోనూ ప్రచురిస్తున్నారు ఉభయ దేశాల సాహిత్య సంకలనాలను వెలువరించే కృషిలో ప్రముఖ సోవియట్, భారతీయ రచయితలు, పండితులు, అనువాదకులు పాల్గొంటున్నారు. ఈ శీర్షికలో సోవియట్-భారత రచయితల అత్యుత్తమ రచనలు 20 సంపుటాలు వుంటాయి; వాటిలో మహాత్మాగాంధీ, జవహర్లాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ టాగూర్, అరవింద్ ఘోష్, మాక్సింగోర్కీ వ్లదీమిర్ మయకోవ్‌స్కీ, అలెగ్జాండర్ బ్లాక్, మిహాయిల్ షలకోవ్ రచనలు ఉంటాయి

సోవియట్ యూనియన్ భారతీయ రచయితల రచనలను అనువాదం చేయడం, ప్రచురించడం ఒక దీర్ఘకాల సాంప్రదాయం. సామాన్య పాఠకులకు నవలల అనువాదం, సాహితీ విమర్శకులు, చరిత్రకారుల కోసం భారతీయ సాహిత్యంలోని ప్రాముఖ్యత గ్రంథాల ప్రచురణ కొనసాగుతోంది. సందర్భవశాత్తూ ఒక మాట. ఈ కావ్యాల ప్రచురణ కూడా ఎంతో ప్రాచుర్యం పొందుతూంది ఋగ్వేదం, అథర్వణవేదంలోని కొన్ని ఏరిన శ్లోకాల అనువాదం (అనువాదం టి. ఎలిజరెంకో), మహాభారతం అనువాదం (అనువాదం బి. స్మిర్నోవ్, వి. కల్యానవ్) వీటిలో వున్నాయి. రవీంద్రనాథ్ టాగూర్ రచించిన గోరా, గృహం, ప్రపంచం, ప్రేమచంద్ రచించిన గోదాన్, రంగభూమి, యష్‌పాల్ రచించిన ఝూఠాసచ్, దివ్యా, భవానీ భట్టాచార్య రచించిన పులి మీద స్వారీ చేసేవాడు అనేక ఆకళ్ళు, ముల్కరాజ్ ఆనంద్ రచనలు సోవియట్ పాఠకులకు ఎంతో చిరపరిచితం. శరత్‌చంద్ర చటోపాధ్యాయ, అమృత్‌లాల్‌నగర్, మోహన్ రాకేష్, తక్కళి పిళ్ళై, విష్ణు ప్రభాకర్, భీషమ్ సాహ్నీ, అమృతరాయ్ నవలలు, కథలలోని వాస్తవిక ధోరణులు కూడా పాఠకులను ఆకట్టుకుంటున్నాయి

తులసీదాస్, కబీర్, సూర్దాస్, చండీదాస్, విద్యాపతి తాత్విక కవితలు సోవియట్ పాఠకుల్లో ఎంతో ప్రాచుర్యం పొందాయి. టాగోర్ భావ కవిత్వం, నాటకాలు, నిరాలా, పంత్, మహాదేవి వర్మ కవితలు, మహ్మద్ ఇక్బాల్ రాసిన తాత్విక గీతాలు, జి. ఎమ్. ముక్తిబోధ్, ధూమిల్ నూతన కవితా రీతులు కూడా సోవియట్ పాఠకుల్లో ఎంతో ప్రాచుర్యం పొందాయి.

అమృతాప్రీతం, ఉమాశంకర్ జోషి, అలీ సర్దార్ జాఫ్రి వంటి వర్తమాన భారతీయ కవుల కృతులను రష్యన్ సమాఖ్యలోని పాఠకులు, యితర సోవియట్ రిపబ్లిక్కులలోని పాఠకులు ఎంతో విలువైనవిగా పరిగణిస్తారు. సోవియట్ పాఠకుల్లో భారతీయ

కవితలు ప్రాచుర్యం సంపాదించాయంటే అది సోవియట్ కవితానంపత్తికి విజయం అని కూడా అర్థం. ఈనాడు ప్రధానమైన అన్ని భారతీయ భాషలలోని వచన, కవితా రచయితలను రష్యన్‌లోకి అనువాదం చేస్తున్నారు

భారతదేశం మాదిరిగానే సోవియట్ యూనియన్ కూడా బహుళ జాతి దేశం. సోవియట్ యూనియన్‌లో భారతీయ భాషల అధ్యయనం ఎంతో విస్తృతం కావడంచేత రష్యన్ భాష భారతీయ భాషలకు, పలు సోవియట్ జాతులకు మధ్య ఒక వారధిలా పెంపొందుతోంది

భారతీయ రచయితల రచనల అనువాదంతోబాటు, భారతీయ సాహిత్య అధ్యయనంలో సోవియట్ యూనియన్ గొప్ప కృషి జరుపుతోంది. ఎస్ ఓల్డెన్‌బర్గ్ రచించిన బౌద్ధ గాథావళి, బుద్ధిజం, ఎఫ్ ష్చెర్‌బట్‌స్కీ రచించిన భారతదేశ కవితా సిద్ధాంతం - వీటికి యీనాటికీ ప్రధానమైన శాస్త్రీయ ప్రాధాన్యం వున్నాయి.

ప్రాచీన భారతీయ సాహిత్యం మన కాలంపై సుసంపన్నమైన ప్రభావం కలిగించిందని సోవియట్ ఇండాలజిస్టులు భావిస్తున్నారు సోవియట్ పరిశోధకుల "ప్రాచీన సాహిత్యం" పట్ల అవగాహన ఒక్క సంస్కృత భాషకు మాత్రమే వర్తించదు. ఇందులో దక్షిణ భారత ప్రాచీన సాహిత్యం, ప్రత్యేకించి తమిళ సాహిత్యం వున్నాయి కురళ, శిలప్పాదికారం అనువాదాలు, పరిశోధన, బౌద్ధమతంతో ముడిపడివున్న ప్రాచీన తమిళ మత, తాత్విక సాహిత్యం ఇందుకు ఒక ఉదాహరణ

గడచిన కొద్ది సంవత్సరాలలో సోవియట్ ప్రచురణాలయాలు హిందీ, ఉర్దూ, బెంగాలి, తమిళ, మళయాళం, తెలుగు, పంజాబీ భాషల్లో నిఘంటువులను, భారతీయ భాషల సంక్షిప్త వ్యాకరణ పుస్తకాలను ప్రచురించాయి భారతీయ సాహిత్యంపైన, ప్రధాన భారతీయ భాషలపైన ప్రామాణిక పాఠ్య పుస్తకాలను సంకలనం చేసి, ప్రచురించడానికి గట్టి కృషి జరుగుతోంది

బహుళ జాతుల సోవియట్ దేశం భారతీయ సంస్కృతి అధ్యయనంలో ప్రధాన పాత్ర వహిస్తోంది. "భారతీయ యితివృత్తంపై" కృషి చాలావరకు సంగీతం, నృత్యంతో ముడిపడి వుంది. ఉదాహరణకు రవీంద్రనాథ్ టాగూర్ తొలి నృత్య నాటకం చిత్ర యూరప్ రంగస్థలంపై మొదటిసారిగా ప్రదర్శన జరిగింది; సోవియట్ దేశ సంగీత, నృత్య కార్యక్రమాల్లో ఒక అంగాంగిక భాగంగా రూపొందింది. కుబిషేవ్ నగరంలోని ఒపేరా, బాలే నాటకశాల దీనిని ప్రదర్శించింది. ప్రఖ్యాత అజర్‌బైజాన్ స్వరకారుడు, సంగీత దర్శకుడు నియాజి దీనిని ఒక నూతన సంగీత లహరికి ప్రాతిపదికగా చేసుకున్నారు.

చిత్ర తర్వాత, సోవియట్ రంగస్థలంమీద శాకుంతల ప్రత్యక్షమైంది. దీనికి నాటక రూపం యిచ్చినది ప్రఖ్యాత సోవియట్ స్వరకారుడు ఎస్. ఎ. బాలసన్యాన్. ఇది కీగా నాటకశాల, బెల్యాబిన్స్క్ రంగస్థలం, మాస్కోలోని స్తానిస్లావ్స్కి-నెమిరొవిచ్-దాన్‌చెంకొ సంగీత రూపకశాల ప్రదర్శించాయి.

ప్రాచ్య సంగీతంలో నిపుణుడు, భారతదేశంలో భారతీయ సంగీత సాహిత్యాన్ని అధ్యయనం చేసిన ఎస్. ఎ బలసన్యాన్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకొన్న యీ బాకా అత్యంత కవితాత్మకమైనది, భావోద్వేగ పూరితమైనది. రీగాలో శాకుంతలం ఘన విజయం సాధించడానికి చాలావరకు కారణం భారతదేశ నృత్య నాటక కళాకారులు మయూరావు, శివశంకర్ కూర్చిన దోహదమే:కాగా చెల్యాబిన్స్క్‌లో విజయం సాధించడానికి కారణం సోవియట్ బాలే మాస్టర్ వై. శావ్చియేవా-బెరెజ్నాయిక్.

ఎమ్. అస్రాఫి రచించిన ప్రేమ శాయొత్తు బాలేకు బల్వంత గార్గి రచించిన సోహ్ని మహివాల్ నాటకానికి ఆధారం. దీనిని రెండుసార్లు బొఖారోలో సంగీత, నృత్య సమాజంలో, ఉజ్బెక్ ఒపేరా,బాకా థియేటర్‌లో ప్రదర్శించారు. ప్రఖ్యాత ఉజ్బెక్ స్వరకారులు. నర్తకులు దీనిని బ్రహ్మాండంగా ప్రదర్శించారు. సందర్భవశాత్తూ ఒక మాట. ఈ నాటకం సోవియట్ సంగీత, నృత్య రంగస్థలాల దృష్టిని ఆకట్టుకుంది; వీటిలో మాస్కోలోని రోమెన్ జిప్సి రంగస్థలం, లెనిన్‌గ్రాడ్ పుష్కిన్ సంగీత. నాటకశాల వున్నాయి

సోవియట్ రంగస్థలాలపై భారతీయ నాటకాల ప్రదర్శన ఫలితాలు ఎంతో అర్థవంతంగాను, ఫలప్రదంగానూ వున్నాయి. వీటి ప్రాధాన్యం కేవలం ఆ కళాత్మక విజయాల రంగానికి మాత్రమే పరిమితం కాలేదు భారతీయ నాటకాలపట్ల విస్తృత ప్రజాదాహాళ్యంనుంచి ప్రతిస్పందన వచ్చింది

భారతీయ చలనచిత్రా లంతగా భారతదేశ నాటకాలు సోవియట్ యూనియన్‌లో ప్రాచుర్యం పొందకపోయినా, నాటక ప్రేక్షకులు, నిపుణులు నాటకరంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాలను సన్నిహితంగా పరిశీలిస్తుంటారు. భారతదేశంలో బాదల్ సర్కార్, హబిబ్ తన్వీర్, విజయ్ ధందోపంత్, టెండూల్కర్, గిరీష్ రఘునాథ్ కర్నాట్, ఉత్పలదత్ వంటి ప్రముఖ నాటక రచయితలూ వున్నారు. ప్రస్తుతం భారతదేశానికి ఎదురవుతున్న జటిలమైన, క్లిష్టమైన సమస్యలను-జాతీయ సమైక్యత, క్షీణిస్తున్న సాంప్రదాయక కుటుంబం. సమాజంలో స్త్రీ నిర్వహిస్తున్న స్థానం, అన్ని స్థాయిల్లో పాత, కొత్తల మధ్య సంఘర్షణ, దైనందిన జీవితం మొదలుకొని శాశ్వత చింతనవరకు

పీరు చర్చిస్తారు. ఎంతో ప్రతిభగల దర్శకులున్న నాటక కంపెనీలు యీనాడు ఎన్నో వున్నాయి.

రష్యన్, సోవియట్ నాటకాలపట్ల భారతీయ ప్రేక్షకులు చూపిస్తున్న ఆసక్తిని బట్టి సోవియట్, భారతదేశాల పరస్పర సాంస్కృతిక సుసంపన్నతను అర్థం చేసుకోవచ్చు. చెహోవ్, గోర్కీ నాటకాలకు భారతదేశంలో విశేష ప్రజాదరణ లభిస్తాయి.

సోవియట్ రచయితలు రచించే నాటకాలపట్ల కూడా భారతదేశంలో ఎంతో ఆసక్తి వుంది. చింఘిజ్ ఐత్మతొవ్ రాసిన ఫుజీ పర్వతారోహణ నాటకానికి భారతదేశంలో విశేష ప్రజాదరణ లభించింది. ఈ నాటకాన్ని రష్యన్ నుంచి చాలా సంవత్సరాల క్రితం కల్పనా సాహ్ని అనువాదం చేశారు. దీని హిందీ నాటకంగా భీష్మ సాహ్ని రూపొందించారు. ఈయన నవలలు, కథానికలు సోవియట్ పాఠకులకు చిరపరిచితమే.

1940 ల చివరి నుంచి సోవియట్ యూనియన్‌లో ప్రదర్శింపడం ప్రారంభించిన భారతీయ చిత్రాలు బ్రహ్మాండమైన ప్రజాదరణ పొందాయి.

1954 లో జరిగిన తొలి భారతీయ చలన చిత్రోత్సవంలో రాజకపూర్ చిత్రం ఆవారా ప్రేక్షకుల హృదయాలను చూరగొంది. భారతీయ చిత్రాలు సోవియట్ యూనియన్ పట్ల తరగని ఆసక్తి ఉభయ దేశాల మధ్య యీ రంగంలో విజయవంతంగా సహకారం పెంపొందడానికి దారితీసింది.

1950 లో భారతదేశంలో మొదటిసారిగా సోవియట్ చలనచిత్ర ప్రదర్శన జరిగింది. అప్పటినుంచి సోవియట్ చలనచిత్రాలను భారతదేశంలో జరిగే అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో క్రమం తప్పకుండా ప్రదర్శిస్తారు. ఇవి ప్రేక్షకుల మన్ననలను పొందుతున్నాయి. తొలి సోవియట్-భారత సంయుక్త చిత్రం పరదేశి 1957 నిర్మాణమైంది. 500 సంవత్సరాలక్రితం భారతదేశంలో పర్యటించిన రష్యన్ వర్తకుడు అఫనాసి నికితిన్ జీవితగాథ ఆధారంగా తీసిన చిత్రం అది. ఖ్వాజా అహ్మద్ అబ్బాస్, సోవియట్ నాటక రచయిత్రి ఎమ్ స్మిర్నొవ్ దీనికి స్క్రిప్టు సమకూర్చారు. ప్రముఖ సోవియట్ నటుడు ఒలెగ్ స్ట్రిజెనొవ్ బలరాజ్ సాహ్ని, ప్రధ్వీరాజ్ కపూర్, నర్గీస్‌లతో నటించారు.

భారతదేశంలో దీనిని చిత్రీకరిస్తున్నప్పుడు చలనచిత్ర సిబ్బంది జవహర్‌లాల్ నెహ్రూను కలుసుకుంది. సోవియట్ యూనియన్, భారతదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించడంకోసం కృషి చేసే అర్హత యీ సిబ్బందికి కలిగిందని ఆయన పేర్కొన్నారు.

ఆ తదనంతరం సోవియట్-భారత సంయుక్త చలన చిత్ర నిర్మాణంలో పాల్గొన్న పలు బృందాలు యీ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళాయి; నల్ల పర్వతం, రిక్కి-టిక్కి - లాటి చిత్రాలు యిందుకు కొన్ని ఉదాహరణలు.

సంయుక్తంగా నిర్మించిన చలన చిత్రాలలో భారత, సోవియట్ చలనచిత్ర నిర్మాతలు ఉభయ దేశాల నటీనటులను ఎంపిక చేసుకోవడం సోవియట్ యూనియన్‌లో గొప్ప ఆసక్తి రేకెత్తించింది. ఉదాహరణకు, రాజకపూర్ చిత్రం 'మేరానామ్ జోకర్' చిత్రంలో సోవియట్ జాతీ నర్తకి ర్యాబింకినా నటించింది; భారతదేశ నటి కేటీ మీర్జా 'గంగా పుత్రిక' అనే సోవియట్ చిత్రంలో నటించింది.

ఉభయ దేశాలు 1951 నుంచి వార్తా చిత్రాలను (న్యూస్ రీల్స్) యిచ్చి పుచ్చుకుంటున్నాయి. సోవియట్ డాక్యుమెంటరీ చలన చిత్రాలు మిత్ర భారతదేశంపై ఎన్నో చలన చిత్రాలను రూపొందించారు. గంగానదిలో భారతదేశ ప్రతిబింబం, భారతదేశ నాట్యంలో ఒక పాఠం, మద్రాసులో రష్యన్ భాషా బోధన, భారతదేశ రుషి, వారెవరు? ఆర్యభట్, నికొలస్ రోరిక్, మూడు రచనలు (జవహర్‌లాల్ నెహ్రూ అవార్డు పొందిన ముగ్గురు మహిళా కళాకారుల కృషి). స్నేహ స్వర్ణబంధం మొదలైనవి.

"నిజంగా చలన చిత్రాలు ఎంతో సాధించగలవు ప్రజలు ఒకరి నొకరు గమనించడానికి యీ వీలు కల్పిస్తాయి.... భవిష్యత్తులో భారత, సోవియట్ చలనచిత్ర రంగంలో మరింత ఎక్కువ సాంస్కృతిక సంబంధాలు పెంపొందగలవని నేను ఊహిస్తున్నాను. పరిస్థితి ఆశాజనకంగా వుంది: పునాది దృఢంగా ఏర్పడింది, ఇక పై కట్టడాన్నే తీర్చిదిద్దాలి. భాష దుస్తులు, నాట్యం, పాటలలోని వ్యత్యాసాలను అధిగమించే మన ఉభయదేశాల చలన చిత్రాలలో ఎంతో సామ్యం వుంది. సోవియట్ చలన చిత్ర నిర్మాతలను ఉత్తేజపరిచే మానవతావాదమే భారతీయ చలనచిత్ర నిర్మాతలను కూడా ఉత్తేజపరుస్తోంది"[1]

'పునాది పటిష్ఠంగానే వేయడం జరిగింది' అన్నమాట ఒక్క చలన చిత్రాలకు మాత్రమే వర్తించదు. ఉభయ దేశాలలోని రచయితలు, కళాకారులు, పండితులు, శాస్త్రవేత్తలు సంగీత విద్వాంసులు, పత్రికా రచయితలు, కళాకారులు, దశాబ్దాలుగా యీ పునాదులు వేస్తున్నారు. భారతీయ యితివృత్తం నికొలాయ్ తిఖొనొవ్, అనతోలి సఫ్రనొవ్; అలెక్సి సుర్కొవ్, ఎవ్‌గెని వినుకురొవ్, రాబర్టు రఝ్దెస్త్వెన్‌స్కి, ఆంద్రీ వజ్నెసెన్‌స్కి, జార్జియన్ కవి ఇరాక్లి, అబషిద్జె, ఉజ్బెక్ కవి జుల్ఫియా, దఘెస్తాన్ కవి రసుల్ గమ్జాతొవ్, తజిక్ కవి మిర్జా తుర్సున్ జాదే, లిథుయేనియన్ కవులు ఎద్వార్దాస్ మీ జెలెయిత్స్, వాసిస్ రీమెరిస్, రచనల్లో ధ్వనిస్తూనే వుంటుంది. ఈ

1. అక్టోబర్ విప్లవం భారతదేశ స్వాతంత్ర్యం పుటలు 219-220

ప్రాచీనదేశ మహత్తర రూపంతో, దాని నిత్య నూతనత్వంతో, ఉత్తేజం పొంది జూలియా యిలా వర్ణించారు.

తమ కవితలలో
"మన స్నేహానికి, మన బంధానికి
గులాబీల సేతువు"

సోవియట్ యూనియన్, భారతదేశాల ప్రజలు ఒకేబాట అనుసరించడంపై మానవాళి భవితవ్యం చాలా వరకూ ఆధారపడి వుంటుందని అలెక్సి సుర్కోవ్ ఎంతో స్పష్టంగా పేర్కొన్నారు.

పామర్లకు పక్కనేవున్న హిమాలయాల మాదిరిగా నువ్వు నీ స్నేహితులతో సన్నిహితంగా వుండు. "మిర్" అనే రష్యన్ మాటతో పలకరించు వాని దానికి హిందీలో వినిపిస్తుంది నీకు "శాంతి" అని.

ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక బాంధవ్య పునాదులను సోవియట్ రచయితలు, పత్రికా రచయితలు వేశారు ఇల్యా ఎహ్రెన్‌బర్గ్ భారతీయ అనుభూతులు, కన్‌స్తంతీన్ పౌస్తొవ్‌స్కీ రాసిన భారతదేశం : వేయి సంవత్సరాల అన్వేషణ యీ క్రమానికి గొప్ప దోహదం చూశాయి సోవియట్ పత్రికా రచయితలు భారతదేశం గురించి ఎన్నో వ్యాసాలు రాశారు; తమ పర్యటన అనుభవాలను వివరిస్తారు; భారతదేశ సమాజంలోని వివిధ విభాగాలకు చెందినవారితో-ప్రధాన మంత్రి మొదలుకొని సామాన్య రైతు వరకూ - జరిపిన సమావేశాలను వివరిస్తారు. దనీల్ క్రమినోవ్ రాసిన 'రౌండ్ ఎబౌట్ ఇండియా', ఎకతరినా షెపిల్యోవ రాసిన భారతదేశ దైనందిన జీవితం యిందుకు రెండు ఉదాహరణలు ఇవి 1950 ల చివరిలో. 1960 ల ఆరంభంలో ప్రచురణ అయ్యాయి; బోరిస్ బర్కోవ్ రాసిన 'ఐదు ఖండాలపై సమావేశం', ఇరాన్ స్పెద్రోవ్ రాసిన మరొక పర్యటన గ్రంధం 1970 లలో ప్రచురణ అయ్యాయి. అలెగ్జాండర్ తెర్ - గ్రిగొర్యాన్ రాసిన 'గణేశ్ నవ్వినప్పుడు 1986 లో ప్రచురణ అయింది.

ఒకరిపట్ల మరొకరికి స్నేహ అనుభూతులు ఉభయ దేశాల ప్రజలకు ఒక సాంప్రదాయంగా రూపొందింది. భారత, సోవియట్ దేశాలు రెండు పెద్ద దేశాలనీ, యీ దేశాల సృజనశీల, శాంతికాముక ప్రజలు కలిసి పనిచేయాలని కోరుకుంటున్నారని ఒకసారి ఇందిరాగాంధీ చెబుతూ "భారత - సోవియట్ మైత్రి చిరకాలం వర్ధిల్లడానికి యిది చాలా మంచి ప్రాతిపదిక, ఏకైక ప్రాతిపదిక అని ఆమె ఉద్ఘాటించారు

భవిష్యత్తుకు యిది చక్కని, ఏకైక ప్రాతిపదిక. మా దేశ గాఢ, ప్రాణ మిత్రం' భారతదేశమా నీకు శుభాకాంక్షలు. సౌఖ్యం కలుగుగాక.

---

* సోవియట్ లాండ్, నెం. 12, 1982. (పుట 11.

గ్రంథాలయ 73157